ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, డిసెంబరు 21, 2015,

ఇరవై అయిదవ సమావేశం, సంపుటం–1, నంబరు–4,

**MONDAY, THE 21ST DAY OF DECEMBER, 2015,**

**TWENTY FIFTH SESSION, VOLUME - 1, NO.4**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**సోమవారం, డిసెంబరు 21, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు

(2) ప్రశ్నోత్తరాలు

(3) ప్రత్యేక ప్రస్తావనలు

(4) సభా సమక్షంలో ఉంచే పత్రం

(5) వడ్డీ వ్యాపారం (కాల్‌మనీ)పై గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్. చినరాజప్ప ప్రకటన

(6) లఘు చర్చ – నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల

----

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
## MONDAY, THE 21st DECEMBER, 2015

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

**(1)సభా కార్యక్రమం –వాయిదా తీర్మానాలు :**

MR. CHAIRMAN: Today, I have received two Adjournment Motions.

The First Adjournment Motion given notice of by Sri Boddu Nageswara Rao and Sri Vitapu Balasubrahmanyam to discuss about the regularisation of services of agitating VRAs in the State, has been disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy and Sri Ramu Surya Rao to discuss about the recruitment of D.S.C. 2014 selected candidates, has been disallowed.

శ్రీ ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు, గుంటూరు): అధ్యక్షా, ఈ సెషన్ ప్రారంభమైన తర్వాత ఈ రెండు మూడు రోజుల డెవలప్‌మెంట్స్‌ను చూస్తే, మాపార్టీకి సంబంధించిన సభ్యులను నిరంకుశంగా సభ నుంచి సస్పెండ్ చేయడం మాకు కూడా బాధాకరంగా ఉంది. మేము కూడా ఈ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము. ఈ సెషన్‌లో ఈ రెండు రోజులు కూడా మేము బాయ్‌కాట్ చేస్తున్నాము.

(వై.యస్.ఆర్.పార్టీ సభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వేంకటేశ్వర్లు, శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్, శ్రీ ఆదిరెడ్డి అప్పారావు, శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, సభ నుంచి సస్పెండ్ చేయలేదు. శనివారంనాడు ఎర్రచందనంపై ప్రశ్న వచ్చింది. రెండవ ప్రశ్న ప్రాజెక్టులమీద వచ్చింది. కాబట్టి ఆ ఎర్రచందనం కేసులో గంగిరెడ్డితో ఉన్న సంబంధాలు బయటపడతాయని ఆరోజు సభను అడ్డుకున్నారు. ఈరోజు నీరు-చెట్టు, ప్రాజెక్టులు, మొదలైన వాటన్నింటిపై సభలో చర్చించే అవకాశం ఉంది. మళ్లీ ఈరోజు వారంతట వారే మేము వాకౌట్ చేస్తున్నామని చెప్పి ప్రతిపక్షనాయకుడు సభ నుంచి బయటకు వెళ్లడం జరిగింది. ఈరోజు బాక్సైట్ అంశం మీద కూడా సభలో చర్చ ఉంటే, ఆ చర్చలో కూడా పాల్గొనకుండా వారు బయటకు వెళ్లిపోవడం జరిగింది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, డి.ఎస్.సి. రిక్రూట్‌మెంట్ కోసం 2014వ సంవత్సరంలో 10,313 ఉపాధ్యాయ పోస్టులకు గాను ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సంవత్సరం మేనెల 8వ తేది, 9వ తేదీ మరియు 10వ తేదీలలో ఆ పరీక్షను నిర్వహించింది. తేది. 01.06.2015 న ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేసింది. దాదాపు నాలుగున్నర

లక్షల మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు ఈ పోటీ పరీక్షలలో పాల్గొనడం జరిగింది. విద్యాశాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారు తేది. 14.06.2015 లోపు ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేస్తామని చెప్పారు. చిన్న చిన్న కోర్టు అడ్డంకులున్నాయనే నెపంతో చాలా కాలం నుంచి దీనిని దాటవేస్తున్నారు. దానివల్ల నిరుద్యోగ ఉపాధ్యాయులు చాలా నిరాశాజనకంగా అన్ని జిల్లా ప్రధానకేంద్రాల్లో గత 6 నెలలుగా ఆందోళనలు చేపడుతున్నారు. అతి త్వరలో ఆ పోస్టులను భర్తీచేస్తామని ప్రభుత్వం పదేపదే చెబుతోంది. నిరుద్యోగుల వెతను గమనంలోకి తీసుకుని రాష్ట్రంలో దాదాపు 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయవలసి ఉంది కాబట్టి ఆ అవసరం దృష్ట్యా తక్షణమే ఆ పోస్టులను భర్తీచేయాలని ఈ సందర్భంగా నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, 2013 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 4,800 మంది పార్ట్‌టైమ్ విలేజ్ అసిస్టెంట్లుగా ఎంపిక కాబడ్డారు. కానీ, వారు పార్ట్‌టైమ్ కాకుండా ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వారికి చెల్లించే గౌరవ వేతనం కేవలం నెలకు రూ. 6 వేలు మాత్రమే. వారు గత 45 రోజులుగా సమ్మెలో ఉంటూ అనేక ఆందోళనలు, నిరవధిక నిరాహారదీక్షలకు పూనుకున్న సందర్భంలో ప్రభుత్వం వారితో చర్చించి వారి సమస్యలను పరిష్కారం చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. గ్రామాల్లో కూడా పెద్దఎత్తున పనులు నిలిచిపోతున్నాయి. మేము ఫుల్‌టైమ్ వర్కర్లుగా పనిచేస్తున్నాము, కాబట్టి మమ్మల్ని పూర్తిస్థాయిలో ఉద్యోగులుగా గుర్తించి టైమ్ స్కేల్ జీతాలను అమలుచేయాలని వారు డిమాండు చేస్తున్నారు. కనీసం 10 వ పి.ఆర్.సి.లో అమలుచేసిన కనీస వేతనాలైనా వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని వెంటనే మంత్రిగారు గుర్తించి ఆ సమస్యను సత్వరమే పరిష్కారం చేసి వారి ఆందోళనలను విరమింపచేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## (2 )ప్రశ్నోత్తరాలు :

### హంద్రీ - నీవా కాలువ పనులు

ప్రశ్న నెం. 8544 (31)
శ్రీ ఆర్.రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చిత్తూరు జిల్లాలోని పుంగనూరు/ పలమనేరు ప్రాంతాల వరకు హంద్రీనీవా కాలువను పూర్తిచేయడానికి ప్రభుత్వం ఏదేని కాలవ్యవధిని నిర్ణయించిందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన సాగునీరు ఆయకట్టు అభివృద్ధి మరియు జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)

అ) అవునండీ.

ఆ) హెచ్.ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టు II వ దశ అంశంగా తేది. 25.05.2015 గల జి.ఓ.ఆర్.టి. నెం. 333 ద్వారా ప్రభుత్వం రూ. 468.53 కోట్లకు పరిపాలక ఆమోదాన్నిచ్చింది. తేది. 26.11.2015 గల మెమో నెం. 2418 ద్వారా 9 (తొమ్మిది) నెలల ఒప్పంద కాలానికి పనులను అప్పగించడమయింది. 2015-16 సంవత్సరానికి కుప్పం బ్రాంచి కాలువకు రూ. 200.00 కోట్ల బడ్జెట్‌ను కేటాయించడమయింది.

శ్రీ ఆర్.రెడ్డపరెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, నేను ఈ ప్రశ్న ఎందుకు వేశానంటే, ముఖ్యమంత్రిగారు గవర్నర్‌గారి ప్రసంగం విషయంలో మాట్లాడుతూ ఒకసారి, బడ్జెట్ ప్రసంగంలో రిప్లై ఇస్తూ రెండవ సారి కూడా ఆయన ఈ విషయం గురించి చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం ఆగస్టులో పుంగనూరుకు హంద్రీనీవా కాలువల ద్వారా నీళ్లు ఇస్తున్నామని ఆయన స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్పుడు సభ్యులు శ్రీ చెంగల్‌రాయుడు గారు కూడా అడిగారు. సర్, ఏ ఆగస్టు నెల అని అంటే, 2017 ఆగస్టు నెల అని మేమంతా సంతోషపడ్డాము. ఎందుకంటే, హంద్రీనీవా కాలువ ఇరిగేషన్‌లో, one of the most priority required projects in the state. మళ్లీ మంత్రిగారు కూడా పలమనేరు నియోజకవర్గానికి వచ్చారు. ఆయన కూడా శంకరరాయులు చెరువు వద్దకు వచ్చి ఈ సంవత్సరం డిసెంబర్ లోపుగానే దీనికి కూడా హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తెస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. The Chief Minister’s assurance in the House is a very serious thing. ఎందుకు ఆ హామీని అమలుచేయలేకపోయారనే విషయంలో డిపార్టుమెంటు బాధ్యత లేక ఎవరి బాధ్యత? ఆ పనుల కోసం బడ్జెట్‌ను కూడా అడిగారు. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం అంత బడ్జెట్‌ను కేటాయించలేదు, ఎలా చేస్తారని అంటే బడ్జెట్‌తో సంబంధం లేదు, నిధులు తెచ్చే బాధ్యత నాది, పుంగనూరుకు నీళ్లు ఆగస్టు నెలలోగా ఇస్తామని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చాలా గట్టిగా చెప్పారు. మేము సంతోషించాము కానీ, పనులు మాత్రం నార్మల్ కోర్స్‌లోనే జరుగుతున్నాయి. ఆ అస్యూరెన్స్‌కు రెస్పెక్ట్ ఉన్నదా? ఒక కాల పరిమితి ఉన్నదా? Because, that is the most important project. కాబట్టి మంత్రిగారు దానికి తగిన ప్రాధాన్యతను ఇచ్చి ఒక తేదీలోపు చేయాలి. కొన్నిసార్లు నెల లేదా రెండు నెలలు అటూ, ఇటూ కావచ్చు. కానీ, ఒకసారి ప్రజల్లో హామీపై నమ్మకం కలిగించిన తర్వాత ఆ హామీని నిలబెట్టుకునే బాధ్యత మనందరిపై ఉందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఉ 10.10

శ్రీ బి.చెంగల్‌రాయుడు (శాసనసభ నియోజకవర్గం): చిత్తూరు జిల్లాకు మంచినీళ్ళు ఇవ్వడానికి కండలేరు నుంచి రూ.6000 కోట్లతో మంజూరైన ప్రాజెక్టును రద్దుచేశారు. మొన్న కృష్ణా బెల్ట్‌లో నీళ్ళు రాకుండానే తిరుమలలో కొండమీద వచ్చిన

వర్షం నీళ్ళు, చెయ్యేరునుంచి వచ్చిన నీళ్ళు, సోమశిలకు దాదాపు 75 టి.ఎం.సిలు రావడం, దానివల్ల ఈరోజు కండలేరులో 35 టి.ఎం.సిలు, సోమశిలలో 69 టి.ఎం.సిలు ఉన్నాయి. ఆ డెడ్ స్టోరేజి నుంచి 5 టి.ఎం.సిలను త్రాగునీటికిస్తే, ఆ జీ.ఓనుకూడా రద్దుచేశారు. ఇప్పుడు ఋతుపవనాలు ఫెయిలైపోయాయి. కేవలం డిప్రెషన్‌ద్వారా వస్తున్న వర్షంనీళ్ళతోనే మనకు ఇలాంటివి జరుగుతున్నాయి. అయితే ఈ సంవత్సరం ఇది ప్రకృతి ఇచ్చిన వరం. కొంచెం వరదలు ఎక్కువై జనబాహుళ్యానికి నష్టం జరిగినా ఇది ఉపయోగపడింది. ఆ జీ.ఓను పునరుద్ధరించగలిగితే చిత్తూరు జిల్లాకంతా త్రాగునీరు కల్పించే దానికి వీలుంటుంది. సార్, గాలేరు-నగరి, హంద్రీనీవా మీరనుకున్నంత వేగంగా జరగడంలేదు. వచ్చే సంవత్సరం ఆగష్టు 15 తేదీ వరకూ కూడా ఇచ్చే పరిస్థితిలో లేదు. నిజానికి ఇవన్నీ దూరంగా ఉన్నాయి. కాబట్టి సైంటిఫిక్‌గా పెద్ద సర్వే చేసిన దానిని రెస్టోర్ చేయండి. ఈ మధ్య యుటిఎఫ్ మిత్రులంతా కూడా దానిమీద పెద్ద ధర్నా కూడా చేశారు. మంత్రిగారు నిరంతరం తిరుగుతున్నారు. I am very much thankful to him. వారు పాయింట్ టు పాయింట్ తిరిగి రెక్టిఫై చేస్తానంటున్నారు. అయితే ఈ విషయంలో తాను ఉన్న దానిని పోగొట్టుకోవడం మంచిదా. ఎక్కడైనా ఉన్నది ఉంచుకుని కొత్తది తెచ్చుకోవాలి. కానీ రూ.6000కోట్లతో పని ప్రాసెస్‌లో ఉన్న దానిని ఆపేసి, చిత్తూరుజిల్లా నోట్లో మట్టి కొట్టేశారు. దయచేసి మంచినీళ్ళివ్వండి.

మిస్టర్ ఛైర్మన్: మట్టికొట్టారు అనడం ఏంటండీ.

శ్రీ బి.చెంగల్‌రాయుడు: ప్రధానమంత్రిగారే కొట్టారు మట్టి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయని, దాని పనులు చాలా వేగవంతంగా జరగడానికి మేము చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రిగారు, నీటిపారుదల మంత్రిగారు చెప్పారు. చిత్తూరుజిల్లా గత యాభై సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతగా ఈ సంవత్సరం చాలా తీవ్రస్థాయిలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంది. ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేయడానికే దాదాపు రూ.100కోట్లు జిల్లా పరిషత్ నిధులు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రత్యేకమైన పరిస్థితుల్లో కండలేరు నుంచి పైపులైన్లద్వారా నీటిని అందించే పథకాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు? గత శాసన మండలి సమావేశాల్లో ఈ విషయం గురించి ఒక ప్రశ్న రూపంలో మేము అడగగా కాంట్రాక్టర్ల ఒప్పందం కుదిరిన వెంటనే పనులు ప్రారంభించి, త్వరలో పూర్తిచేస్తామని నీటిపారుదల శాఖమంత్రిగారు అన్నారు. అటువంటి కండలేరు నుంచి పైపులైన్లద్వారా నీరు అందించే పథకాన్ని ఎందుకు రద్దుచేశారు. ఒకవేళ పోతిరెడ్డిపాడు నుంచి ఒక మూడు టి.ఎం.సిల నీరు అదనంగా కేటాయించి ఆ నీటిని కావాలంటే కండలేరు నుంచి చిత్తూరు జిల్లా త్రాగునీటికి సరఫరా చేయవచ్చు. ఎందుకంటే తిరుమల, తిరుపతి అక్కడున్నది. లక్షలాది మంది భక్తులు నిత్యమూ వస్తుంటారు. ఈ ప్రత్యేకమైన పరిస్థితుల్లో కండలేరు నుంచి చిత్తూరు జిల్లాకు నీటిని అందించే పథకాన్ని పునరుద్ధరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాము. అంతేగాక దీనిపై గత సమావేశాల్లోనే మంత్రిగారు ఖచ్చితమైన వాగ్దానమిచ్చారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, కృష్ణా బేసిన్‌లో ఆల్మట్టి, కర్నాటకలో తుంగభద్ర నుండి 600 నుంచి 800 టి.ఎం.సిల వరకూ రావలసిన కృష్ణా జలాలు రాలేదు. ఈ సంవత్సరం ఆంధ్ర, తెలంగాణా ఉభయ రాష్ట్రాలకు ఆల్మట్టి, తుంగభద్ర నుంచి కాకుండా కేవలం క్యాచ్‌మెంట్ ఏరియా ద్వారా శ్రీశైలం రిజర్వాయర్‌కు 61 టి.ఎం.సిలు వచ్చాయి. ఆ నీళ్ళనుండి 7.8 టి.ఎం.సిలు హంద్రీ-నీవా ఫేజ్-1 ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాలకు మంచినీళ్ళు ఇచ్చి ఆ ప్రాంతాలను కాపాడాము. ఒక టి.ఎం.సి. నీళ్ళు పోతిరెడ్డిపాడు ద్వారా ఆ ప్రాంతంలో కర్నూలు జిల్లాలో కొంతమేరకు మంచినీరు ఇచ్చి కాపాడాము. అట్లాగే గుంటూరు, ప్రకాశంజిల్లాలలో నర్సారావుపేట, చిలకలూరిపేట, ప్రకాశంజిల్లాలోని ఒంగోలులో రెండు విడతలలో పది టి.ఎం.సిల మంచినీళ్ళు ఇచ్చి వాటిని కాపాడాము. అదే విధంగా నాలుగు టి.ఎం.సిల నీళ్ళు కృష్ణా డెల్టా నుండి తెచ్చాము. మళ్ళీ పట్టిసీమద్వారా 8.7 టి.ఎం.సిలు పోలవరం కుడి కాలువద్వారా కృష్ణా, డెల్టాకు తీసుకువచ్చి ఈ సంవత్సరం నీరు రాని పరిస్థితులో కూడా కృష్ణా, డెల్టా రైతాంగం ధైర్యంచేసి 8.7 లక్షల ఎకరాలు పంటవేస్తే ముఖ్యమంత్రిగారి మహా సంకల్పంతో ఐదు పంపులతో పట్టిసీమ నీళ్ళు తీసుకురావడంవల్ల ఇవాళ కృష్ణా, డెల్టాలో రూ.2000కోట్లకు పైగా విలువైన పంటను కాపాడుకున్నాము. మిగిలిన పధ్నాలుగు వేల, యాభైవేల ఎకరాలు ఏదైతే చివరి తడి పంట ఉందో, దానినికూడా ఎట్లా కాపాడాలనే ప్రయత్నం చేస్తున్నాము.

ప్రభుత్వం చాలా స్పష్టంగా హంద్రీనీవా పనులు చేస్తూ ముందుకెళ్తోంది. గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఏ.పి.ఐ.ఐ.సి/ ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ వారికి ఆ సోమశిల నీళ్ళు ఇవ్వాలనే ఉద్దేశం ఉంది. ముఖ్యమంత్రిగారి సంకల్పం కూడా అది. స్వతంత్ర్యం వచ్చి యాభై, అరవై సంవత్సరాలు అయినా, 1956 సంవత్సరంలో రాష్ట్రం ఏర్పడినా, ఎప్పుడూలేనిది ఈరోజు ఒక అడుగు ముందకేసి పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే నాలుగు సంవత్సరాల లోపల పట్టిసీమద్వారా నీళ్ళిస్తామంటే ఆరోజు అందరూ తిట్టారు, విమర్శించారు. అయితే ఇప్పుడు ఆ పట్టిసీమనీళ్ళే మాకు జీవనాధారమైనాయి. వాటితోనే ఈ సంవత్సరం పంటలను కాపాడుకోగలిగాము.

ఈరోజు గోదావరి జలాలను కృష్ణా కాలువకు ఏ విధంగా తీసుకువచ్చామో అదేమాదిరి మార్చి 29లోపు 24 పంపులకు సంబంధించిన పనులన్నీ కూడా పూర్తిచేస్తున్నాము. పోలవరం కుడికాలువ పనులన్నీ కూడా జూన్‌లోపు పూర్తిచేసి 80 టి.ఎం.సిల గోదావరినీళ్ళు ప్రకాశం బ్యారేజీకి తీసుకొస్తున్నాము. పట్టిసీమ నీళ్ళు ప్రకాశం బ్యారేజీకి తీసుకొచ్చామో, అదేవిధంగా రేపు ప్రకాశం బ్యారేజి నుంచి కృష్ణానీటిని తీసుకువచ్చినా, గోదావరి నీటిని తీసుకువచ్చినా ఆ నీటిని సముద్రానికి పోకుండా సోమశిలకి ఏ విధంగా తీసుకెళ్ళాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఏ విధంగా గోదావరి, కృష్ణా, పెన్నా అనుసంధానం చేయగలమనేదాని గురించి మేధావుల సలహాలు, సూచనలు అడుగుతున్నాం. నీరు-ప్రగతి కార్యక్రమం ద్వారా చర్చ పెట్టాము. 24తేదీన విశాఖపట్నంలో, 26తేదీన అమరావతి ప్రాంతంలో, 28తేదీన అనంతపూర్‌లో చర్చ పెట్టాము. భారత రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గారిని కూడా అడుగుతున్నాము.

ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటూ కరువు రహితంగా చేయాలి. ఇవాళ రాయలసీమ ప్రాంతంలో నీటికొరత ఉంది మీరెందుకు చేయలేదని అడుగుతున్నారు. ఇవాళ నీళ్ళు రాకపోయినా ముఖ్యమంత్రిగారు మహా సంకల్పమేమిటంటే మచ్చుమర్రి లిఫ్ట్‌ను మార్చికల్లా పూర్తిచేసి కె.సి కెనాల్ ద్వారా కర్నూలుకు మంచినీటినిచ్చి కొంతమేర రాయలసీమను బ్రతికించాలి. అదేవిధంగా హంద్రీ-నీవాలో కూడా ఇస్తే మళ్ళీ జీడిపల్లి, మదనపల్లి వెళ్తాయి. తొమ్మిది నెలల్లో చిత్తూరు జిల్లాలోని 8 మండలాల్లో 110 చెరువుల్లో కుప్పం బ్రాంచ్ కెనాల్‌ద్వారా నీటిని తీసుకురావాలి. మడకశిరను పూర్తిచెయ్యాలి. మదనపల్లి టన్నెల్ పనులు వేగవంతంగా చేస్తున్నందువల్ల మార్చి, ఏప్రిల్‌కల్లా పూర్తవుతోంది. ఒకపక్క మచ్చుమర్రిని పరిగెత్తిస్తున్నాం. పట్టిసీమ ప్రాజెక్టు ఎలా పూర్తిచేశామో, రాయలసీమ-పట్టిసీమ-మచ్చుమర్రిను కూడా ప్రాజెక్టు పూర్తిచేసి, కె.సి కెనాల్‌ద్వారా మంచినీళ్ళిచ్చి కర్నూలు జిల్లాను బ్రతికించుకోవచ్చు. అదేవిధంగా మళ్ళీ కొన్ని పంపులు ఇటు తీసుకెళ్ళినట్లయితే కర్నూలులో మెట్టప్రాంతమైన పత్తికొండ, అనంతపురంలోని జీడిపల్లి ప్రాంతాలను రాబోయే ఏప్రిల్, మే, జూన్, జులై మాసాల వరకూ, అంటే వర్షాలు వచ్చేవరకూ కాపాడుకోవాలనే పరిస్థితిలో ప్రభుత్వం ముందుకెళ్తోంది. దీనికి మీ అందరి సలహాలూ, సూచనలు కూడా ఆహ్వానిస్తున్నాము. మీకు పుస్తకాన్ని పంపిస్తున్నాను.

(నీటిపారుదల మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు సభాధ్యక్షులవారికి పుస్తకాన్ని అందచేశారు)

ఒక్క రాష్ట్ర పుస్తకమనే కాకుండా పదమూడు జిల్లాలకు కూడా ఈ విధమైన పుస్తకాలను రూపొందించాము. మీరు పెద్దలందరూ సలహాలూ, సూచనలు ఇవ్వండి. అలాగే ప్రతీ సంవత్సరం కూడా ఇంకా బాగా ఏ విధంగా చేయాలి, నదుల అనుసంధాన్ని ఏ విధంగా పూర్తిచేసుకోవాలనే దిశగా ఆలోచన చేస్తున్నాం. రాయలసీమ హార్టికల్చరల్ హబ్ కావాలంటే హంద్రీ నీవా పూర్తవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం మదనపల్లికి నీళ్ళు తీసుకువస్తాం. కుప్పానికి తొమ్మిది నెలల్లో నీళ్ళు తీసుకువస్తాం. అలాగే హిందూపూర్‌కి నీళ్ళు తీసుకువస్తాం. మచ్చుమర్రిని కూడా వేగవంతం చేస్తున్నాం. కృష్ణాజలాలు రావాలంటే జూన్, జులై అవుతుంది. వర్షాకాలం ఋతుపవనాలు రావాలి. ఈలోపే మచ్చుమర్రిని పూర్తిచేసుకోగలిగితే కర్నూలు, అనంతపురం, చిత్తూరులను కాపాడుకోవచ్చనే ఉద్దేశంతో వేగవంతంగా పనులు పూర్తిచేస్తున్నాం. హంద్రీనీవాకు సంబంధించిన పనులన్నింటినీ కూడా ప్రాధాన్యతా క్రమంలో చేస్తున్నాము. అయితే వీటికి బడ్జెట్ ఎక్కడుందని అంటున్నారు. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలవారిని అడగండి. మేము రూ.10,200కోట్లు ఖర్చుపెట్టాము. ఈ పదహారు నెలల్లో రూ.10,200కోట్లలో రూ.300కోట్ల బకాయిలు తప్ప మొత్తం డబ్బులన్నింటినీ కూడా కట్టుకుంటూ వెళ్తున్నాం. రాష్ట్రం రూ.16,000కోట్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాకూడా నీటిపారుదలకు టాప్ ప్రయారిటీని ఇచ్చి ముఖ్యమంత్రిగారు పనులను వేగవంతంగా పరిగెత్తిస్తున్నారు.

ఇవాళ రాయలసీమలో కరువు పరిస్థితులు, ఇబ్బందులున్నాయని మనకు తెలుసు. ఇవాళ పట్టిసీమను ఎంత పట్టుపట్టి పరిగెత్తించి పనులు చేశామో

ముచ్చుమర్రి–రాయలసీమ–పట్టిసీమను కూడా పూర్తిచేసుకుని ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలోనే ప్రజలకు మంచినీరు ఇవ్వాలనే తాపత్రయంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. తప్పనిసరిగా బడ్జెట్‌లో ఎన్ని ఇబ్బందులున్నా కూడా ముఖ్యమంత్రిగారు హంద్రీనీవా, గాలేరు–నగరి, ఫేజ్–1 వెలుగొండ పనులను వేగవంతంగా పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఫేజ్–1 వెలుగొండ దగ్గర మూడు మీటర్ల రాయి అడ్డం పడింది. మూడుమీటర్లకన్నా ముందుకు వెళ్ళలేదు. అదృష్టవశాత్తూ ఇప్పుడు ఆ రాయి కూడా తొలగింది. డిసెంబర్ 2016 నాటికి వెలుగొండ ఫేజ్–1 ద్వారా కూడా నీళ్ళివ్వాలనే మహా సంకల్పంతో ముందుకెళ్తున్నాం. తప్పనిసరిగా సభ్యులు చెప్పిన ఆవేదనను దృష్టిలో పెట్టుకుని ఆర్.డబ్ల్యు.ఎస్. త్రాగునీటి ప్రాజెక్టుకన్నా హంద్రీనీవా, గాలేరు–నగరి పూర్తిచేసుకుని గోదావరి, కృష్ణను ఎట్లాగైతే అనుసంధానం చేసుకున్నామో, రేపు కృష్ణను, పెన్నాను కూడా అనుసంధానం చేసుకున్నట్లయితే ఏ జిల్లాలో కూడా నీటికొరత రాదు.

ఉ.10.20

డిశంబరు మొదటి వారంలో అధికారులతో సమావేశం నిర్వహించి, ఈ సంవత్సరం మంచినీటిని ఏ విధంగా కాపాడాలి, సోమశిల, కండలేరులో కొద్దిగానే నీళ్లు ఉన్నాయని ఆలోచించాము. వారం తిరగకుండానే అదృష్టం బాగుండి 65టిఎంసీలు సోమశిలలో, 35టిఎంసీలు కండలేరులో ఉన్నాయి, గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో 8.5 లక్షల ఎకరాలు కాపాడుకున్నాము. ఈ సంవత్సరం 10 నుండి 12లక్షల ఎకరాలు రైతులు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా నీరు – చెట్టు క్రింద పెద్ద ఎత్తున పనులు చేయడం వలన కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో పెద్ద ఎత్తున చెరువులను కాపాడుకున్నాము. నీటి సంఘాలకు ఎన్నికలు జరిగిన తరువాత ఆ అధ్యక్షులు, అధికారులు కలిసి చెరువులను కాపాడుకుని ఎక్కడికక్కడ ఆ బ్రీచ్‌లను అరికట్టి రైతులు నీటిని, పంటలను కాపాడుకుంటున్నారు. ఎట్టి పరిస్థితులలో హంద్రీనీవాకు ఈ సంవత్సరం నీళ్లు ఇవ్వాలనే ఒక మహా సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలు పాజిటివ్‌గా తీసుకుని, పనులు వేగవంతంగా పూర్తి చేస్తాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారి వద్ద నుండి సమాధానం రాలేదు. కండలేరు నుండి చిత్తూరు జిల్లాకు నీటిని తీసుకువచ్చే విషయం గురించి అడిగాము, కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందం కుదరలేదు, కుదిరిన తరువాత ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. సదరు విషయం తెలియజేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, ఈ రోజు ఏపీఐఐసీ/ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ కండలేరు నుండి మంచినీటి కోసం అడిగారు. ముఖ్యమంత్రిగారి మహా సంకల్పం ఏమిటంటే హంద్రీనీవా పూర్తి చేసి, గాలేరు గండికోటకు ఈ సంవత్సరం నీటిని తీసుకువెళ్లాలి, తరువాత నగరికి నీటిని తీసుకువెళ్లి వీటన్నింటినీ అనుసంధానం చేసి, గోదావరీ, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మీద దృష్టి పెడతాము. మేధావులను, రిటైర్ అయిన ఇంజనీర్లను అందరినీ పిలిచి డిపిఆర్‌లు చేయిస్తున్నాము. నీరు సముద్రంలోకి

వెళ్లకుండా ఉండడానికి అనేక రకాలుగా ఆలోచనలు చేస్తున్నాము. కృష్ణకు వరద వచ్చినా, గోదావరి నీళ్లు తెచ్చుకున్నా ఆ నీటిని మనం సద్వినియోగం చేసుకుని సోమశిలకు, కండలేరుకు నీటిని ఎలా తీసుకువెళ్లాలా అని ఆలోచిస్తున్నాము. సోమశిల, కండలేరులో నీటిని పెట్టుకుంటే ఇటు కృష్ణా నది నుండి నీరు తక్కువగా వచ్చినా సరే గోదావరి నీళ్లు మొన్న 1600 టిఎంసీలు సముద్రంలోకి వెళ్లాయి. దానిలో మేము తీసుకువచ్చింది ఒక చుక్క మాత్రమే. 8.7 టిఎంసీలు మాత్రమే తీసుకువచ్చాము. ఎన్ని విమర్శలు చేశారు, ఎన్ని రాళ్లు వేశారు, నేను ఒకటే మాట చెప్పాను. నవ్విన నాపచేను పండుతుంది, ముఖ్యమంత్రిగారు మహా సంకల్పంతో ఉన్నారు. జనవరి 1వ తేదీన జీ.వో ఇచ్చారు, మార్చి 29 న శంఖుస్థాపన చేశారు, ఏప్రిల్ 20వ తేదీన పనులు మొదలు పెట్టి కేవలం ఐదు నెలల్లో అంటే సెప్టెంబరు 16వ తేదీ కల్లా పనులు పూర్తి చేసి గోదావరీ – కృష్ణా పవిత్ర సంగమం పోలవరం రైట్ కెనాల్ ద్వారా, ముఖ్యమంత్రిగారి మహా సంకల్పం ద్వారా జరిగింది. ఇదే స్ఫూర్తితో పోలవరం ప్రాజెక్టుకూడా నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తాము. గ్రావిటీ ద్వారా నీటిని తీసుకువస్తాము. దానితోపాటు గోదావరీ – కృష్ణా – పెన్నా అనుసంధానంతో రాయలసీమను కూడా రతనాల సీమ చేస్తాము.

శ్రీ చడిపిరాళ్ల నారాయణ రెడ్డి ( స్థానిక సంస్థలు, వైయస్ఆర్ కడప జిల్లా): అధ్యక్షా, మంత్రిగారు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూడా తమ ప్రాధాన్యత గతంలో ఐటీ రంగమైనప్పటికీ ఈ రోజున డా. వైఎస్. రాజశేఖర రెడ్డిగారు ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తిచేసి నీళ్లు ఇస్తామని చెప్పడం చాలా సంతోషం. కానీ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు గండికోట, గాలేరు నగరీ సందర్శించి ఫలానా మాసంలో నీళ్లు ఇస్తామని చెప్పడం చాలా సంతోషంగా ఉంది, చాలా మంది నీళ్లు వస్తాయని నమ్ముకుని కూడా ఉన్నారు. మా జిల్లాలో మన శాసనమండలి ఉపాధ్యక్షులు కూడా వారి మాటలు నమ్మి నీళ్లు జూన్ మాసంలో వస్తాయని చెప్పి ఆ నీళ్లు వచ్చేంతవరకూ నా వెంట్రుకలు, గడ్డం తీయనని చెప్పి ఆయన ఒక పట్టుదలతో గడ్డం పెంచుతున్నారు. అధ్యక్షా, ప్రభుత్వం ప్రాధాన్యత మార్చుకుని, ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చినా కూడా వరుణ దేవుడు కరుణించాలి, ప్రకృతి సహకరించాలి. నేను మంత్రిగారిని, అధ్యక్షుల వారిని కోరుతున్నాను, ఉపాధ్యక్షుల వారిని అవసరమైతే ముఖ్యమంత్రిగారికి ఛాలెంజ్‌గా వచ్చే సంవత్సరం మరలా గడ్డం పెంచుకోవచ్చు. దయచేసి ఆయన గడ్డం తీసివేయించే ఏర్పాటు చేయండి, మా కడప జిల్లా బిడ్డ చాలా అందంగా ఉండేవాడు, ఈ రోజు గడ్డం పెంచుకుని తిరుగుతుంటే చాలా ఇబ్బందిగా ఉంది, దయచేసి ఆయన్ని మీ ద్వారా రిక్వెస్ట్ చేసి ఆ గడ్డం తీసేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.వి.ఎస్ మూర్తి (స్థానిక సంస్థలు, విశాఖపట్నం): అధ్యక్షా, నాది సప్లిమెంటరీ కాదు, సభలో లేని వ్యక్తి గురించి, గడ్డాల గురించి మాట్లాడడం భావ్యం కాదని చెబుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సతీష్ రెడ్డిగారు ఒక మంచి ఉద్దేశ్యంతో, పట్టుదలతో ఆ పనులు పూర్తి చేయాలని ఒక సంకల్పంతో పని చేస్తున్నారు. దానిని మంచి మనసుతో మనం కూడా ఆహ్వానించాలి. కచ్చితంగా ఆయన

అనుకున్నట్లు గండికోటకు, కడప జిల్లాకు 2016వ సంవత్సరంలో నీటిని తీసుకువెళ్లడం జరుగుతుంది, ఆవిధంగా చేసి తీరతాము. మంచి జరగాలని కోరుకుంటే కచ్చితంగా మంచే జరుగుతుంది.

శ్రీ ఆర్. రెడ్డప్ప రెడ్డి : అధ్యక్షా.....

మిస్టర్ ఛైర్మన్ : మీ ప్రశ్నకు ఇప్పటికే 25నిమిషాలు సమయం కేటాయించాము...

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి : అధ్యక్షా, మినిస్టర్‌గారు నీటిపారుదల శాఖ యొక్క జనరల్ యాక్టివిటీస్ గురించి చెప్పారు, కానీ మాకు కావాల్సింది స్పెసిఫిక్ ఆన్సర్, ముఖ్యమంత్రిగారు హంద్రీనీవా ద్వారా పుంగనూరుకు నీటిని ఆగస్టు 2015వ సంవత్సరం కల్లా ఇస్తామని అన్నారు, ఇప్పుడు మంత్రిగారు ఆమాటను మోడిఫై చేసి తరువాత ఏ నెల, ఏ సంవత్సరంలో పుంగనూరుకు నీటిని ఇస్తారో చెబితే చాలు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానిక సంస్థలు, చిత్తూరు) : అధ్యక్షా, గాలేరు–నగరి పూర్తి చేస్తామని మంత్రిగారు చెప్పారు, శేషాచల అడవులలో కొండల క్రింద త్రవ్వకాలకు కేంద్రప్రభుత్వం అనుమతులు ఇచ్చిందా? అది చాలా పెద్ద పని, ఆ పనులు ఎప్పుడు టేకప్ చేస్తారు, లేకుంటే ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ ఏమైనా చేస్తున్నారా? గాలేరు నగరికి నీళ్లు రావాలంటే మాకు అవి ముఖ్యం. అవి లేకుండా పోతే చిత్తూరు జిల్లాకు నీళ్లురావు. శేషాచల కొండల క్రింద టన్నెల్ వస్తుందా లేక ఆల్టర్‌నేటివ్ అరేంజ్‌మెంట్స్ చేస్తున్నారా ? మంత్రిగారు తెలియజేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, శేషాచలం కొండలు కాని, ఆ పవిత్రతకు ఇబ్బంది లేకుండా ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఫారెస్ట్ ఏరియాలో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనేది నిపుణుల కమిటీతో పరిశీలన చేస్తున్నాము. గౌరవ సభ్యులకు ఆ సమాచారం తెలియజేస్తాను. అదేవిధంగా ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులలో కృష్ణకు వరద రానప్పటికీ మనకున్న 61టిఎంసీలలో 7.8టిఎంసీలు కర్నూలు, అనంతపురంకు హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకువెళ్లాము. 2016వ సంవత్సరంలో ఇటు పుంగనూరు కాలువ పూర్తి చేయాలని, మదనపల్లికి 2016వ సంవత్సరం ఆగస్టుకు పూర్తి చేయాలని, కుప్పం బ్రాంచ్ కెనాల్ 2016వ సంవత్సరం ఆగస్టుకు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నాము. మచ్చుమర్రిని కూడా త్వరితగతిన పూర్తి చేయగలిగితే ఈ రెండు, మూడు జిల్లాలకు కొత్త సంవత్సరంలో మంచి జరిగే అవకాశం ఉంది. మార్చి కల్లా ఆ పనులు పూర్తి చేయాలని పట్టుదలగా పనులు చేస్తున్నాము.

## పెద్దగడ్డ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 8735(32)
శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాగునీరు ఆయకట్టు అభివృద్ధి మరియు జల వనరుల నిర్వహణ శాఖ (జల వనరుల) మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పెద్దగడ్డ ప్రాజెక్టు ఎడమ కాలువ నిర్మాణం వల్ల పాచిపెంట మండలంలోని వేలాది ఎకరాలు సాగులోకి వస్తాయన్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

గౌరవనీయులైన సాగునీరు ఆయకట్టు అభివృద్ధి మరియు జల వనరుల నిర్వహణ శాఖ (జల వనరుల) మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, సాలూరు నియోజకవర్గంలో పాచిపెంట నియోజక వర్గంలో పెద్దగడ్డ ప్రాజెక్టు ఉంది. పెద్దగడ్డ ప్రాజెకుక్టు 2003వ సంవత్సరం నవంబరులో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పునాది వేయడం జరిగింది. 15వేల ఎకరాలకు నీటిని అందజేస్తామని ఆరోజున ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఆ తరువాత 2004వ సంవత్సరంలో ప్రభుత్వం మారిన తరువాత అప్పుడు చేసిన డిజైన్ వేరుగా ఉంది. అయితే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వంలో ఆ డిజైన్ కూడా మార్పు చెంది 2006వ సంవత్సరంలో దానిని ప్రారంభించడం జరిగింది. అయితే ఇప్పుడు దాదాపు ఏడు నుండి ఎనిమిదివేల ఎకరాలకు కూడా నీరు అందడం లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. కుడికాలువ పూర్తయ్యింది కానీ ఎడమ కాలువ ఇంకా పూర్తి కాలేదు.

ఉ. 10.30

ఎడమ కాలువ పనులు పూర్తి అయినట్లయితే, పూర్తి స్థాయిలో మండలానికి నీరు అందడమే కాకుండా, ప్రక్క మండలాలకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల దయచేసి ఈ ప్రతిపాదనను గౌరవ మంత్రిగారు పరిశీలించవలసిందిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే, మూడు నెలల క్రితం గౌరవ మంత్రిగారు ఆ ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ఆ రోజు మా ప్రాంత రైతులందరికీ మంత్రిగారు మాట ఇచ్చారు. బహుశా ఆ ప్రతిపాదనలు మిస్ ప్లేస్ అయి ఉండవచ్చు, మరల నేను ఆ ప్రతిపాదనలను ఈ రోజున మంత్రిగారికి అందజేస్తాను సార్. మా ప్రాంత సమస్యలను కూడా పరిశీలించి, రైతులందరికీ ఉపయోగపడే విధంగా ప్రాజెక్టు ద్వారా నీటిని ఎడమ కాలువకు విడుదల చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పెద్దగడ్డ ప్రాజెక్టు క్రింద రైట్ మెయిన్ కెనాల్‌లో రిజర్వాయర్ క్రింద 18 కి.మీ.ల కాలువ పొడవు ద్వారా సుమారు 7,500 ఎకరాలకు నీటిని అందించడం జరిగింది. అంతేగాకుండా, కుడి

కాలువ ద్వారా కర్రివలస ఆనకట్ట క్రింద దగ్గర దగ్గరగా 830 ఎకరాలు లోకలైజ్ చేసి నీరు అందించడం జరిగింది. ఎడమ కాలువ కర్రివలస ఆనకట్ట క్రింద కూడా సుమారు 7 కి.మీ.ల కాలువ ద్వారా దాదాపు 12,000 ఎకరాలను అభివృద్ధి చేయుటకు నీటిని అందించడం జరిగింది. అధికారులను తప్పకుండా మరల ఆ ప్రాంతాలకు ఒకసారి పంపించి, ఎడమ కాలువ క్రింద ఉన్న ఆయకట్టుకు నీరు అందించాలని గౌరవ సభ్యులు ఏదైతే కోరుతున్నారో దానిని తప్పకుండా పరిశీలిస్తాము. గతంలో నేను కూడా ఆయా ప్రాంతాలను పరిశీలించి, నీటిని ఇవ్వమని చెప్పాను. ప్రస్తుతం గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మరొకసారి నేను కూడా ఆ ప్రాజెక్టును విజిట్ చేస్తాను. వారు ఏ ఆయకట్టు ద్వారా నీరు అడుగుతున్నారో, అందులో కూడా 0.14 ఎస్ఎఫ్‌టి నీరు ప్రస్తుతం అందుబాటులో ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని అక్కడి పంటలను ఏ మేరకు, ఏ విధంగా కాపాడి నీరు ఇవ్వాలి అని పరిశీలించడమే కాకుండా, మంచి నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని అన్నీ అమలయ్యే విధంగా ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటూ, ముందుకు వెళుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

## గొలుసు దొంగతనం కేసులు

ప్రశ్న నెం.8726 (33)
డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో చైన్ స్నాచింగ్ కేసులు పెరిగిన విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, గత మూడు సంవత్సరాలలో నమోదయిన కేసుల సంఖ్య ఎంత?
(ఇ) ఈ బెడదను అరికట్టడానికి ఉద్దేశించిన చర్యలు ఏవి?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి, హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప)

(అ) లేదండీ.
(ఆ) 2013లో 1742, 2014లో 1689, 2015లో (నవంబరు వరకు) 1388 కేసులను నమోదు చేయడమయింది.
(ఇ) పోలీసు పెట్రోలింగును పెంచడమయింది. యాంటీ-చెయిన్ స్నాచింగ్ బృందాలను ఏర్పాటు చేయడమయింది. చెయిన్-స్నాచింగ్ బెడదను నివారించడానికి తీసుకున్న ఇతర చర్యలతోపాటు సాధారణ ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడమవుతున్నది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చెప్పిన సమాధానంలో the number of incidences might have been reduced, but the gravity of the incidences has been enhanced very high. దీనికి కారణం ఏమిటంటే, అమరావతి రాజధాని ప్రాంతం మరియు గుంటూరులో కూడా police have arrested four persons including three chain snatchers and one Gold purchaser and

recovered Rs.2 lakh worth property. అంటే, అక్కడ చాలా ఎక్కువగా నేరాలు ఉన్నాయి. అలాగే, గౌరవ హోం మంత్రిగారి నియోజక వర్గం కూడా ట్రైటెర్ సిటీ. విశాఖపట్నంలో కూడా అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను విశాఖ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా అదనపు ఎస్.పి. శ్రీ ఎన్.సి. రాజ్‌కుమార్ శనివారంనాడు వారి దగ్గర నుంచి పెద్ద మొత్తంలో నగదు, బంగారాన్ని రికవరీ చేశారు. అదేరోజున మరొక చోట సుమారు 20 కేజీల బంగారం దొరికింది.

దోపిడీ సొమ్ముకు సంబంధించిన గణాంకాలలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉండేది. ఈరోజున అది 7వ స్థానానికి వెళ్ళిపోయింది. సుమారు 66 శాతం రికవరీతో తమిళనాడు రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో ఉంటే, 7వ స్థానంలో less than 50 percent అంటే, 43.06 శాతానికి మన ఆంధ్రప్రదేశ్‌లో రికవరీ తగ్గిపోయింది. ఇది అత్యంత దారుణం. అంటే, సంవత్సరం, సంవత్సరం రికవరీ తగ్గిపోతోంది. దీనిని బట్టి చూసినట్లయితే, దొంగలను పట్టుకోవడంలో అలసత్వం పెరిగిపోయింది. దీనికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుని ప్రజలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అలాగే, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ఇతర రైళ్ళల్లో కూడా దొంగలు ప్రయాణికులకు మత్తుమందు ఇచ్చి వారి నుండి నగలను దోచుకోవడం, దొంగతనాలు జరిగాయి. ఈ విధంగా, అనేకమైన కేసులు ఉన్నా, దొంగతనాలు, దోపిడీ ముఠాల ఆగడాలు పెచ్చుపెరిగిపోయాయి. ప్రత్యేకంగా విజయవాడ, గుంటూరు బెల్టులో ఇటువంటి దారుణాలు మితిమీరిపోయాయి. వీటికి సంబంధించి గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంట్ కూడా ఇస్తారని అన్నారు. అంతేగాకుండా, కాల్‌మనీ మొదలైన అంశాలతో రాష్ట్రం అట్టుడికిపోతుంటే, నిన్న విజయవాడలోని పటమట లంకలో పట్టపగలు దంపతులు శ్రీ మునుగుపాటి గంగాధర్, అతని భార్య శ్రీమతి వీర నాగమ్మ హత్య జరిగింది. ఇవన్నీ చూస్తుంటే, దోపిడీ ముఠాలన్నీ ప్రత్యేకంగా గుంటూరు, విశాఖపట్టణాలను లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలకు పెద్ద ఎత్తున పాల్పడుతున్నారు. వీటిని కట్టడి చేయడానికి గౌరవ హోం మంత్రిగారు తగిన చర్యలు తీసుకుని, జరుగుతున్న సంఘటనల సంఖ్యలు తగ్గుతున్నాయని అనకుండా, ఇవన్నీ చాలా పెద్దపెద్దవి కాబట్టి తగిన చర్యలు తీసుకుని, ప్రజలలో నమ్మకం కలిగించాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఇటువంటి సంఘటనలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే, ప్రజలకు పోలీసు వ్యవస్థపైన నమ్మకం పోతుంది కాబట్టి, ఉప-ముఖ్యమంత్రిగారు ఈ వ్యవస్థను కాపాడే బాధ్యతను తీసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, బస్‌స్టాపుల దగ్గరనో లేదా ప్రయాణాలు చేస్తున్నప్పుడు గానీ, ఊహించని విధంగా ఈ గొలుసుల చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఒక వాహనం మీద వెళుతుంటే, వెనక నుండి వాహనాల మీద అనుసరిస్తూ, గొలుసులు లాగడం వలన కొంతమంది మహిళలు క్రిందపడి చనిపోవడం కూడా జరుగుతోంది. ఈరోజున పవిత్రమైన తాళిని మెడలో వేసుకోవాలన్నా కూడా భయపడే భయంకరమైన పరిస్థితులు ఉంటున్నాయి. పోలీసులు నేరస్థులను

పట్టుకుంటున్నా, వారికి కఠినమైన శిక్షలు విధించడం లేదు. అందువల్ల అనేకమంది నేరగాళ్ళు మొదలయ్యారు. భయానికైనా ఎవరినైనా శిక్షిస్తే, కొంతవరకు నేరాలు తగ్గిపోతాయి. ఏదోరకంగా ప్రాపర్టీ రికవరీ చేసి ఒకరి గొలుసులు మరొకరికి ఇవ్వడం కాకుండా, వారిని కఠినంగా శిక్షించడం వలన అటువంటి పనులు చేయడానికి వేరొకరు ఆ పనులు చేయరు. దయచేసి గౌరవ మంత్రివర్యులు అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, తూర్పు-పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో కోడి పందాల జాడ్యం బాగా ఎక్కువగా ఉంది. పేద ప్రజలు నాశనమయిపోతున్నారు. ధనికులు వారి సరదాల కోసం పేదలను నాశనం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎస్పి, డిఐజిలు కోడి పందాలను ఆపేస్తామని అంటున్నారు కానీ, ప్రతి సంవత్సరం పందాలు జరుగుతూనే ఉన్నాయి. దయచేసి వీటిమీద కఠిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలతో పోల్చుకుంటే, రికవరీ శాతం 2013వ సంవత్సరంలో 39.5 శాతం ఉంటే, 2014వ సంవత్సరంలో 44 శాతం, 2015వ సంవత్సరం ఇప్పటివరకూ 43.5 శాతం ఉంది. రికవరీ పెంచుతున్నాము. ఈ మధ్యకాలంలో దొంగతనాలు పెరిగినప్పుడు తక్షణమే ప్రభుత్వం స్పందించింది. ఎక్కడికక్కడ పోలీసులను పెట్రోలింగ్ వ్యాన్లు పెట్టి తగిన చర్యలు తీసుకోమని వారిని ఆదేశించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పెద్దాపురంలో జరిగిన సంఘటనకు సంబంధించి ఈ మధ్య జిల్లాలో రెవ్యూ సమావేశాలు జరిపినప్పుడు అధికారులకు కూడా తగిన చర్యలు తీసుకోమని ఆదేశాలను జారీ చేయడం కూడా జరిగింది. విజయవాడ, విశాఖపట్టణాలలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. విజయవాడలో ఇప్పటికే సుమారు 520 దొంగతనాల కేసులు నమోదైతే సుమారు 272 కేసులకు సంబంధించిన దొంగలు దొరికారు. రికవరీ పెంచి, దొంగతనాలు నియంత్రించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉంది. వీటికి సంబంధించి తప్పనిసరిగా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఈ దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారో, తెలియజేయండి.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, వాహనాల తనిఖీలకు సంబంధించి మరికొన్ని మెరుగైన చర్యలు తీసుకుంటూ, తనిఖీలను క్రమం తప్పకుండా చేస్తాము. ఈ నేరాలు జరిగే ప్రాంతాలు మరియు దేవాలయాలు, బస్టాపులు, పార్కులు మొదలైన రద్దీ ప్రాంతాలలో ఉదయం, సాయంత్రం సమయాలలో పెట్రోలింగ్ పెట్టి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేగాకుండా, నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్థులపై కూడా నిఘా ఉండాలి. అటువంటి పాత నేరస్థులపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టుకుని చూడవలసిన అవసరం ఉంది.

ఉ.10.40

పాత నేరస్థుల కదలికల్ని కూడా పరిశీలించాల్సి ఉంది. రౌడీషీటర్లు, దొంగల్ని ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన బాధ్యత ఉంది. అవన్నీ కూడా చేస్తున్నారు. అలాగే, కొన్ని పట్టణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాము. బాధితులకు ఎప్పటికప్పుడు ఫోటోలు చూపించి, నేరస్థులని ఐడెంటిఫై చేసేలా చర్యలు తీసుకుంటున్నాము. ఈ పెట్రోలింగ్ ఎలా చేయాలన్న దాని మీద పోలీసులకు ప్రత్యేకంగా శిక్షణనిచ్చి, దీని మీద కాన్‌సెన్‌ట్రేట్ చేసి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. తప్పనిసరిగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము.

MR.CHAIRMAN: Next Question Nos.8559 (34), 8732 (35), 8638 (36) and 8704 (37) are postponed at the request of the Members. Now, we will take up Q.No.8696 (38).

## ఐ.టి.డి.ఏ. పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు నైవాసిక ఉపాధ్యాయులు

ప్రశ్న నెం.8696 (38)
శ్రీ ఎం.వి.ఎస్.శర్మ, శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఐటీడీఏ పాఠశాలల్లో పనిచేస్తున్న నైవాసిక కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఖ్య ఎంత?
ఆ) వారి నెలవారీ పారితోషికాన్ని పెంచడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రివర్యులు (శ్రీ రావెల కిశోర్‌బాబు) :

అ) నైవాసిక కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఖ్య 1288.
ఆ) అవునండీ, ఆర్థిక శాఖతో సంప్రదించిన తరువాత, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం): అధ్యక్షా, సిఆర్‌టిలుగా పనిచేస్తున్న వాళ్లకి 2003 నుండి అదే జీతాలిస్తున్నారు. 2010 లో ఒక మీటింగ్ జరిపి దీన్ని పరిశీలిస్తాము, పెంచుతామని చెప్పి 2008లో చెప్పారు, 2011లో కూడా చెప్పారు. ఇలా చెబుతూనే ఉన్నారు. 2010 నుండి ఇప్పటిదాకా రూ.5000 జీతం మీద వాళ్లు బ్రతుకుతున్నారు. ఇది ఎంతవరకు న్యాయం? రెండవది 2011లో ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ గారు regularization of CRTs in Ashram Schools మీద ప్రపోజల్ పంపిస్తే ఇంతవరకు దాన్ని పరిష్కరించలేదు. దాన్ని ఎప్పుడు పరిష్కరిస్తారు? వీళ్లని రెగ్యులరైజ్ చేయొచ్చు అని హైకోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయి. ఈ కాపీలు మంత్రి గారికి సమాచారం నిమిత్తం పంపిస్తున్నాము. ఈ ప్రపోజల్ 2008 నుండి యాక్టివ్‌గా ముందుకు జరిగి ఆగిపోయింది కాబట్టి మిగతా వాళ్లతో

ముడిపెట్టకుండా చూడండి. కనీసం ఈ ప్రభుత్వం అన్నా సిఆర్‌టిలకు న్యాయం చేయాలని, both tribal and non-tribal teachers విషయంలో హైకోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. వారందరికీ వెంటనే రెగ్యులర్ టీచర్ల తాలూకు మినిమం పే-స్కేల్‌తో సమానంగా జీతాలిస్తారా? అని అడుగుతున్నాను. ఆ ప్రతిపాదన ఎన్నో ఏళ్ల నుండి ఆర్థిక శాఖ వద్ద పెండింగులో ఉంది. అది ఎప్పటిలోపు క్లియర్ చేస్తారు? ఏదైనా ఒక స్పెసిఫిక్ డేట్ ఇస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణిః అధ్యక్షా, పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో కూడా చాలా మంది టీచర్లు వర్క్ చేస్తున్నారు. అయితే, అక్కడ వర్క్ చేస్తున్నటువంటి ఎస్.టి. టీచర్లు ఎవరైతే ఉన్నారో, వారంతా టిటిసి, బి.యిడి. కంప్లీట్ చేసిన తరువాత కాంట్రాక్టు టీచర్లుగా వర్క్ చేస్తున్నారు. వాళ్లకు కూడా ఇలా ఐదువేలు, ఆరువేలు జీతాలు ఇస్తున్నారు. అయితే, మొన్న డీఎస్సీ నిర్వహించారు. చాలా సంతోషం. ఎందుకంటే, టిడిపి గవర్నమెంట్ వచ్చిన తరువాత డీఎస్సీ రెగ్యులర్‌గా పెట్టడమన్నది మనందరికీ తెలిసిన విషయమే. అయితే, ఐటిడిఏలో వర్క్ చేస్తున్న ఎస్.టి.లు, టిటిసి, బి.యిడి. చేశారు కాబట్టి, వాళ్లకు మళ్లీ డిఏస్సీ పరీక్ష పెట్టకుండా, వాళ్లలో 15 ఏళ్లపాటు సర్వీసు పూర్తి చేసిన వాళ్లు కూడా ఉన్నారు కాబట్టి వాళ్లందర్నీ పూర్తిగా పర్మినెంట్ చేయమని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, జీతాలు కూడా చాలా దారుణంగా ఉన్నాయి. ఎందుకంటే, అక్కడ పని చేస్తున్నవాళ్లందరూ 10 నుండి 15 ఏళ్ల పాటు ఎక్స్‌పీరియెన్స్ ఉన్నవాళ్లే. కానీ, లెక్చరర్లు, టీచర్లకు కూడా జీతాలు అలాగే ఉన్నాయి. కాబట్టి, ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తమ ద్వారా మంత్రివర్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, గతంలో కూడా దీని మీద ఒకసారి చర్చ జరిగింది. ఒకటి – మంత్రి గారిని నేను కోరేదేమంటే ఈ పోస్టులన్నీ శాంక్షన్డ్ పోస్టులా? శాంక్షన్ కాని పోస్టుల్లో వీళ్లు పనిచేస్తున్నారా? శాంక్షన్ కాని పోస్టుల్లో పనిచేస్తున్నట్లయితే, వీళ్ల కొరకు పోస్టులేమైనా శాంక్షన్ చేసే ఉద్దేశమేమైనా ఉందా? రెండవదేమంటే – గురుకుల పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు జి.ఓ.ఎం.ఎస్.నెం.3 ప్రకారం వేతనాలు పెంచారు. మరి ఆ జి.ఓ.ఎం.ఎస్.నెం.3 వీళ్లకు మాత్రం ఎందుకు వర్తించదు? వీళ్లకు కూడా ఆ మేరకు వర్తింపచేసి పెంచి ఉన్నట్లయితే దాదాపు దీనికి మూడింతల జీతం పెరిగి ఉండేది. ఇప్పుడు 10 వ పిఆర్‌సి వచ్చిన తరువాత, అందులో కూడా వీళ్లకి రికమెండ్ చేశారు. అసలు వీళ్లు దాని పరిధిలోకి వస్తున్నారా, లేదా? మంత్రివర్గ ఉపసంఘంలో చర్చింపబడుతున్న కేటగిరీల్లో కూడా ఈ 1288 మంది వస్తున్నట్లుగా మాకైతే అనిపించడం లేదు. దాని మీద కూడా ఒక క్లారిఫికేషన్ ఇవ్వండి. అర్జంటుగా దయవుంచి వారి జీతాలను కూడా పెంచండి సార్. 2003 నుండి 5 వేల రూపాయలతో ఆ ట్రైబల్ ఏరియాలో పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ టీచర్లు కారు. ఆశ్రమ పాఠశాలల్లో ఉండేవాళ్లు. సాయంకాలం కూడా పనిచేయాలి. పొద్దున లేచిన దగ్గర నుండి పరిగెత్తాలి. దీన్ని దృష్టిలో పెట్టుకుని, నాకు ఈ రెండు, మూడు పాయింట్లను తేల్చండి. వాళ్ల పోస్టులు శాంక్షన్డ్ పోస్టులా, కాదా? మీరు మంత్రివర్గ ఉపసంఘంలో

చర్చిస్తున్న దాంట్లో వీళ్లు ఉన్నారా, లేరా? పిఆర్‌సి, మిగతా సిఆర్‌టిలకు వర్తింపచేసినట్లు వీళ్లకు వర్తింపచేస్తారా? చేయరా? దయచేసి తెలపండి.

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, నెల్లూరు ఐటీడీఏలో గవర్నింగ్ బాడీ మీటింగ్ జరిగితే నేను వెళ్లాను. గత సమావేశాల్లో కొన్ని విషయాలు ఈ సభ దృష్టికి తీసుకువచ్చాను. మంత్రి గారు చాలా స్పష్టంగా మానవతా ధృక్పథంతో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఒకటి ఉంది. నేను నాలుగు ఇడ్లీలు తిని చదువుకోవాలనుకుంటే, రెండు ఇడ్లీలతోనే సర్దుకుని నేను చదువుకున్నాను అని అన్నారు. పేదల కష్టనష్టాలు నాకు తెలుసు అన్నారు.

మిస్టర్ ఛైర్మన్ః మీరు సప్లిమెంటరీకి రండిసార్. టైమయ్యింది.

శ్రీ బి. చెంగల్ రాయుడుః ఆయన చెప్పిందే చెబుతున్నాను సార్. నేను వేరేదేం చెప్పడం లేదు. ఒక సంవత్సరం ఆరు నెలల తరువాత వాళ్లు రెండు ఇడ్లీలే తింటున్నారు సార్. నాలుగు వేల రూపాయలతో గురుకుల పాఠశాలల్లో, మినీ గురుకుల పాఠశాలల్లో 24 గంటలు వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారి కోసం మనం రెమిడియల్‌గా ఏం చేయగలుగుతున్నాము? The education percentage among girls is very less especially in the Tribals. దాన్ని ప్రమోట్ చేసేదానికి తీసుకున్నటువంటి గురుకుల పాఠశాలల్లో జీతభత్యాలను ఎప్పటిలోపు పెంచుతారు? ఆ ఒక్క ముచ్చటైన మాట చెప్పండి. కనీసం 24 గంటలు కాదు గదా, మీరిచ్చిన 24 నెలల్లో అయినా మాట నిలబెట్టుకోండి. మిమ్మల్ని గుర్రాల మీద స్వాగతించి, గిరిజనులంతా మీకు మంచి సన్మానం చేస్తారు. అడవుల్లో ఉన్నటువంటి మూగజీవులకు మీరు సాయం చేసిన వాళ్లవుతారు.

శ్రీ రావెల కిశోర్‌బాబుః అధ్యక్షా..

MR.CHAIRMAN: Time of the House is very precious.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః సిఆర్‌టిల గురించి చెప్పండి సార్.

శ్రీ రావెల కిశోర్‌బాబుః తప్పకుండా చెబుతాను. గుడ్‌న్యూస్ చెబుతాను. అధ్యక్షా, గత ప్రభుత్వం ఈ సిఆర్‌టిల నియామకాల్ని నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇందాకే సభ్యురాలు శ్రీమతి జి.సంధ్యారాణి గారు కూడా చెప్పారు. ఇటీవలి కాలంలో 300 పోస్టుల్ని స్పెషల్ డీఎస్సీ ద్వారా ఫిలప్ చేశాము. ఇది మేము సాధించిన విజయం. ఇప్పుడున్న 1901 పోస్టుల్లో 300 పోస్టులను ఆల్‌రెడీ ఫిలప్ చేశాము. ఇంకా 166 పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. ఎస్టీ టీచర్స్‌లో ప్రమోషన్స్ ద్వారా ఫిలప్ చేయాల్సిన పోస్టుల్లో ఫీడర్ కేటగిరీలో క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోవడం వల్ల ఆ పోస్టుల భర్తీ ఆగిపోయింది. అది కూడా త్వరగా ప్రాసెస్ చేసి ఆ 126 పోస్టులు భర్తీ చేస్తాము. అప్పుడు 402 పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసినట్లు అవుతుంది. ఆ తరువాత ఈ మధ్య 314 పోస్టులను స్పెషల్ డీఎస్సీ ద్వారా ఫిలప్ చేయమని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు వ్రాశాము. జి.ఓ.ఎం.ఎస్.నెం.115, ఫైనాన్స్ హెచ్.ఆర్.2 డిపార్టుమెంటు, ద్వారా తేది.18.09.2015 నాడు 314 ఖాళీలను భర్తీ చేయమని కోరుతూ ఎడ్యుకేషన్

డిపార్టుమెంటుకు వ్రాయడం జరిగింది. ఆ ఖాళీలను ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఫిలప్ చేస్తుంది. ఇది ఒక గుడ్‌న్యూస్. 402+314 కలిపి 716 పోస్టులను మనం ఫిలప్ చేస్తున్నాము. అంతేగాకుండా, ఖమ్మం జిల్లా నుండి ఇప్పుడు కొన్ని మండలాలు మన రాష్ట్రంలో కలిశాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ ప్రాంతాల్లోని పోస్టులను కలుపుకుని 309 పోస్టుల భర్తీకి స్పెషల్ డీఎస్సీ కండక్ట్ చేయమన్నారు. ఆ ప్రాసెస్ కూడా మొదలుపెట్టాము.

ఉ.10.50

ఇది కూడా శుభ పరిణామం. సంతోషం. ఈ విధంగా రెండు రకాలుగా ఈ సమస్యను పరిష్కారం చేస్తాము. స్పెషల్ డిఎస్సీని కండక్ట్ చేయడం ద్వారా ఈ ఖాళీలను భర్తీ చేయడం, CRTS లో ఉన్న పోస్టులను భర్తీ చేసే లోపు గౌరవ సభ్యులు అడిగినట్లు.. ఇప్పటికే పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచే విధంగా ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు పంపించాం. అది ప్రస్తుతం ఆర్థిక శాఖలో ఉంది. CRTS లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా వారి వేతనాలను కూడా పెంచుతాము.

శాంక్షన్ పోస్టుల విషయానికి వస్తే.. ఎప్పుడైతే వీటిని స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామో అప్పుడు వాళ్లు పిఆర్‌సీకి కూడా అర్హులవుతారు.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు 2011వ సంవత్సరంలో ఏమని ప్రతిపాదనలు పెట్టిందంటే.. the proposals for regularization covers such candidates who are engaged against the clear vacancy, who possess the prescribed educational qualifications, who have put in minimum three years of service. ఆ రకంగా చూసినప్పుడు, ఐటిడిఎ సిఆర్‌టిలలో ఉన్నవారు క్రమబద్ధీకరణకు అర్హులు కాబట్టి వారి క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వండని ప్రభుత్వానికి లేఖ వ్రాసారు. ఆ ప్రతిపాదనలు ఏమైనాయి?

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పింది ఏదైతే ఉందో, 402 పోస్టులలో 300 పోస్టులను భర్తీ చేశాము. ఆ ప్రతిపాదనల నుండి ఇది వచ్చింది. ఈ మధ్య విద్యాశాఖకు వ్రాసిన 314 పోస్టులు కూడా ఆ ప్రతిపాదనలలో భాగంగానే భర్తీ చేస్తున్నాము. అది కాకుండా, నేను ఇప్పుడు చెప్పిన డిఎస్సీ ద్వారా 309 పోస్టులను భర్తీ చేస్తున్నాము. ఈ పోస్టులన్నింటిని మీరు దశల వారీగా భర్తీ చేయండని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. తప్పని సరిగా ఈ పోస్టులన్నింటిని భర్తీ చేస్తాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ పోస్టులను బయట వాళ్లతో భర్తీ చేస్తారా, లేక అప్పటికే కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నవారితో భర్తీ చేస్తారా? వాళ్లు 2003వ సంవత్సరం నుండి అంటే దాదాపు 12 సంవత్సరాల నుండి రూ.5000లతో పని చేస్తున్నారు. ప్రభుత్వం భర్తీ చేస్తాం అంటోంది కాని ఎవరితో భర్తీ చేస్తారు?

శ్రీ రావెల కిషోర్ బాబు ః అధ్యక్షా, స్పెషల్ డీఎస్సీ నిర్వహించినప్పుడు సిఆర్‌టిల యొక్క performanceను కూడా దృష్టిలో పెట్టుకొని వాళ్లలో బాగా పనిచేసి ఫలితాలను చూపిన వారిని తీసుకోవడానికి విధి,విధానాలను రూపొందించమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వాటిని కూడా రూపొందిస్తున్నాము.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి (శాసనసభ నియోజకవర్గం) ః అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చినటువంటి సమాచారం ప్రకారం ఐతే.. నైవాసిక కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఖ్య 1288. వీరందరూ అర్హతను కలిగి గత 12 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు కాబట్టి వీరికి మొదట ప్రాధాన్యతను ఇచ్చి, వీరిని క్రమబద్ధీకరించిన తరువాత కొత్త వారిని నియమించినట్లయితే వీరికి ఉపయోగం ఉంటుంది. ముందుగా వీరిని క్రమబద్ధీకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని వీరిని క్రమబద్ధీకరిస్తారా, లేదా? అని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు ః ఈ సమస్య ఈ డిపార్ట్‌మెంట్‌కు మాత్రమే ఉన్న సమస్య కాదు. అన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. వారినందరిని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం సబ్-కమిటీని వేసింది. ఆ సబ్-కమిటీ సిఫారసుల ప్రకారం వాటిని పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## ప్రభుత్వ కార్యాలయాలను తరలించడం

ప్రశ్న నెం. 8548 (39)
శ్రీ బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సీ.,
గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మరియు ఉద్యోగులను హైదరాబాదు నుండి అమరావతికి తరలించేందుకు ఏదేని తేదీని నిర్ణయించారా?
ఆ) అయితే, ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్ల వివరాలు ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున ఆర్థిక శాఖా మాత్యులు ( శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) అవునండీ.
ప్రభుత్వ కార్యాలయాలు 01.06.2016 తేదీ నుండి నూతన రాజధాని ప్రాంతం నుండి పనిచేస్తాయని అన్ని సచివాలయ శాఖలకు మరియు శాఖాధిపతులకు 01.12.2015 తేదీ గల ప్రధాన పరిపాలనా శాఖ సర్క్యులర్ మెమో నెం. 25735/జిపిఎం & ఎఆర్/2015లో ఆదేశాలను జారీచేయడమయింది.
ఆ) ప్రభుత్వ కార్యాలయాలకు తాత్కాలిక వసతిని కల్పించడం కోసం 28.07. 2015 తేదీగల పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ

జీ.ఓ.ఆర్.టి నెం. 508 ద్వారా శ్రీ కె. జవహర్ రెడ్డి, ఐఎఎస్., ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన అధికారుల కమిటీని ఏర్పాటు చేయడమయింది. ఈ కమిటీ నూతన రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ అధికారుల కోసం తాత్కాలిక కార్యాలయ వసతిని ఖరారు చేసే ప్రక్రియలో ఉంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, జూన్, 2016 నుండి నూతన రాజధాని అమరావతికి ప్రభుత్వ కార్యాలయాలను తరలించాలన్న ఆలోచన చేయడం మంచిదే. మేము కూడా హైదరాబాద్‌కు రావాలంటే నామోషిగా ఫీల్ అవుతున్నాము.

మనం మద్రాసు నుండి కర్నూలుకు వచ్చినప్పుడు కాని, హైదరాబాద్ నుండి అమరావతి పోయేటప్పుడు కాని కొన్ని చిక్కులున్నాయి. ఆ చిక్కుల ముడి విప్పి అందరం అక్కడకు వెళదామని ఈ సందర్భంగా నాలుగు పాయింట్లు సభ దృష్టికి తీసుకువస్తాను. ఇప్పుడు మనందరం అక్కడకు వెళ్లిపోవాలనుకుంటున్నాం. ఎల్ బ్లాక్ మీద, గెస్ట్ హౌస్ మీద, క్వార్టర్స్ మీద చాలా డబ్బు ఖర్చు పెట్టాము. ఇది నగ్న సత్యం. దాని గురించి కూడా మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే.. ఆఫీసులకు కాంప్లెక్స్‌ను తీసుకొని ఇది ఇరిగేషన్ డిపార్టుమెంట్, ఇది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్, ఇది జి.ఎ.డి అని బోర్డులు పెట్టి వేస్తే ఉద్యోగులందరూ మూటాముల్లె సర్దుకొని వెళడానికి సిద్ధంగా ఉన్నారు. నేను బాడుగ ఇంటిలో ఉన్న వాడిని. నేను ఈరోజుకు కూడా బాడుగ ఇంటిలో ఉంటున్నాను. 12 సంవత్సరాలు పాటు ఒక ఇంట్లో ఉంటే వాళ్లు ఖాళీ చేయమంటే ఖాళీ చేశాను. మూటముల్లె సర్దుకొని ఉన్న ఇంటిని ఖాళీ చేస్తే నేను ఎక్కడ ఉండాలి? ముందు ఇల్లు చూసుకొని అక్కడికి షిఫ్ట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రభుత్వం ఆఫీసు ప్రెమిసెస్‌ను ఎక్కడ లొకేట్ చేసింది? మీరు ఉభయ సభలకు ఎక్కడ లొకేట్ చేశారు? ఉద్యోగుల పిల్లల యొక్క నేటివిటీ ఎప్పటి నుండి confirm చేయబోతున్నారు? వీటికి పరిష్కారం రెమిడియల్‌గా ఆలోచన చేద్దాం. ముందుగా షిఫ్ట్ చేయడానికి ఏ శక్తులు మిమ్ములను ప్రాంప్ట్ చేస్తున్నాయి? హడావుడిగా మీరు పరిగెత్తాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? 10 సంవత్సరాల పాటు హైదరాబాద్‌లో ఉండే అవకాశం ఉన్నా కూడా మీరు ఇలాంటి చర్యలు తీసుకుంటూ ఉంటే పల్లెలలోకి వెళితే చాలా మంది ఏమయ్యా ఇల్లు చూసుకొని కదా మారేది. చంద్రబాబునాయుడు గారు మంచి ధైర్యస్థుడే. ఓటుకు నోటు విషయంలో ఏమైనా భయపడుతున్నారా? ఆయన భయపడే మనిషి కాదే అని అంటున్నారు. వాటన్నింటికి కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

(అంతరాయం)

తెలంగాణ ఉద్యోగులు దాదాపు 500 మంది ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించబడ్డారు. వాళ్లల్లో consent ఇచ్చి తెలంగాణకు వెళ్లిపోతామనే వారున్నారు. వాళ్లల్లో కొంతమంది జూన్‌లో, కొంతమంది జులైలో పదవీ విరమణ చేయబోతున్నారు. వాళ్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వాలి. పెన్షన్ బెనిఫిట్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వాలి. వాళ్లను వెంటనే రిలీవ్ చేస్తే మనకు వాళ్ల burden లేకుండా పోతుంది. వాళ్లను వెంటనే రిలీవ్ చేస్తే మనకు ఎంత సేవ్ అవుతుందో ఎక్సర్‌సైజ్ చేయండి. అదే విధంగా, కొంతమంది

తెలంగాణకు కేటాయించబడిన వారు ఆంధ్ర రాష్ట్రానికి వస్తామని చెబుతున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. హోం డిపార్ట్‌మెంట్‌కు పని పెరిగిపోతుంది. నేను రెమిడియల్ పాయింట్‌ను చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : చెంగల్ రాయుడు గారూ స్పీచ్ ఇస్తున్నారు. పాయింట్ చెప్పండి.

SRI B. CHANGAL RAYUDU: Let the Finance Minister convene a meeting and we will go and apprise the matter. ఈ సమస్యలన్నింటికి పరిష్కారం కనుగొనడానికి ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను. అప్పుడే సులభమైన పద్ధతిలో ఈ సమస్యలు తీరిపోతాయి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సీనియర్ మెంబర్. రెండు ప్రశ్నలను క్లబ్ చేయడమనేది కరెక్ట్ కాదు. Confusion క్రియేట్ చేయడం కూడా కరెక్ట్ కాదు. ప్రభుత్వ కార్యాలయాలను మరియు ఉద్యోగులను తరలించడానికి ఇప్పటివరకు ఏమైనా ఏర్పాట్లు చేశారా అని సభ్యులు స్పెసిఫిక్‌గా అడిగారు. దానికి నేను వ్రాతపూర్వకమైన జవాబును కూడా చెప్పాను. దానితోపాటు, మంత్రివర్గ ఉప-సంఘం ఎవరెవరికి అకామిడేషన్ ఏ విధంగా చేయాలని పరిశీలిస్తోంది. రెండవది, అధికారుల కమిటీ కూడా పనిచేస్తోంది. అధికారుల కమిటీ నివేదికను రూపొందించే విషయంలో తుది దశకు వచ్చింది. వాళ్ల కూడా కొన్ని సిఫారసులు చేస్తున్నారు. అందుచేత, అధికారుల కమిటీ యొక్క సిఫారసులు వచ్చిన తరువాత, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు 10 సంవత్సరాల పాటు ఇక్కడ ఉండడానికి అధికారం ఉంది కదా అని 10 సంవత్సరాల పాటు ఇక్కడ కూర్చోవడం వల్ల ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరదు. ఏదేమైనా సరే, మనం మన రాజధానికి వెళ్లాలి. మన రాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలి. ఈ విషయమై ముందుగా గౌరవ సభ్యులు బాగానే మాట్లాడారు. తరువాత అనేక అంశాలను జతకలిపి మాట్లాడారు. అది మంచి పద్ధతి కాదు. గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పడం జరిగింది. అఫీషియల్ కమిటీ, క్యాబినెట్ సబ్-కమిటీ కూడా పనిచేస్తోంది. వాళ్ల సిఫారసులను చూసిన తరువాత ఎవరికి ఇబ్బంది లేకుండా షిఫ్ట్ అవబోతున్నాము. అందుచేత, జూన్, 1 వ తేదీ నాటికి మనం షిఫ్ట్ కావాలసిన అవసరముంది. Functioning అక్కడే చేయవలసిన అవసరముంది. అప్పుడే ఒక ఇమేజ్ వస్తుంది. కావలసిన ఏర్పాట్లను చేయాలనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నాం కాబట్టి ఎవరికి ఏ అనుమానాలు అక్కరలేదు. అందరికి కావలసిన accommodation గురించి రెండు కమిటీలు పనిచేస్తున్నాయి.

ఉ. 11.00

## నెల్లూరు జిల్లాలోని కిసాన్ సెజ్

ప్రశ్న నెం. 8553 (40)
శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నెల్లూరులో ఇఫ్‌కో కిసాన్ సెజ్ కోసం 1993లో సుమారు 2800 ఎకరాల భూమిని సేకరించారన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఇంకా 2100 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఖాళీగా ఉందన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఖాళీ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, ఇతర పరిశ్రమలకు కేటాయించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) 30-12-1995 తేదీగల రెవెన్యూ (అసైన్.11) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.794 ద్వారా నెల్లూరులో అమ్మోనియం-యూరియా ఫెర్టిలైజర్ ప్రాజెక్టును నెలకొల్పేందు కోసం 2672.05 ఎకరాల విస్తీర్ణం గల భూమిని మెసర్స్ ఇఫ్‌కో లిమిటెడుకు కేటాయించడమయింది.

దరిమిలా, కేంద్ర ప్రభుత్వం సదరు భూమిలో మెసర్స్ ఇఫ్‌కో కిసాన్ సెజ్ లిమిటెడు ద్వారా మల్టీ ప్రోడక్టు సెజ్‌ను స్థాపించాలని ప్రకటించింది.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (నామినేటెడ్): అధ్యక్షా, ప్రత్యేక పరిస్థితులలో సీరియస్‌గా రాష్ట్రప్రభుత్వం దీనిని టేకప్ చేయవలసిన అవసరం ఉంది. 1995లో భూమిని మనం కిసాన్ ఎస్ఈజడ్‌కి హ్యాండోవర్ చేసి ఉండవచ్చు గానీ, 1993వ సంవత్సరంలో సుమారు ఎకరా 35,000 లెక్కన 2,700 ఎకరాలను యూరియా ఫ్యాక్టరీ పెడతామని తీసుకున్నారు. స్వర్గీయ రామచంద్రారెడ్డి గారు ఇఫ్‌కో ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో వారిద్దరి మధ్య ఉన్నటువంటి స్నేహ సంబంధంతో అక్కడ దాదాపు 2,700 ఎకరాలు తీసుకోవడం జరిగింది. ఇంచుమించు 23 సంవత్సరాలైపోయింది. ఇటీవల కొద్ది నెలల క్రితం కోకోకోలా కంపెనీకి 100 ఎకరాలు ఇచ్చారు. మిగతా చిన్న చిన్న పరిశ్రమలకు 50 ఎకరాలు ఇచ్చారు. ఇంచుమించు 2,500 ఎకరాలు ఖాళీగా ఉంది. అక్కడ సేద్యం చేసుకునే రైతులను పక్కన పెట్టారు. అందులో దేవాలయ భూములున్నాయి. మక్తాల్ చేసుకునే రైతులను బయటకు పంపించాము. దానిమీద ఆధారపడిన రైతు కూలీలు ఖాళీ అయిపోయారు. కొడవలూరు మండలంలో ఉండే ఈ భూమి అత్యంత విలువైనది. NH 5 కి అనుకొని ఉంది. 23 సంవత్సరముల తరువాత మనం ఇంకా వేచి చూడాల్సిన అవసరం లేదు. డీ నోటిఫై చేయించమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్ఈజడ్ నుండి తీసేసుకోండి. టర్మ్స్ అండ్ కండిషన్స్‌లో కూడా export oriented, MNC company లకు ప్రాధాన్యత అని చెబుతున్నారు. భూమిని సేకరించింది ఎకరాకు రూ.30,000 చొప్పున కానీ, ఇప్పుడు ఎకరానికి 40 లక్షలు చెబుతున్నారు. రూ.20 లక్షలు ఇప్పుడు కట్టమంటున్నారు. అది కూడా రూ.40 లక్షలకు పర్మనెంట్ సేల్ కాదు. 33 సంవత్సరాల లీజు ఉన్నది. చాలా దారుణమైన కండిషన్లు పెట్టి ఒక్క పరిశ్రమ రాకుండా, రైతులను సేద్యం

చేసుకోనివ్వకుండా చేయడం అన్యాయం. చివరిగా నేను మంత్రిగారిని కోరేదేమంటే రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ప్రపోజల్ పంపించి రూల్స్ రిలాక్స్ చేయించడం ఒక పద్ధతి. లేదంటే, రాష్ట్రప్రభుత్వమే స్వాధీనం చేసుకుని మనమే పరిశ్రమలను తీసుకువచ్చి ఏర్పాటు చేయడం మరో పద్ధతి. అల్టిమేట్‌గా అక్కడ పరిశ్రమలు రావాలి. అత్యంత సారవంతమైన భూమి అది. సాగుచేసుకునే భూమిని ఖాళీగా పెట్టడం కరక్ట్ కాదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీయనమల రామకృష్ణుడు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు వాస్తవం కావచ్చు. ఆయన చెప్పిన దాంట్లో సారాంశం ఏమిటంటే, డీ నోటిఫై చేసి ప్రభుత్వం టేకోవర్ చేసి మళ్లీ కొత్తగా ఇవ్వచ్చు కదా అని అన్నారు. Definitely Government will examine it and consider.

MR. CHAIRMAN: Now Tea break for 15 minutes.

(Then the House adjourned at 11.05 am)

ఉ.11.30

(తేనీటి విరామానంతరం సభ ఉ. 11.30 ని.లకు ప్రారంభమైంది.)

(గౌరవ అధ్యక్షులు అధ్యక్షస్థానం వహించారు)

MR. CHAIRMAN: Now, Special Mentions.

## (3 ) ప్రత్యేక ప్రస్తావనలు:

శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం (స్థానిక సంస్థలు, తూర్పుగోదావరి): అధ్యక్షా, గత ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ఫేజ్-1, ఫేజ్-2 క్రింద ఇళ్లస్థలాలను మంజూరుచేయడం జరిగింది. వాటిని మంజూరుచేసి 8 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఆనాటి పాలకులు ఇందిరమ్మ పథకం ఫేజ్ -1, ఫేజ్-2 క్రింద ఇళ్లస్థలాలను ఇస్తామని వ్రాతపూర్వకంగా ఇచ్చారు కానీ, ఈనాటి వరకూ కూడా ఆ లబ్ధిదారులకు ఆ ఇళ్లపట్టాలను అందజేయలేదు. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేటలోనే 100 ఎకరాల భూమి ఉంది. ఆ లబ్ధిదారుల్లో కొంతమంది వలస వెళ్లిపోయారు, మరికొంతమంది మరణించారు. కాబట్టి ఆనాడు ఇందిరమ్మ పథకం ఫేజ్ -1, ఫేజ్ -2 క్రింద గుర్తించిన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా మళ్లీ ఒక్కసారి విచారణ జరిపించి అనర్హులను తొలగించి, అర్హులకు ఇళ్లస్థలాలను ఇచ్చి పేదలను ఆదుకోవాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి.చెంగల్‌రాయుడు: అధ్యక్షా, ఈమధ్యనే నవంబరు మరియు డిసెంబరు నెలల్లో ఎక్కువగా వరదలు వచ్చినందువల్ల పెనమలూరు మండలంలో సి.పి.డబ్ల్యు. స్కీములలో ఉన్నటువంటి infiltration wells, motors, pipelines అన్నీ పూర్తిగా washout అయిపోయాయి. దానివల్ల ఆ మండలం చుట్టుప్రక్కల మరియు చిట్వేల్ మండలంలోని ఒక భాగంలో చాలా త్రాగునీటి సమస్య వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా వచ్చి ఆ వరద ప్రాంతాలను చూడడం జరిగింది. ఎల్.ఓ.పి. గారు, పి.సి.సి.ప్రెసిడెంట్ గారు కూడా వచ్చి ఆప్రాంతాన్ని చూశారు. నేటివరకూ అది ఇంకా రెక్టిఫికేషన్ జరగలేదు. I request the Hon'ble Chief Minister to direct the concerned for rectification immediately.

శ్రీ టి.డి.జనార్ధన్(నామినేటెడ్): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. పేదలకు ముఖ్యంగా అత్యవసరమైన పరిస్థితుల్లో ప్రథమ చికిత్సను వారే అందించి ఇతర ఆసుపత్రులకు పంపించడం జరగుతోంది. మాతాశిశు సంక్షేమం ఇటువంటి విషయాల్లో ప్రధానపాత్ర వహించడం జరుగుతోంది. చరిత్రలో చూస్తే కూడా వీరిపాత్ర ఉంది. కాబట్టి వీరందరికీ కూడా శిక్షణనిచ్చి, వారి స్కిల్స్‌ను అభివృద్ధి చేయడం కోసం శిక్షణ, పరీక్ష, ధృవపత్రం అనే విధానం ఏదైనా ప్రవేశపెట్టినట్లయితే పేదప్రజలకు, సమాజానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ అంశాన్ని పరిశీలించవలసిందిగా తమరిద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, తమరి అనుమతితో ఒక్కనిమిషం మాట్లాడతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి వారికి డాక్టరేట్ వచ్చినందుకు ఈ సభ వారికి అభినందనలు తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

MR. CHAIRMAN: Yes, Doctorate for our Chief Minister from Chicago University is really appreciable. Because, that is the most esteemed University in the World.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇంకా దానిని యాక్సప్ట్ చేయలేదు.

SRI C.RAMACHANDRAIAH (Assembly Constituency) : Sir, Hon'ble Chief Minister's eminence has been recognized.

మిస్టర్ ఛైర్మన్: డాక్టరేట్, ఎడ్యుకేషన్ మొదలైన వాటికి అంతం అనేది లేదు. వాటిని ఒకసారి సంపాదించుకుంటే అవి జీవితాంతం స్థిరంగా ఉండిపోతాయి. Recently, I have got LL.D.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీకు అభినందనలు.

మిస్టర్ ఛైర్మన్: మిమ్మల్ని చూసి నేను స్ఫూర్తినొంది నాకు కూడా చెప్పాలని అనిపించింది. నేను రామచంద్రయ్య గారికి కూడా ఇంకా ఆ విషయం చెప్పలేదు. నాకు ఇంతకుముందే అది వచ్చినా ఆ విషయాన్ని చెప్పడానికి సందర్భం రాలేదు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, తమరికి ముందుగా నా అభినందనలు. తమరికి ఎల్.ఎల్.డి. రావడం అనేది అత్యంత గౌరవప్రదమైనటువంటిది. ఆ గౌరవం మీకే కాకుండా మీరు మా ఛైర్మన్‌గా ఉన్నటువంటి సందర్భంగా సభ్యులుగా ఆ గౌరవం మాకందరికీ కూడా దక్కినట్లుగా మేమంతా ఫీలవుతున్నాము.

అలాగే, ఏ ఇతర దేశాలకు సంబంధించినటువంటి రాజకీయ నాయకులకు ఇవ్వకుండా మొట్టమొదటసారిగా మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆ విదేశీ

విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ఇచ్చినందుకు వారు దయచేసి ఆ సత్కారాన్ని తప్పనిసరిగా ఆమోదించాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక విదేశీ విశ్వవిద్యాలయం ప్రప్రథమంగా ఒక డాక్టరేట్ ఇవ్వడమనేది వారి ఒక్కరికే సంబంధించినటువంటి వ్యక్తిగతమైన విషయంగా కాకుండా ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు ఒక ప్రత్యేకతగా గుర్తించి వారిని అభినందిస్తూ, దానిని ఆమోదించాలని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: That is the wish of the House.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, మీ ఇద్దరికీ ఈ గౌరవం కలిగినటువంటి సందర్భంగా నేను ఈ స్పెషల్ మెన్షన్‌ను తమరిద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తున్నాను. మన రాష్ట్ర ఉద్యోగులకు సంబంధించి రిటైర్‌మెంట్ తర్వాత వచ్చే గ్రాట్యుటీ విషయంలో రూ.12 లక్షల సీలింగ్‌ను పే రివిజన్ కమిషన్ రాష్ట్రప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది. అదే రికమెండేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం రూ.12లక్షలుగా ఆమోదించడం జరిగింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణలో కూడా ప్రభుత్వం అదే పరిస్థితుల్లో సమానమైనటువంటి వేతన సవరణలను కూడా ఆమోదించి ఈ గ్రాట్యుటీకి సంబంధించినటువంటి అంశంలో రూ.10లక్షలకే పరిమితం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రాట్యుటి మొత్తాన్ని రూ.12లక్షలకు పెంచుతూ తగిన ఉత్తర్వులు జారీచేయవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: రూ.12లక్షలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చేశాము, అయిపోయింది.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, ఇంకా దానిపై జి.ఓ. రాలేదు, ఉద్యోగులు పదవీవిరమణ పొందుతున్నారు. That is not being implemented.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, తమరు ఎల్.ఎల్.డి. పట్టా పొందినందుకు ముందుగా తమరికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే, గౌరవ ముఖ్యమంత్రిగారు పరిశోధక విద్యార్థిగా ఉండి రాజకీయాలలోకి ప్రవేశించారు. నేడు చికాగో విశ్వవిద్యాలయం వారి ప్రతిభను ప్రత్యేకంగా గుర్తించి డాక్టరేట్‌ను ప్రధానం చేయడమంటే అది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మనందరికీ గౌరవప్రదమైన విషయం. వారిని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను.

స్పెషల్ మెన్షన్ విషయానికి వస్తే, తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి 10 సంవత్సరాల క్రితం 16 వేల పోస్టులుండేవి. నేడు వాటిలో దాదాపుగా 6 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆనాడు సగటున 30 వేల మంది భక్తులు తిరుమలకు వచ్చేవారు. నేడు లక్షమంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. నిరుద్యోగం చాలా పెరిగింది. రాష్ట్రప్రభుత్వానికి ఇంకా రెవెన్యూ సరిగా లేదు. తిరుమల తిరుపతి దేవస్థానం సొమ్ము అత్యధికంగా బ్యాంకుల్లో దాగివుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు. శ్రీవారి పాదాల

చెంతనే వారి ఊరు కూడా ఉంది. ఈసారి ఖచ్చితంగా ఆ ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీచేయడానికి రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకోవాలని తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నారాచంద్రబాబు నాయుడు: శ్రీ వేంకటేశ్వరస్వామి చాలా శక్తివంతమైన దేవుడు. ఆయన ఆస్తులను, ఆయన ప్రతిష్టను కూడా మనమంతా కాపాడాలి.

ఉ 11.40

MR. CHAIRMAN: Now, I will take up item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**(4) PAPERS LAID ON THE TABLE**:

A copy of the Notification issued in G.O.Ms.No.68, Agriculture and Co-operation (AM-II) Department, dated 8th December, 2015, as required under Section 33(5) of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

Now, I will take up item No.III, statement on Call Money will be made by the Deputy Chief Minister.

**(5)వడ్డీ వ్యాపారం (కాల్‌మనీ)పై గౌరవ ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్.చినరాజప్ప ప్రకటన :**

డిసెంబర్ 10, 2015న విజయవాడకు చెందిన ఒక మహిళ విజయవాడ పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తూ యలమంచిలి శ్రీరామమూర్తి అలియాస్ రాము అనే వ్యక్తి తనకు రూ.10 లక్షలు అప్పు ఇస్తారనే వాగ్దానం చేసి మిగిలిన వారితో కలిసి తనపై లైంగిక వేధింపులకు గురి చేశారని, ప్రామిసరీనోట్లు, చెక్కులు, స్టాంపు పేపర్లు రాయించుకున్నాడని ఫిర్యాదు చేసింది. అంతేకాక, అతను తనపై అత్యాచారం చేశాడని మరియు తన సహచరుల లైంగిక వాంఛలు కూడా తీర్చాలని ఒత్తిడి చేశాడని ఆవిడ తన ఫిర్యాదులో పేర్కొంది.

ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదును మాచవరం పోలీస్ స్టేషన్‌వారు డిసెంబర్ 11, 2015న క్రైమ్ నెం.694/2015 కింద రిజిస్టర్ చేసి ఐపీసీ సెక్షన్ 420, 376, 354 (ఎ) (1)(2), 384, 509, 506 రెడ్‌విత్ 34 రెడ్‌విత్ 120(బి) ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదుని దర్యాప్తు చేసిన పోలీసుశాఖ ఈ క్రింది వారిని నిందితులుగా పేర్కొంది.

1) యలమంచిలి శ్రీరామమూర్తి అలియాస్ రాము (ఎ-1) (13-12-2015న అరెస్టు చేయబడ్డారు) ఇతను ఈ కేసులో ప్రధాన నిందితుడు మరియు నిర్వాహకుడు. గతంలో మరొక నేరంలో కూడా ఈయన ముద్దాయి.
2) పోలురౌతు భవాని శంకర్ (ఎ-2) (17-12-2015న అరెస్టు చేయబడ్డారు)
3) చెన్నుపాటి శ్రీను (ఎ-3) (మాజీ శాసనసభ్యులు, శ్రీ వంగవీటి రాధాకృష్ణ మేనమామ)
4) సత్యానందం, డిఈ, ఏపీ ట్రాన్స్‌కో
5) వెనిగళ్ల శ్రీకాంత్ (ఎ-1కు వ్యాపార భాగస్వామి)

6) పెండ్యాల శ్రీకాంత్
7) దూడల రాజేష్ (13-12-2015న అరెస్టు చేశారు). ఇతను ఉద్రిక్త స్వభావి మరియు గతంలో పలు క్రిమినల్ కేసులలో ఈయన ముద్దాయి (విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలలో 9వ డివిజన్‌లో కాంగ్రెస్‌పార్టీ తరఫున పోటీ చేశారు).

డిసెంబర్ 11, 2015న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపి) మరియు విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌కు ఈ కేసులో కఠిన చర్యలు తీసుకోమని ఆదేశాలిచ్చాను.

వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురైన వ్యక్తులు, సంస్థలు స్వేచ్ఛగా పోలీసులకు పిర్యాదు చేయవచ్చునని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ మీడియా ద్వారా బహిరంగ ప్రకటన చేశారు. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాష్ట్రంలోని ప్రైవేట్ వడ్డీ వ్యాపారంపై దృష్టి సారించమని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇస్తూ, వేధింపులకు గురైనవారు నిర్భయంగా ఫిర్యాదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పోలీస్‌శాఖ ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగిస్తోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పోలీసు బృందాలు దాడులు నిర్వహించాయి.

అధిక వడ్డీలను వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై రాష్ట్రం మొత్తంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు మరియు సొంత సమాచారంతో పోలీసులు 227 కేసులను నమోదు చేయడం జరిగింది. ఇందులో 5 కేసులు అధిక వడ్డీతోపాటు లైంగిక వేధింపుల ఫిర్యాదులు ఉన్నాయి. అరెస్టు అయిన 188 మంది నిందితులలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన 65మంది, తెలుగుదేశంపార్టీకి చెందిన 20మంది, కాంగ్రెస్‌పార్టీకి చెందిన 12మంది, సీపీఐపార్టీకి చెందిన 6గురు, సీపీఎంపార్టీకి చెందిన 1వ్యక్తి, బీజేపీ పార్టీకి చెందిన 4మంది, లోక్‌సత్తాపార్టీకి చెందిన ఇద్దరు సానుభూతి పరులు ఉండగా, ఇతరులు 78మంది ఉన్నారు. (వివరాలు జత చేయబడ్డాయి)

ఈ విషయంపై ఇప్పటికే జ్యుడీషియల్ విచారణకు ఆదేశించామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. బాధితులు/ఫిర్యాదు దారులు ఎవరైనా జ్యుడీషియల్ కమీషన్ ముందు కానీ, పోలీస్ శాఖకు గానీ స్వేచ్ఛగా ఫిర్యాదు చేయవచ్చు. ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాష్ట్ర ప్రజలకు ఇది నేను చిత్తశుద్ధితో ఇచ్చే వాగ్దానం.

2010లో అప్పటి ప్రభుత్వం ఈ అంశంపై ఒక బిల్లును ప్రవేశపెట్టిందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. కానీ, ఆ బిల్లును చట్టంగా మార్చడంలో అప్పటి ప్రభుత్వం సరైన శ్రద్ధచూపలేదు. కేంద్ర ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధితో ప్రయత్నం చేయకపోవడం వల్ల ఆ చట్టం రాష్ట్రపతి తిరస్కరణకు గురైంది.

మళ్ళీ 2013లో వడ్డీ వ్యాపారస్తులు అధిక వడ్డీలకు ప్రజలను వేధింపులకు గురిచేయడంపై మీడియా వెలుగులోకి తెచ్చింది. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు, చిత్తశుద్ధి చూపలేదు, బాధ్యతగా వ్యవహరించలేదు.

ప్రస్తుతం మా ప్రభుత్వం ఈ రకమైన వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలను అణిచివేయాలన్న స్థిర నిశ్చయంతో ఉంది. అందుకోసం కఠినమైన చట్టాన్ని తెచ్చి అధిక వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి నిర్ణయించాము.

ఏ కేసులోనైనా అధిక వడ్డీతో పాటు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే నిందితులపై సవరించిన ఐపీసీ సెక్షన్ల ప్రకారం ('నిర్భయ చట్టం' గా పేరొందినది) కేసు నమోదు చేసి కఠిన చర్యలను తీసుకుంటాము.

ఆంధ్రప్రదేశ్‌లో అధిక వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడానికి ఈ అసెంబ్లీ సమావేశంలోనే కఠిన చర్యలను ప్రతిపాదిస్తూ చట్టాన్ని తీసుకొచ్చి దీనిని అణిచివేస్తాము. ఋణగ్రస్తుల ప్రయోజనాలను కాపాడడానికి నిందితులను కఠినంగా శిక్షించడానికి అన్ని రకాల చర్యలను తీసుకుంటాము.

నిర్భయ చట్టం కింద కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి విజయవాడలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి, ఒక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించి బాధితులకు సత్వర న్యాయం అందించేలా ఏర్పాట్లు చేస్తాము.

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నేను చేసే విజ్ఞప్తి ఏమనగా, ప్రస్తుత ప్రభుత్వం ఋణగ్రహీతల ప్రయోజనాలను కాపాడడానికి, నిందితులను కఠినంగా శిక్షించడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని గౌరవసభ సాక్షిగా హామీ ఇస్తున్నాను.

-----

SRI C. RAMACHANDRAIAH: Sir, this is a serious issue, which has rocked the entire State. కాబట్టి నేను ఈ పేర్ల విషయానికి పోదలచుకోలేదు. అయితే, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే, all these things are happening in the proposed State Capital. First of all, the State Capital should have some characteristic features. Good culture, free from all the problems, maintenance of Law & Order, good atmosphere conducive to attract investors. All these essentials are required. కానీ ఇది ఇప్పుడే మొదలైందని నేను చెప్పడంలేదు. చాలా కాలం నుంచి జరుగుతోంది. But, the forces who have been indulging in all these nefarious activities feeling emboldened. They are emboldened after Telugu Desam Party came into power. అందువల్ల ఉక్కు చేతులతో మీరు దీనిని డీల్ చేయాల్సిన అవసరముంది. ఇది రాత్రికి రాత్రే జరిగిన సంఘటన కాదు. ముందునుంచీ ఉన్నదే. The Government should not only do, it should appear to be doing. మీరు చేయడమనే కాదు. మీరు చేసినట్లు ప్రజల్లో నమ్మకం కల్పించాలి. కానీ ఈ సంఘటనలో ఏ పార్టీవాళ్ళున్నా పతీవ్రతలు ఎక్కడా లేరుసార్. రాయలసీమలో సాధారణంగా వాడతారు కాబట్టి ఈ మాట నాకు నానుడిగా వచ్చేసింది. అన్ని పార్టీలలో తప్పులు చేసేవాళ్ళున్నారు.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: మహిళలకు సంబంధించి మీరలా మాట్లాడకండి.

శ్రీ సి.రామచంద్రయ్య: లేదమ్మా, నేను మగవాళ్ళకు కూడా ఈ మాట చెప్తాను.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: మీరు మగవాళ్ళకు చెప్తే చెప్పుకోవచ్చుకానీ, సభలో ఇలా మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

SRI C. RAMACHANDRAIAH: I did't mean bad. In our region, we will attribute even to gents.

SMT. KAVALI PRATTIBHA BHARATHI: I am not able to understand.

SRI C. RAMACHANDRAIAH: I have not done any bad thing. It is a routine word.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: కానీ మమ్మల్ని చాలా హర్ట్ చేస్తున్నారు. I am sorry to say.

శ్రీ సి.రామచంద్రయ్య: మా ప్రాంతంలో ఇప్పటికి కూడా ఆ మాట వాడుతుంటారు.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: మళ్ళీ అదే చెప్తున్నారు. మీ ప్రాంతంలో మాట్లాడితే మాట్లాడచ్చు. కానీ ఇక్కడ వాడకూడదు.

శ్రీ సి.రామచంద్రయ్య: మా ప్రాంతంలో వాడే భాషను నేను మార్చలేను.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: చాలా మర్యాదగా మీకు చెప్తున్నాను. కానీ అది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ ఛైర్మన్: పవిత్రులని చెప్పండి సార్. సబ్‌స్టిట్యూట్ ఆఫ్ ది వర్డ్ ఈజ్ పవిత్రులు. ఎక్కడా పవిత్రులు లేరని చెప్పండి.

SRI C. RAMACHANDRAIAH: Thanks for your rectification Sir.

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: ప్రతిసారీ ఇదే అంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్: అది కరెక్టేనమ్మా. ఒక సెక్షన్‌కు కొంత ఇబ్బంది ఉంటుంది.

శ్రీ సి.రామచంద్రయ్య: నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే ఈ సంఘటనలో ఎవరినో వేలెత్తి చూపేదానికన్నా, there is a greater responsibility cast on the Government, especially it is being the Capital of the State. ఇప్పుడు మీరు ఆ పార్టీలో ఇంతమంది, ఈ పార్టీలో ఇంతమంది అని నెంబర్ పెంచి, తగ్గించి ఇచ్చినందువల్ల ఏమీ ప్రయోజనం లేదు. To settle the issues these platforms are being used. గ్రామాలలో చిన్న చిన్న రైతులకు అప్పులిచ్చినటువంటి మోతుబరి

రైతులమీద కూడా దాడులు చేశారు. ఇప్పుడు ధర్మవడ్డీకి ఇచ్చేవాళ్ళు కూడా మీకు అప్పులిచ్చి మా ఇళ్ళమీద దాడులు చేయించుకోవాలా అని అప్పులివ్వడానికి వెనక్కు తగ్గుతున్నారు. గ్రామాలలో రూపాయి, రూపాయిన్నర వడ్డీకి అప్పులిచ్చే మోతుబరి రైతులున్నారు. అయితే మనకున్నటువంటి చట్టాలలో ఎక్కువ వడ్డీ విధించకూడదని బ్రిటీషువారి హయాములో వచ్చినటువంటి చట్టం ఒకటుంది. దీనిని అమలుచేయడంలో మనం విఫలమైనందున వీళ్ళందరూ విర్రవీగుతున్నారు. అప్పులివ్వడం ఆడవాళ్ళని మానభంగాలు చేయడం నేనెప్పుడూ వినలేదు. దీనిని మీడియానే ముందు బయటపెట్టింది. తరువాత కమీషనర్ ఆఫ్ పోలీసు ఇందులో పెద్ద తలకాయలున్నాయన్నారు. కమీషనర్‌గారు సెలవులో వెళ్ళడం, మళ్ళీ రావడమనేదానికి వేరే అర్థాలు తీసుకునే ప్రమాదముంది. ఇటువంటి కార్యక్రమాలు చేసే బలగాలు అన్ని పార్టీలలోనూ ఉన్నాయి. మనం టికెట్లు ఇచ్చేది కూడా డబ్బులు, కండబలం చూసి ఇస్తున్నాము కానీ, అతను ఏ విధంగా సంపాదించాడని కానీ, క్యారెక్టర్‌కానీ చూడడంలేదు. వాడికి కాంటెంపరరీ పాలిటిక్స్‌లో ఆ రిక్విజిట్ క్వాలిఫికేషన్ ఉందా, లేదా అని చూసి వాడికి టికెట్టు ఇస్తున్నాము. అలా టికెట్ పొందినవారు ఎన్నికలలో ఇరవై, ముప్పై కోట్ల రూపాయల ఖర్చుపెట్టి మళ్ళీ ఇదే పద్ధతుల్లో సంపాదిస్తున్నారు. రాజకీయ వ్యవస్థ అలా అయిపోయింది. కాబట్టి పెద్దలు మీరు దీనిని ప్రక్షాళన చేసే ప్రయత్నాలు చేస్తే తప్ప ఇది unbridled గా వెళ్ళిపోయే ప్రమాదముంది. అందువల్ల its being a Capital the Government has to take extra efforts. ఈ మధ్య ఎన్నో వింటున్నాము. నూనె కల్తీ ఇలా అన్నీ కల్తీగానే వినిపిస్తోంది. ఇది రాత్రికి రాత్రే తయారైన యాక్టివిటీ కాదు. ముందునుంచే ఉంటుంది.

ఉ.11.50 &12.00

కల్తీ లేనిది ఏదీ లేదు. అందువల్ల నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అంశము. రాష్ట్రరాజధానిలో ఉండే వాతావరణం మొత్తం రాష్ట్రం మీద ప్రభావం చూపుతుంది. ఇంటర్‌నేషనల్ బాడీస్ కూడా దీనినే కన్సిడర్ చేస్తాయి. రాజధానిలో ఎప్పుడూ ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే పెట్టుబడులు కూడా వెనక్కి వెళతాయి. ఇది మన రాష్ట్రానికి కూడా మంచిది కాదు. కడప జిల్లాలో కూడా 14 రెయిడ్స్ జరిగాయి. కడపలో రైతాంగం ఇబ్బందులలో ఉంది. రుణమాఫీ జరుగుతుందనే నమ్మకంతో చాలా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా రాయలసీమలో కె.సి కెనాల్‌లో నీళ్లు లేక పంటలు ఎండిపోయాయి. క్రెడిట్ అవైలబులిటీ ఉండే విధంగా ensure చేయండి. అది ఏ విధంగా చేస్తారో creating confidence among the conventional money lenders in the villages or by institutional funding. మీరు ఎలా చేస్తారో చేయండి. But, existing laws are sufficient. ఎక్కువ వడ్డీ వసూలు చేయకుండా చర్యలు తీసుకోండి. లేకుంటే you come to the legislature and make an effective enactment and we are prepared to support. అది మంచిది కూడా. If you feel that the existing laws are insufficient to control this. కానీ ఏదైనా సార్, విజయవాడ అనేది it is going to be a Capital of this State. It should have very good characteristics. So, that the Foreign and Indian

investors should get convinced. అక్కడ ఇటువంటివన్నీ జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. ధన్యవాదాలు.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, కాల్‌మనీకి సంబంధించిన వ్యవహారాన్ని ఈ సమాజంలో ఉన్న ఒక symptom గా గుర్తించాలి. దీనిని నివారించేందుకు తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యల మీద ఆలోచించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందనే ఆలోచన చేసినప్పుడు బ్లాక్‌మనీ, అక్రమార్జన ద్వారా సంపాదించిన డబ్బుని సక్రమంగా పెట్టుబడులు పెట్టడానికి వీలులేని పరిస్థితులలో జూదంలో, పేకాట క్లబ్బుల్లో, లేదంటే వ్యభిచార గృహాలు నడిపేదానిలోనో, లేదా అత్యధిక వడ్డీకి ఇచ్చే అన్ అకౌంటెడ్ మనీగా ట్యాక్స్‌లు కట్టేందుకు అవసరం లేని మనీగా ఉండే పద్ధతులలో ఈ బ్లాక్ మనీ యొక్క వికృత స్వరూపం దాటుకుంటూ వెళ్లి సెక్స్ కుంభకోణాల దాకా పరిణమిస్తున్నటువంటి ఈ symptoms ని మూలాల లోతుల్లోకి వెళ్లి పరిశీలన చేసి, నిరోధించేందుకు తీసుకునే చర్యలు ప్రభుత్వం వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మాకు ఇచ్చిన ఈ వివరాలలో లేకపోవడం దురదృష్టకరం.

రెండవ విషయం నేను మనవి చేసేదేమంటే అది అక్రమమా, సక్రమమా, ఎక్కువ వడ్డీనా లేక తక్కువ వడ్డీనా అనేది ఒక అంశం అయితే, with all this inconsistencies and exploitation ఈ మనీ మైక్రో లెవల్‌లో క్రిందిస్థాయిలో మార్జినల్ సెక్షన్ పీపుల్‌లో, చిరు వ్యాపారులలో అప్పటికప్పుడు instant మనీ తీసుకుని సాయంత్రానికో, వారానికో, నెలకో అధిక వడ్డీ అయినా చెల్లిస్తూ, మన వ్యవస్థ నడుస్తున్న పరిస్థితిని మనం గుర్తించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పుడు పెద్దలు శ్రీ రామచంద్రయ్య గారు చెప్పినట్లుగా న్యాయమైన వడ్డీలకు ఇవ్వాలన్నా ప్రామిసరీ నోటు రాయించుకుని ఇవ్వాలన్నా, లేదా నోటి మాటగా ఇవ్వాలన్నా ఆ ఇచ్చే మెకానిజం ఏదైతే ఉన్నదో అది standstill కు వచ్చిన పరిస్థితులలో ఈ యొక్క సామాజిక సర్క్యులేషన్ ఏదైతే క్రింది స్థాయిలో ఉన్నదో అది ఆగిపోయినందు వలన దానివలన వచ్చే ఎఫెక్ట్స్ సమాజంలో మరింత భయంకరంగా ఉండే ప్రమాదం ఉన్నది. అప్పులు తీసుకుని చెల్లించలేని వారు ఏవిధంగా బాధపడతారో అదే విధంగా ఏదో నాలుగు డబ్బులు సంపాదించుకుని ధర్మంగా వడ్డీకి ఇచ్చి ఆ డబ్బులు ఎగ్గొడితే ఇచ్చిన వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే కేటగిరీ కూడా ఉంది. మొత్తం ఈ 200 కేసులు ఇది కేవలం tip of the ice berg. 99శాతం ఇంకా వెలుగులోకి రావాల్సినవి, చెప్పుకోవడానికి వీలులేనివి, చెప్పినందువల్ల ప్రయోజనం ఏముందిలే అని అణిగిమణిగి ఉన్న పరిస్థితి కూడా ఉంది. అందుకనే దీనిని symptom గానే భావించాలి కానీ, మొత్తం పరిశోధించాము అనుకోవడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

దీనికి ప్రత్యామ్నాయంగా కేంద్రప్రభుత్వం "జన్‌ధన్ యోజన " అని ప్రవేశపెట్టింది. కానీ అది దీనికి ఉపయోగపడదు. "ముద్ర" అని చిన్న వ్యాపారులకు రూ.5లక్షల వరకూ లోను ఇస్తామని ఒక స్కీమ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అది ఆచరణలో నిర్వీర్యంగా ఉండి, ప్రచారానికి ఉపయోగపడే ఒక వ్యవహారంగా ఉంది. నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే ఈ రెండు స్కీములకు నిబంధనలలో తగిన మార్పులు తీసుకువచ్చి, ఎక్కువ ఫండ్స్‌ని దానిలో కేటాయించి అమలు చేసే యంత్రాంగాన్ని institutional financial mechanism ద్వారా ఈ కాల్‌మనీ, మీటర్ మనీ రకరకాల పేర్లు ఉన్నాయి, వీటిని substitute

చేయగలిగిన మెకానిజంను రాష్ట్రప్రభుత్వం వర్కౌట్ చేయగలిగితే దానికి ప్రతిపాదనలు పెడితే లేదా నిపుణులతో చర్చిస్తే ఉపయోగం ఉంటుందని మనవి చేస్తున్నాను.

మరో విషయాన్ని నేను మనవి చేయదలచుకున్నాను. దురదృష్ట వశాత్తు దీనిని పొలిటికల్ కోణం నుండి పరిశీలించి అపవిత్రులు అయినవాళ్లు మావాళ్లే కాదు, అంతటా ఉన్నారు కాబట్టి దీనిని జనరలైజ్ చేస్తున్నారు. జనరలైజ్ చేసే దిశగా గౌరవ ఉపముఖ్యమంత్రిగారు ఈ స్టేట్‌మెంట్‌ని ఇవ్వడం జరిగింది. రాజకీయ పార్టీల్లో దొంగలు ఎంతమంది ఉన్నారు, జైల్లో ఎంతమంది ఉన్నారు, లేదంటే బయటపడినవాళ్లు ఎంతమంది ఉన్నారు, వాళ్లు ఏ రాజకీయపార్టీకి సంబంధించినవాళ్లు అనేటటువంటిది వివరించాల్సిన అవసరం ఏమాత్రం లేకపోయినా ప్రకటించడం, ఈ పార్టీకి చెందిన సభ్యుడు, ఈ పార్టీకి చెందిన నాయకుడు అని ప్రకటించడం సబ్జెక్టును పొలిటికలైజ్ చేసి, దానిని న్యూట్రలైజ్ చేసే క్రమంలో భాగంగానే పరిగణించాలి. మాకు సంబంధించినంత వరకూ మీరు ఆరు పేర్లు ఇచ్చారు, మేము వెంటనే విచారణ చేయడం జరిగింది, దీనిలో నలుగురి పేర్లు ఇదేరకమైన పేర్లు మా పార్టీలో ఉన్న వేరే అడ్రసులో ఉన్న వాళ్లకు ఉన్న నేపథ్యంలో వీళ్లు మా పార్టీకి సంబంధం లేనివారిని పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఒక ఇద్దరికి సంబంధించి వారు వడ్డీవ్యాపారం చేయడం లేదు, మేము చిట్టీలు నడుపుతాము కానీ వడ్డీ వ్యాపారం లేదని వారు చెప్పడం జరిగింది. కాబట్టి పొలిటికల్ లైన్‌లో ఎవరు ఏమిటనే విషయం తీసుకుపోవడం ఏదైతే ఉన్నదో ఇది పూర్తిగా ప్రభుత్వం చేయాల్సిన పని కాదు.

ప్రభుత్వానికి నేను ఒక్కటే మనవి చేయదలచుకున్నాను. ఎవరు ఎక్కడ ధర్నా చేస్తున్నారు, ఎవరు ఎక్కడ డిమాండ్ చేస్తున్నారు, ఎవరు నిరాహార దీక్ష చేయబోతున్నారు ఏ సెక్షన్స్ ఏం చేయబోతున్నాయి, ముఖ్యమంత్రిగారు మినిస్టర్‌లు, ఎమ్.ఎల్.ఏల పెర్‌ఫార్మెన్స్ ఏమిటనేది కూడా సర్వే చేయిస్తున్న బ్యాగ్రౌండ్‌లో ఇన్ని రోజులుగా నడుస్తున్న ఈ సెక్స్ రాకెట్ గురించి గాని, అధిక వడ్డీల గురించి గాని, అన్యాయంగా, అక్రమంగా, దౌర్జన్యంగా, జరుగుతున్న వ్యాపారాన్ని గురించి గాని, ప్రభుత్వానికి తెలియదా? అని అడుగుతున్నాను. తెలిసి కూడా మీరు కళ్లు మూసుకుని, పరోక్షంగా దానికి సహకరించారా? సహకరిస్తే దానికి సంబంధించి ప్రభుత్వం ఏ విధమైన క్రమశిక్షణ పాటించబోతోందో చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

అలాగే మనకున్న గూఢాచారి వ్యవస్థకు తెలిసినప్పుడు ఇన్నిరోజుల నుండి నడుస్తున్నప్పుడు నేరం చేసినవాడే కాదు, నేరాన్ని నిరోధించాల్సిన బాధ్యత కలిగిన యంత్రాంగం నిర్లిప్తంగా చూసి, చూడనట్లుగా భాగస్వామ్యం వహించి దానిని కొనసాగించాలనుకున్న వారి మీద, బాధ్యులైన వారి మీద ఏం చర్యలు తీసుకున్నారో ఈ స్టేట్‌మెంట్‌లో హోం మంత్రిగారు ఇచ్చి ఉన్నట్లయితే వారియొక్క చిత్తశుద్ధికి నిదర్శనంగా ఉండేది. ప్రభుత్వం అంతా సక్రమంగా ఉన్నట్లు, మిగతాదంతా చెడిపోయినట్లు, ప్రభుత్వం ఇప్పుడు కాపాడడానికి బయలుదేరినట్లు ఒక పిక్చర్ ఇచ్చి దానిని మరో వైపుకు త్రిప్పే కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. నేను కోరేదేమంటే ప్రభుత్వం తరఫు నుండి ఈ విషయాలు జరగకుండా ఏ చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ప్రజలకు సౌకర్యం కల్పించే ఈ మనీ సర్క్యులేషన్‌ను ఏవిధంగా నిర్వహిస్తారు? మీరు డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ

చేసి, మరలా డ్వాక్రా సంఘాలకు డబ్బులు ఇస్తే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. కాబట్టి నేను కోరేదేమంటే ఆత్మ పరిశీలన, చిత్తశుద్ధి లేనటువంటి రాజకీయపరమైన అప్రోచ్ వలన మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంది. దీనికి ప్రభుత్వం తప్పనిసరిగా ఉచితమైన చర్యలు అందరితో సంప్రదించి కలెక్టివ్‌గా తీసుకోవాలని ఒకపార్టీ వైపుగానో, ప్రభుత్వం మీద నింద వేయడానికో కాకుండా, మన సమాజం, మన రాజధాని, మన రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పుడు ఇటువంటి చెండాలపు ఆరోపణలు, దానిమీద ప్రత్యారోపణలు, చర్చలు చాలా ప్రమాదకరమైన దిశగా పోయే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం దయచేసి కాంప్రహెన్సివ్‌గా దీర్ఘకాలికమైన చర్యలు, తక్షణం తీసుకోవాల్సిన చర్యలు ప్రతిపాదించి స్ట్రెంగ్తెన్ చేయాలని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీమతి కిమిడి మృణాళిని : అధ్యక్షా, డ్వాక్రా సంఘాల గురించి ప్రస్తావన వచ్చింది కాబట్టి నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఒక పత్రిక కథనం ప్రకారంగా " ఒక్క విజయవాడ నగరంలో రోజుకు 30కోట్ల రూపాయలు దుర్మార్గమైన 10 రూపాయల నుండి 20 రూపాయలు వడ్డీకి చెలామణి అవుతోందని, అది నెలకు వెయ్యి కోట్ల రూపాయలు కావచ్చని, నెలకు 20కోట్ల రూపాయలు చాలా అధికమైన వడ్డీల రూపంలో కొంతమంది చేతులలోకి చేరుతోంది" అనేది ఇందులో ఉంది. రెండవది అసలు ఈ వ్యవహారం మొత్తం నడవడానికి ఒక దుర్మార్గమైన బౌన్సర్లు అనే యంత్రాంగం ఏర్పాటు అయ్యింది. నేను ఈ పేరు ఇప్పటివరకూ వినలేదు. బౌన్సర్లు అంటే క్రికెట్ ఆటలో విన్నాము కానీ, బౌన్సర్లు అంటే రౌడీలు, అంగరక్షకులు. వీళ్లు ఉండి డబ్బులు కట్టాల్సిన వాళ్లను పట్టుకురావడం, దబాయించడం లాంటివి చేస్తుంటారని విన్నాము. కాబట్టి దీనిచుట్టూ ఒక పెద్ద యంత్రాంగం ఏర్పడిపోయింది. ఇవన్నీ ఒక ఎత్తుఅయితే మహిళలను వశపరచుకునే ప్రయత్నం చేస్తున్నారనేది తీవ్రమైన అంశం. విజయవాడకు గతంలో ఒక చెడ్డపేరు ఉండేది. అది కాలక్రమంలో పోయింది. ఇప్పుడు విజయవాడకు మరొకరకమైన చెడ్డపేరు వస్తే రాబోయే కాలంలో చాలా నష్టం. అక్కడ రాష్ట్ర రాజధాని రాబోతుంది. ప్రత్యేకించి విజయవాడను ఒక ప్రశాంతమైన నగరంగా, ఎవరైనా అక్కడ నిశ్చింతగా బ్రతకగలిగే ఒక నగరంగా ప్రభుత్వం ప్రత్యేకమైన చర్య తీసుకుని, ఆ పరిస్థితిని అక్కడ తీసుకురావాలని నేను కోరుతున్నాను. సమస్య వచ్చినప్పుడే స్పందించడం, అప్పుడే అది ప్రారంభమైనట్లు, అప్పుడే అక్కడ పుట్టినట్లు అందరం పిల్లి పాలు తాగుతూ నన్ను ఎవ్వరూ చూడడం లేదని అనుకున్నట్లు ఉంటే కుదిరే వ్యవహారం కాదు ఇది. ప్రజలు ఎవ్వరూ కూడా ఇందులో రాజకీయాలు లేకుండా, రాజకీయ పార్టీల అండదండలు లేకుండా, బలమైన రాజకీయనాయకుల యొక్క అండదండలు లేకుండా, ఇవి జరుగుతున్నాయని నమ్మేంత అమాయకంగా లేరు. చిన్న విషయానికి కూడా పోలీసులు పట్టుకుపోతే ఒక రాజకీయ నాయకుడు వచ్చి జోక్యం చేసుకుని విడిపించే పరిస్థితులలో ఇంతపెద్ద రాకెట్ రాజకీయ ప్రమేయం లేకుండా ఎక్కడ జరుగుతుంది ? అందువల్ల రాజకీయ నాయకుల లిస్ట్ ఇచ్చారు, నాకు దానిమీద నమ్మకం లేదు, ఆసక్తి కూడా లేదు. అయినా బయట ఉన్న రాజకీయ బలాబలాల పొందికతో చూస్తే, ఆ లిస్ట్‌లో ఉన్నటువంటి బలాబలాలు అంతగా సరిపోవడం లేదేమోనని అనిపిస్తోంది. 78మంది ఇండిపెండెంట్‌లు ఉన్నారు. మిగతా

పార్టీల పేర్లు ఉన్నాయి గాని వాటిమీద నాకు నమ్మకం లేదు. ఆ కోణం నుండి చూడాల్సిన అవసరం లేదు. ఎవరో పెద్దవారు ఉంటారు, ఎక్కడో ఒక తాళం ఉంటుంది, దానిని పట్టుకుని గట్టిగా తొక్కివేసినట్లయితే ఈ కథ కంచికి చేరుతుందని కోరుతూ, రాజకీయపార్టీలు అన్నీ కూడా ప్రజలకు ఒక భరోసా ఇవ్వండి. మీరు ధైర్యంగా బయటకు రండి, ఉన్న వాస్తవాలు ఉన్నట్లుగా చెప్పండి మీకు ఏం జరగదు, మేము అండగా ఉన్నామనే ఒక నమ్మకాన్ని ఇక్కడున్న రాజకీయ వ్యవస్థ సాధారణ జనాలకు, మహిళలకు ఇవ్వగలిగితే అప్పుడు తాతల కాలంనాటి కథలన్నీ ప్రజలు త్రవ్వుకుని వస్తారు. ఆ రకమైన భరోసా ఇవ్వడానికి మనం సిద్ధంగా ఉన్నామనేది కూడా మాట్లాడుతూ, ఏమైనా ప్రభుత్వం ఇప్పటికే మేము కఠినమైన నిర్ణయాలు చేశాము, ముందుకు వెళుతున్నామని చెబుతున్నారు. ఎంత కఠినంగా వ్యవహరిస్తారు, ఎవరి మీద కఠినంగా వ్యవహరిస్తారు, దీని ఫలితాలు ఎంతవరకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయనేది కాలమే నిర్ణయించాలి.

ఏదిఏమైనా ఒక సభ్య సమాజంలో నిన్ననే మనం అంబేద్కర్ గారి గురించి మాట్లాడుకున్నాము. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుకున్నాము. సమానత్వం గురించి మాట్లాడుకున్నాము. ఇంత దుర్మార్గమైన, బాధాకరమైన పరిస్థితి ఉన్నప్పుడు ఇది నాగరిక సమాజం అని చెప్పుకోవడానికి మనకు ఏం హక్కు ఉంది? ఆ రూపంలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని, విజయవాడను ప్రశాంతంగా ప్రజాస్వామికంగా ఉండే మోడల్ సిటీగా మార్చమని నేను కోరుతున్నాను. నాకు చాలా బాధాకరమైన విషయం ఏమంటే అమ్మాయిల చదువు కోసం అప్పులు చేస్తున్నారు. ఒకావిడ మాట్లాడుతూ మా అమ్మాయి చదువు కోసం 2లక్షల రూపాయలు అప్పు చేశాను, తిరిగి 4లక్షల రూపాయలు కట్టాను, అయినా సాధ్యం కాలేదు, నా మీద ఒత్తిడి తెచ్చారు, ఆఖరుకు మా అమ్మాయిని పంపించమని ఒత్తిడి చేశారని పత్రికలలో కథనం వచ్చినప్పుడు నేనయితే చాలా సీరియస్‌గా బాధపడ్డాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీడియాకు కూడా ఒక బాధ్యత ఉండాలి. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం కరెక్ట్ కాదు. ఇప్పుడు ఇందులో మీరు చూస్తే ఒకే ఫిర్యాదు వచ్చింది. కానీ మీడియా కూడా రకరకాలుగా వారికి తోచిన విధంగా రాసి, ప్రజలను మభ్యపెట్టే పరిస్థితికి వచ్చారు. ఇది కూడా ఒక బాధ్యత కలిగిన సభ. మీరు ఒక మాట చెప్పారు, కనీసం వారు ఒక్క ఆధారమైనా ఇవ్వాలి కదా, ఇవ్వకపోతే వారిని ఏం చేయాలి? అంటే ఏదో జరిగిపోతుంది, లేదా ఏదో జరిగిపోయింది అనే విధంగా మనం కూడా మాట్లాడడం కాని, వారు రాయడం కాని చాలా తప్పు. సాక్ష్యాలు ఉంటే ఒక మాట చెప్పాను, నిర్భయ చట్టం అమలు చేస్తాం. స్పెషల్ కోర్టు పెడతాము, ఏ సమాచారం అయితే ఉందో దానిని ఆధారంగా చేసుకుని, కఠినంగా శిక్షిస్తామని చాలా స్పష్టంగా చెప్పాము. మీరు చెప్పిన విషయం చూడండి, టీవీలలో వారు ఎంత బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించారో, స్వేచ్ఛ అనేది బాధ్యతతో కూడినదిగా ఉండాలి. స్వేచ్ఛ అనేది ఇష్టానుసారంగా ముసుగులు వేయడం, టీ.వీలలో ఒక వార్త చెప్పడం, అంటే దానికి ఇంక ఆధారాలు కూడా అవసరం లేదా? ఈ సభ్యసమాజం ఎక్కడికి పోతోంది? ఇప్పుడు నేను ఏం చేయాలి, వాళ్లకు నోటీసులు ఇచ్చి పిలిపించాలి. నోటీసులు ఇచ్చి పిలిపిస్తే వాళ్లు ప్రూవ్ చేయాలి. లేకపోతే డెఫమేషన్ కేసు వేయాలి. లేదా వారిని ప్రాసిక్యూట్ చేయాలి.

ఇప్పుడు రామచంద్రయ్యగారు, చంద్రశేఖర్ రావు గారు ఒక మాట మాట్లాడారు. చాలా సంతోషం. అమరావతి రాజధాని, ప్రస్తుతం విజయవాడలో పని చేస్తున్నాము, అక్కడ ఏ చిన్న విషయం జరిగినా గతంలో కంటే ఇప్పుడు రాజధాని కాబట్టి హైలెట్ అవుతోంది. హైలెట్ అయినప్పుడు మనం కూడా అదే విధంగా పోవాలి, మీరు కూడా ఒక మాట అన్నారు. నేను గతంలో కూడా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవ్వరు చెప్పినా నేను వినేవాడిని కాదు. ఆ రోజు హైదరాబాదులో మత ఘర్షణలు ఉండేవి. వాటిని కంట్రోల్ చేశాము. రాయలసీమలో ఫ్యాక్షన్ పాలిటిక్స్ ఉండేవి, వాటిని కూడా కంట్రోల్ చేశాము. తీవ్రవాద సమస్యలు ఉండేవి, వాటిని కూడా కంట్రోల్ చేశాము. నా మీద ఎటాక్ చేసిన వాళ్ల మీద ఏ మాత్రం కోపం లేదు. కానీ, ఈ రోజు ఆ ఏరియాలలో ఈ సమస్యలు లేవు. వైట్ కాలర్ క్రైమ్ ఒకటి ఉంది. తెలివి ఎక్కువైపోయి సొంతం కోసం లేకుంటే ఇలాంటి తప్పుడు పనులు చేసి డబ్బులు సంపాదించాలనే ఆలోచన కొంతమందికి ఉంది. నేను దానికి కూడా ఒక మెసేజ్ స్పష్టంగా ఇస్తున్నాను. మనకు ఒకే కంప్లైంట్ వచ్చింది. అది 10వ తేదీన వస్తే, 11వ తేదీన నేను కమిషనర్‌ను పిలిపించి గట్టిగా చెప్పాను. డీ.జీ.పీ.కి చెప్పాను. మేము తీసుకున్న చర్యలే కానీ మాకు ఎవరో చెప్పింది కాదు. మీరు ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. మేము hush up చేసేవాళ్లమా? ఇది ఒక దారుణం, బాధాకరం ఎక్కడన్నా సమస్య ఉంటే ప్రక్షాళన చేయాలని నేను ముందుకు వెళ్లాను. నేను మరో మాట చెప్పాను. కొన్ని దిక్కులు కూడా రెయిడ్ చేశాము. ఒక్కొక్క దగ్గర అయితే ఏమైందని ఈ సమస్య చూస్తే, సక్రమంగా మామూలు వడ్డీకి ఇస్తే పట్టించుకునేవాళ్లు కాదు. ఇప్పుడు రామచంద్రయ్య గారు ఒక మాట అన్నారు. చట్టాలు లేవు. తెలంగాణాకు ఒక చట్టం ఉంది, ఆంధ్రాకు చట్టం లేదు. మైక్రోఫైనాన్స్ కంపెనీలు వచ్చి 40-50శాతం వడ్డీ వసూలు చేసేవారు. రాత్రి 12 గంటలకు లేడీస్‌ని తీసుకువచ్చి డబ్బులు కడతారా లేదా అని చెప్పి ఇష్టానుసారంగా వేధించారు. ఆ విషయం తెలిసిన తరువాత గవర్నమెంట్ దగ్గరకు వెళితే పట్టించుకోలేదు. ఆరోజున అందరినీ పిలిపించి ఎవ్వరినీ కట్టవద్దని చెప్పాము. ఎవరైనా డబ్బులు కట్టమని ఇంటికి వస్తే వారిని కట్టేయండి, మేము వచ్చి వాళ్లను పోలీసులకు అప్పగిస్తామని చెప్పాము. కానీ ఎవ్వరూ కట్టలేదు. ఆరోజున రాహూల్ గాంధీతో సన్నిహితంగా ఉండే ఆకుల విక్రమ్ అనే వ్యక్తి ఇక్కడ మైక్రో ఫైనాన్స్ కంపెనీ పెట్టాడు. పుస్తకం కూడా రాశాడు. మేము ఆ విషయాలు చెప్తే పట్టించుకోకపోతే యాక్షన్ తీసుకున్నాము. మొత్తం అవన్నీ defunct అయిపోయాయి. నిన్న కూడా నేను ఆ పిలుపే ఇచ్చాను. సక్రమంగా చేస్తే మీరు ఫాలోకండి.

మ. 12.10

అక్రమ వడ్డీలు వసూలు చేసి, ఇష్టానుసారంగా వసూలు చేస్తే ప్రజలను తిరగబడమని చెప్పాము. కొంతమంది దీనిని ఆసరాగా పెట్టుకుని, ఎవరైతే సరిగ్గా కట్టడం లేదో, అప్పుడు బ్లాంక్ చెక్కులలో సంతకాలు పెట్టించుకుని, లేదా అగ్రిమెంటు పత్రాలపై సంతకాలు పెట్టించుకుంటున్నారు. మరికొంతమంది ఇంకా దుర్మార్గంగా ప్రజలపైన నమ్మకం లేక రిజిస్ట్రేషన్లు కూడా చేసుకుంటున్నారు. మరికొంతమంది వారి ఆస్తులను వీరి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని, డబ్బులు కట్టించుకున్నాక తిరిగి రిజిస్ట్రేషన్లు చేసుకోమంటున్నారు.

ఇటువంటి సంఘటనలు కూడా వచ్చాయి. ఇటువంటి వాటికి సంబంధించి మనం ఒక చట్టం తీసుకువస్తున్నాము. వీటన్నింటిని రెగ్యులరైజ్ చేస్తాము. ఇప్పటివరకు ఒక మహిళకు సంబంధించిన ఒకే సంఘటన మా దృష్టికి వచ్చింది. ఆ మహిళ పేరు చెప్పకూడదు కాబట్టి చెప్పడం లేదు. వీటికి సంబంధించి సుప్రీంకోర్టు ఆర్డర్స్ కూడా ఉన్నాయి. అందుకని ఆ మహిళ పేరు చెప్పడం లేదు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు పైన తప్పకుండా చర్యలు తీసుకుంటున్నాము.

మరొక పేరు ఎక్కడా రావడం లేదు. నేను ఈ విషయాన్ని అన్ని జిల్లాల పోలీసులకు కూడా చెప్పి, దీనిని అన్ని పత్రికలకు, ప్రసార మాధ్యమాలకు కూడా ఇవ్వమని చెప్పాను. ఎవరైనా ఒక వ్యక్తి నిన్ను, నన్ను తిడితే అది ఒక యాస్పెక్ట్, రాజకీయం. ఎవరైతే, సమాజంలో మహిళలను కించపరచే విధంగాను, ఏదో జరిగిపోతోందని ఇంట్లో పెద్దలే అనుమానించే పరిస్థితి ఉంటోంది, ఇది మనందరికీ తెలిసిందే. ఇది చాలా దారుణం. ఎక్కడైనా, ఏదైనా ఒక సంఘటన జరిగితే దానిపైన చర్యలు తీసుకుంటాము. అంతేగాకుండా, చదువు కొరకు అప్పు తీసుకుంటే, ఆ అమ్మాయిని కూడా ట్రాప్ చేయడానికి ప్రయత్నం చేశారు. ఎవరు అనేది పేరు చెప్పడం లేదు. అంటే, ఫిక్షన్ వ్రాయడానికి కూడా ఒక హద్దు ఉంటుంది. కానీ, చాలామంది హద్దులు కూడా దాటేస్తున్నారు, తప్పకుండా వారిని పట్టుకుంటాము. వాళ్ళు ఎంత గొప్పవాళ్ళైనా, ఎవరి అండదండలు ఉన్నా పట్టుకుని తీరతామని నేను చాలా స్పష్టంగా చెపుతున్నాను. నిన్న అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని మాట్లాడితే, ఆ విషయాలకు సంబంధించిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఏం ఉంది? I am asking you also. Give me evidence. మేము ఇచ్చిన ఎవిడెన్స్ ఒక మహిళ అని చెప్పాము. మిగిలిన కేసులు, స్పెషల్ కోర్టుల గురించి చెప్పాము. వీటికి సంబంధించి ఒక క్రొత్త చట్టాన్ని తీసుకువస్తామని చెప్పాము. ఈ విధంగా ఎందుకు చెప్పానంటే, కనిపించిన ప్రతి ఒక్కరూ తెలుగుదేశం ప్రభుత్వాన్నే బ్లేమ్ చేస్తున్నారు? అసలు ఎందుకు బేమ్ చేయాలి? ఒక సంఘటన గురించి చెప్పండి, నాకు బాధ లేదు. అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించమంటే, వాళ్ళు సేకరించారు. కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీనే కాదు, సమాజంలో మిగిలిన పార్టీలు కూడా ఉన్నాయి. అంతేగాకుండా, సమాజంలో అనేక రుగ్మతలు ఉన్నాయి. వాటిని కూడా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. నూరు శాతం ప్రక్షాళన చేస్తాం. ఎటువంటి అక్రమాలు, అన్యాయాలు జరగడానికి వీలులేదు.

మనది క్రొత్త రాష్ట్రం. చాలా సమస్యలు ఉన్నాయి. క్రొత్త రాజధాని. మరికొంతమందికి అక్కడ రాజధాని రావడానికే ఇష్టం లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. అసలు రాజధాని అక్కడ రావడమే కొంతమందికి ఇష్టం లేదు, అయినా చేశారు. రామచంద్రయ్య గారు బాధపడకపోతే, ఇప్పుడు కే.వి.పి ఏం మాట్లాడుతున్నారో చూడండి, ఆయన మీ పార్టీ వ్యక్తే.

SRI C. RAMACHANDRAIAH: I too have strong reservations.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఉన్నాయి. శాశ్వతంగా ఉంటాయి కానీ, తప్పదు. ఒక రాజధాని వచ్చిన తరువాత, రిజర్వేషన్లు పెట్టుకుని, ఆ రాజధానిని డ్యామేజ్ చేసే పరిస్థితి వస్తే అది ఎవరికీ మంచిది కాదు. దానివలన ఏం లాభం వస్తుంది? అధ్యక్షా,

ఒకతను అంటాడు అక్కడ sex scandal జరిగిపోతోందని అంటాడు. అంటే, ఇంక ఆ ప్రాంతంలో అందరూ తప్పుడు పనులు చేసేవారని మీరు ఒత్తిడి పెంచి మాట్లాడుతుంటే ఎలా? What is the message that you are giving to the society? That is the straight question I am asking. మీకు ఒక బాధ్యత లేదా? ఒక పద్ధతి లేదా? మనకు కూడా భార్యా బిడ్డలు, తల్లులు, చెల్లెళ్ళు ఉన్నారు. ఇటువంటివన్నీ ఎలా మాట్లాడుతున్నారు?

ఏదైనా ఒక సంఘటన ఉంటే, దానికి సంబంధించి అందరం స్పందిద్దాము. మీ దగ్గర specific గా సమాచారం ఉంది. మీరు బయట చెప్పకపోతే, నాకు ఇవ్వండి. In camera I will enquire. తప్పకుండా అటువంటి వారికి ఉరి శిక్ష వేద్దాము. అంతేకానీ, ఏదో ఒక విధంగా మీరు డ్యామేజ్ చేసే విధంగా మాట్లాడడం, పేపర్లలో బాధ్యత లేదని, టీ.వి. కార్యక్రమాల్లో బాధ్యత లేదని, మనకు కూడా బాధ్యత లేదనే మాట మాత్రం కరెక్టు కాదు. దయచేసి, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి. ఇది కేవలం ఈ రోజునే జరగలేదు. తరతరాలుగా జరుగుతోంది. మైక్రో ఫైనాన్స్ కంపెనీలు వచ్చాయి కానీ, వాటిని మనం కంట్రోల్ చేశాము. ప్రస్తుత అంశం కూడా నా నోటీసుకు వచ్చింది. నేనే వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోమన్నాను. ఎందుకంటే, ఒకసారి వీటిని ఎలాగైనా కంట్రోల్ చేయాలి.

విజయవాడ, గుంటూరు, అమరావతి, రాయలసీమ ఏ ప్రాంతంలోనైనా సరే నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లా అండ్ ఆర్డర్‌ను ఎవ్వరు కూడా చేతుల్లోకి తీసుకోలేరు. అసాంఘిక కార్యక్రమాలు చేసినా సహించే సమస్యే లేదు. అది మా పార్టీ అయినా, ఏ పార్టీ అయినా, లేక తటస్థంగానైనా ఎవరైనా కావచ్చు. ఇది జరగదు, ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో ఎవరైనా చెప్పారా? ఇంతకు ముందే సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు మీకు తెలియదా అని అడిగారు. ఈ విషయం గురించి ఎవరైనా పత్రికలలో కానీ, టి.వి.లలో కానీ చెప్పారా? దుర్మార్గులు ఉన్నారు కానీ, ఎక్కడెక్కడో ఉన్నారు. అసలు ఎందుకు ఈ అంశం బయటకు వచ్చింది? వాళ్ళల్లో వాళ్ళకు పడకపోతే కొన్ని కొన్ని సంఘటనలు బయటకు వస్తున్నాయి. మరి కొన్ని సంఘటనలకు సంబంధించి అడ్జస్ట్ అయిపోతున్నారు. మేము సర్వే చేయించినా, ఫలితాలు రాలేదు. నేను ఎప్పటికప్పుడు మా ఇంటెలిజెన్స్ అధికారులను అడిగినా, వారు చెప్పలేకపోయారు. కాబట్టి, ఇటువంటి సంఘటనలు ఏదైనా ఒకటి బయటపడిన తరువాతే, మిగిలినవి బయటకు వస్తాయి. కొన్ని కొన్ని మనకు తెలియకుండా జరిగే పరిస్థితులు కూడా వస్తాయి. ఒక్కొక్క సమయంలో ఇటువంటివి బయటపడుతూ ఉంటాయి. కానీ, ఈ విషయంపై ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది. మీకు ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదు. కొంతమంది సభ్యులు ఈ అంశాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేశాము. మీ దగ్గర ఎటువంటి సమాచారం ఉన్నా ఇవ్వండి, అదే రకంగా నిర్భయ చట్టానికి కూడా ఒక కోర్టు పెట్టి, తగిన శిక్షలు వేసి, వారిని శిక్షిస్తాము. ఇవేకాకుండా, మరి కొన్ని క్రొత్త చట్టాలను తీసుకువచ్చి, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాము. Once regulate అయ్యిందనుకోండి, ఆ బాధ కూడా లేదు.

ఈ రోజున జన్‌ధన్ కార్యక్రమం ఉంది. వాటి ప్రకారం మొత్తం ఇచ్చేసి ఉంటే ఈ సమస్యలు ఉండేవి కావని అన్నారు. మీరు చెప్పింది కరెక్టే. నా దగ్గర ఉంటే మొత్తం ఇచ్చేసే వాడిని. ఈ రోజున అప్పులు చేసి, వడ్డీతో సహా వారికి చెల్లిస్తున్నాను. నాకు ఫ్లెక్సిబులిటీ లేదు. అలాగే ఎఫ్ఆర్‌బిఎం ఉంది. దానివలన నేను ఎక్కువ డబ్బులు తీసుకోవడానికి వీలులేదు. నేను ఒక వేళ వారందరికీ ఇచ్చేసిన తరువాత పెన్షన్లు ఇవ్వకపోతే మీరు ఒప్పుకుంటారా? ప్రతిపక్ష సభ్యులు గ్రాట్యుటీని 10 లక్షల నుంచి 12 లక్షల వరకు పెంచమని అడిగారు. కానీ, వీటన్నింటిని బ్యాలెన్స్ చేయాలి.

I am balancing everything. It is a matter of time. ఏదైతే వారికి ఇస్తానని చెప్పానో, అవన్నీ ఇస్తున్నాను. సుమారు రూ.3,600కోట్లు డ్వాక్రా మహిళలకు అందించడం జరిగింది. అలాగే రైతులకు సుమారు రూ.8,400 కోట్లు ఇచ్చాము. ఇంకా కొంత సొమ్మును వచ్చే నెల నుంచి ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇవ్వాలి. దానికి కూడా మొబిలైజ్ చేసుకుంటున్నాం. ఇప్పటికే సుమారు రూ.6,000కోట్ల వరకూ పెన్షన్ల క్రింద ఇస్తున్నాము. రేషన్ పైన కూడా ఒక కేజీ చొప్పున పెంచడం జరిగింది. వాటికి సంబంధించి కూడా అదనంగా డబ్బులు ఖర్చు అవుతున్నాయి. వీటన్నింటిని చూసుకుంటూ ముందుకు వెళుతున్నాము.

అంతేగాకుండా, మరొక ప్రక్క రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలి. అక్కడ అభివృద్ధి జరగాలి మరియు సంక్షేమ కార్యక్రమాలు జరగడమే కాకుండా, అనుకున్న సమయంలో అన్ని పనులు పూర్తి చేయాలి. వీటన్నింటిని బ్యాలెన్స్ చేసుకుంటూ అన్ని పనులు చేస్తున్నాము. దయచేసి ఈ విషయాలన్నీ మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో మీరు చూసినట్లయితే, మీకు చాలా స్పష్టంగా సమాధానం చెప్పాము. ఇందులో ఎవరినీ వదిలిపెట్టే సమస్యే లేదు. అలాగే, మంచివారిని హెరాస్ చేసే పరిస్థితి కూడా లేదు. ఎవరు తప్పు చేసినా కూడా మా దగ్గర సమాచారం లేక మేము హైడ్ చేస్తున్నామనుకుంటే, మీరు సమాచారం ఇవ్వండి, అటువంటి వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటాము. నిన్న అసెంబ్లీలో ఈ అంశాలన్నీ చర్చిస్తే, నేను చెప్పిన తరువాత, నేను అవతలి వారిని అడిగాను. ఈ సభలో ఎవరి దగ్గరైనా సమాచారం ఉంటే నాకు ఇవ్వమని చెప్పాను. మీరు పబ్లిక్‌లో ఇవ్వడానికి ఇష్టపడకపోతే, నాకు పర్సనల్‌గా కూడా ఇవ్వమని చెప్పాను. వాటిపైన ఏం చర్యలు తీసుకుంటానో మీరు చూడండి. ఒక వేళ మీరు సమాచారం ఇచ్చిన తరువాత మేము చర్యలు తీసుకోకపోతే, అప్పుడు మీరు నన్ను అడగండి. అందుకని ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరు, ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడ ఏ తప్పు కార్యక్రమం జరిగినా, ఇటువంటి తప్పుడు పనులు ఎవరు చేసినా, ఎంత పెద్ద వ్యక్తులైనా, వారిని వదిలిపెట్టే సమస్యే లేదు.

పెద్ద పెద్ద హెడ్స్ ఉన్నారని గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు మాట్లాడారు. అక్కడ పెద్ద హెడ్స్ లేవు. ముఖ్యమంత్రిగా నేనే ఆదేశించాను. ఎవరి లింక్ ఉన్నా, ఎవరు ఉన్నా, ఎవరినీ వదిలిపెట్టే సమస్యే లేదు. అలా అని క్రొత్తగా మనం

ఊహించుకుని, రేపు ఆయన అన్నారు, ఈయన అన్నారు అనడం కరెక్టు కాదు. ఎవరైనా ఉంటే, ఆయన బంధువో, ఈయన బంధువో ఎవరైనా ఒకటే. ప్రస్తుతం ఉన్న ఏడుగురిలో కొంతమంది తెలుగుదేశంలో ఉంటే, మరి కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో కొంతమంది ఉంటారు. ఎన్నికలలో పనిచేసిన వారికి అది వాస్తవం. మేము ఆ మాట అంటే, మీరు ఇలా చెప్తారు. 24 గంటలు తిరిగిన మమ్మల్ని బ్లేమ్ చేస్తూ, మీరు తప్పు చేసి, తిరిగి ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం ఏమిటి? ఈ విషయాన్ని కూడా మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షానికి ప్రభుత్వం ఎప్పుడూ vulnerable గా ఉంటుంది. ఎందుకంటే, ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి. మీరు తప్పు చేసినా, మిమ్మల్ని చూసి అబ్బురపడాలి. ఎందుకంటే, తిరుపతిలో విమానాశ్రయానికి వెళ్ళి అక్కడి మేనేజర్‌ని కొడతారు. అంటే, అటువంటి వాటిపై యాక్షన్ తీసుకుంటే, రాజకీయ హెరాస్‌మెంట్ అంటారు. మీరు మేనేజర్‌ని కొట్టి, బయటకు వచ్చి, మేము కొట్టామని ఏమైనా ఫూటేజ్ ఉంటే ఇవ్వండి, మేము యాక్షన్ తీసుకుంటాము, లేక రాజీనామా చేస్తానని అంటారు. మరుసటి రోజు హెడ్‌లైన్స్‌లో వార్తలు వచ్చాయి. అంటే, అసలు బాధ్యత ఎక్కడ ఉందని మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు కూడా గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే, ఎవరైనా సరే, అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా మొత్తం అందరికీ వర్తిస్తుంది. అధికార పార్టీలో ఉన్నాం కాబట్టి, మా మీద బుదరజల్లే ప్రక్రియ కూడా మంచిది కాదు. సమాజంలో ఎక్కడ తప్పు ఉన్నా, అందరూ కలసికట్టుగా పనిచేద్దాం. నేను తప్పు చేస్తే చెప్పండి, నేను సరిచేసుకోకపోతే, అప్పుడు తప్పు పట్టండి. దయచేసి అందరూ ఆ యాంగిల్‌లో ఆలోచించండి. అంతేకానీ, మీరు ఈ హౌజ్‌లో కూడా ఏదో జరిగిపోయింది, ఆధారాలన్నీ పత్రికలలో, టి.వి.లలో వచ్చాయి అనేది మటుకు కరెక్టు కాదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (మైకు లేదు) : కృష్ణాజిల్లాలోని మహిళా ఎం.ఆర్.ఓ.కు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు?

మ. 12.20

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఒక్క నిమిషం. ఆవిడ డ్యూటీ ఏమిటండీ? ఆవిడ మండలంలో ఉండాలా, వేరే మండలానికి పోవాలా? వేరే జిల్లాకు ఎలా పోతుందండీ? తప్పు కాదా?

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః ఒక ప్రభుత్వ ఉద్యోగి పోతే తప్పా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ప్రభుత్వ ఉద్యోగికి కూడా బాధ్యత ఉండాలి. మీరు చెప్పారు. ఎమ్మెల్యే అక్కడికి వెళ్లారు. ఎవరి కోసం వెళ్లారు? డ్వాక్రా మహిళల గురించి వెళ్లారు. ఈవిడ ఎక్కడకు పోయింది? వేరే జిల్లాకు పోయింది. First of all, ఎమ్మార్వోకి కూడా బౌండరీలు తెలియాలి కదా? 24 గంటలు ఏం మాట్లాడకపోతే, మీరు దాని గురించి పదే పదే మాట్లాడుతూ మీరు ఏం మాట్లాడుతున్నారు? ఒక ఎమ్మార్వోకి బాధ్యత లేదా? What is her responsibility ? She cannot go to other district. రేపు ఎక్కడికన్నా పోయి రెయిడ్ చేస్తానంటే అక్కడున్న పరిస్థితుల్ని బట్టి ఏమౌతుంది? friction వస్తుంది. నేను అందుకనే చెబుతున్నాను. ప్రతి ఒక్కరికీ బాధ్యతలున్నాయి. అక్కడికి పోయింది కాబట్టి, ఆవిడ మీద కూడా యాక్షన్ తీసుకోవాలి. ఎమ్మెల్యేకి కూడా వార్నింగ్ ఇచ్చాను. నీ

ప్రవర్తన బాగా లేదన్నాను అది వేరే విషయం. ఓకె. డ్వాక్రా ఉమెన్ గురించి వెళ్లానన్నాడు. కలెక్టర్‌కి కంప్లెయింట్ చెయ్యి, ఆయన వస్తాడు. ఆవిడ వేరే జిల్లా నుండి వచ్చింది, నువ్వు కలెక్టర్‌కు చెప్పు అని ఆయనకి కూడా వార్నింగ్ ఇచ్చాను. ఈవిడది కూడా తప్పుంది. ఇద్దరిదీ తప్పుంది. అంతేగానీ, మహిళా ఎమ్మార్వో, మహిళా ఎమ్మార్వో అనంటే ఎందుకు వెళ్లిందని అడిగాను. అందువల్ల ఇవన్నీ గుర్తుపెట్టుకోవాలి. అంటే రేపు ఎవరన్నా మీ ఇంటికి ఒక ఆఫీసరు వచ్చి మీ మీద దౌర్జన్యం చేస్తే మీరు వదలిపెడతారా? ఇవన్నీ కరెక్టు కాదు. ఏ విషయంలోనైనా వాస్తవాలుంటే డెఫినెట్‌గా యాక్షన్ తీసుకుందాం. అదే ఆవిడ జ్యురిస్‌డిక్షన్‌లో ఉండి తప్పు జరిగుంటే డెఫినెట్‌గా యాక్షన్ తీసుకునేవాళ్లం. అక్కడ ఇసుక రీచులు ఎవరికిచ్చారు? డ్వాక్రా ఉమెన్‌కు ఇచ్చారు. శాండ్‌ని డ్వాక్రా ఉమెన్ తీసుకువెళుతున్నారు. వాళ్లకి పర్మిషన్ ఉంది. పర్మిషన్ ఉన్నదానికి పోయి మనం అడ్డుపడటం ఏమిటి? ఇలాంటివన్నీ ఉంటాయి. ఎక్కడా కూడా తొందరపాటు మంచిది కాదు. ఇందాకే మీరన్నారు చూడండి. అది కూడా నా రెస్పాన్సిబిలిటీనే. ఎమ్మార్వో తప్పు చేస్తే మీ ఎమ్మార్వో తప్పు చేశారని అంటారు, ఎమ్మెల్యే తప్పు చేస్తే మీ ఎమ్మెల్యే తప్పు చేశారని అంటారు. రెండూ నా రెస్పాన్సిబిలిటీనే. ఇటు ముఖ్యమంత్రిగా ఎమ్మార్వోని కంట్రోల్ చేయాలి, పార్టీ అధ్యక్షుడిగా అటు ఎమ్మెల్యేని కూడా కంట్రోల్ చేయాలి. అందుకే ఒక ఎంక్వైరీ కూడా వేశాను. రిపోర్టు వస్తే మీ ముందు పెడతాను.

శ్రీ ఎం.సుధాకర్ బాబు (శాసనసభ నియోజకవర్గం)ః ఎమ్మార్వో గారు సస్పెండ్ అవుతారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః సస్పెండ్ చేయడం కాదు. అందర్నీ కంట్రోల్ చేస్తాము. అందరికీ హద్దులున్నాయి. Nobody should cross their limitations. మన బాధ్యతలు ఎంతున్నాయో, కర్తవ్యం కూడా అంతే ఉంటుంది బ్రదర్. అధికారం ఇచ్చింది మన ఇష్టప్రకారం ప్రవర్తించమని కాదు. ఎమ్మెల్యేలు కూడా గౌరవప్రదంగా ఉండాలి. అందరికీ లిమిటేషన్స్ ఉన్నాయి. ఇష్టానుసారంగా ఎవరి పాటికి వాళ్లు చేయడానికి వీల్లేదు. But, this is the fact. వాస్తవాలన్నీ మీ ముందు పెట్టాము. దానిపైన ఏ విధంగా పోవాలో పోతాము. ప్రభుత్వం ఎవ్వర్నీ ఉపేక్షించదు. మా మంత్రులు తప్పు చేసినా, మా ఎమ్మెల్యేలు తప్పు చేసినా, ఎమ్మెల్సీలు తప్పు చేసినా, నాయకులు తప్పు చేసినా కంట్రోల్ చేస్తాను. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోండి. అది మీ కోసం కాదు, ప్రజల కోసం. అది నాకుండే క్రెడిబిలిటీ. నా మీద ప్రజలకున్న నమ్మకం. నేను ఎప్పుడు అధికారంలో ఉన్నా విచ్చలవిడితనం మా పార్టీలో ఉండదు. ఒక పద్ధతి ప్రకారం పరిపాలన జరుగుతుంది. ప్రతి ఒక్కరికీ ఒక్కో రోల్ ఉంటుంది. ప్రతి ఒక్కరికీ బాధ్యతలు ఉంటాయి. ఎవరు బాధ్యతలు తప్పినా, అనుకున్న దాన్ని క్రాస్ అయ్యినా కంట్రోల్ చేస్తాను, అవసరమైతే ఒకరిద్దర్ని వదులుకుంటాను తప్ప, న్యాయం దగ్గర వెనక్కు పోయే సమస్యే లేదు. అది నా గత చరిత్ర కూడా అనే విషయం మీరందరూ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా ఎలొక్వెంట్‌గా సమాధానమిచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఎలొక్వెంట్‌గా కాదు రామచంద్రయ్య గారూ. మీకు బాధ కలిగితే నేనేమీ చేయలేనని అంటున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్యః నేనేమీ తప్పు పట్టడం లేదు సార్. చాలా ఎలొక్వెంట్‌గా ఆన్సరిచ్చారని అంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః కాదు రామచంద్రయ్య గారూ.. మీరు కూడా ఒకప్పుడు నా దగ్గరున్నారు. ఏ విధంగా పనిచేశామన్నది మీ ఆత్మకు తెలుసు. కాబట్టి, మీ ఆత్మను ఒకసారి ఆలోచించుకుని చెప్పమని అంటున్నాను.

శ్రీ సి.రామ చంద్రయ్యః నాకు ఆత్మ ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆత్మ చాలా బాగుంది. ఒక్క నిమిషం..

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః స్టేట్‌మెంట్‌లో చిన్న క్లారిఫికేషన్ అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ః ఇంకేం క్లారిఫికేషన్ అండీ. అయిపోయింది కదా?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః అయిపోలేదు సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, మీడియా ఏమో చాలా దుర్మార్గంగా చెప్పిందన్నారు. మీ దగ్గర ఇన్ఫర్మేషన్ ఇంకోరకంగా ఉందన్నారు. ప్రజలు మరొక రకంగా అనుకుంటూ ఉండొచ్చు. ఒక ఇండిపెండెంట్ కమీషన్ ద్వారానో, హైకోర్టు జడ్జి ద్వారానో ఎంక్వైరీ జరిపించండి. ఏ సోషియో ఎకనామిక్ కండీషన్స్‌లో ఈ రకమైనటువంటి పరిస్థితి ఉత్పన్నమౌతోందనే దాని మీద. విజయవాడ క్యాపిటల్ అంటే రేపు మనమంతా కూడా గర్వంగా తిరగాల్సిన చోటు అది. కాబట్టి, ఒక లోతైన విచారణ జరిపించండి. విచారణ జరిపించి మొత్తం వ్యవహారాన్ని బయటపెట్టండి. కఠినంగా వ్యవహరించండి. ఆ పేదవాళ్లు చెప్పుకోవడానికి ఏం అవకాశం ఉంటుంది సార్? ఏం చెప్పుకుంటారు వాళ్లు? వాళ్లు చెప్పుకోవాలి, వాళ్లు చెప్పుకోవాలనంటే వాళ్లు చెప్పుకోవడానికి మనం ధైర్యమిస్తేనే కదా సార్? కాబట్టి, ఆ రకమైన ధైర్యం కూడా వాళ్లకివ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఎవిడెన్స్ తీసుకురమ్మన్నారు. Do you expect that all the politicians should be criminal investigators? మీడియాకు వచ్చిన ఇన్ఫర్మేషనో, ప్రభుత్వానికి వచ్చిన ఇన్ఫర్మేషనో బేస్ చేసుకుని మా అప్రెహెన్షన్స్ ఉన్నాయి. అది మీ దృష్టికి తీసుకువచ్చాము. మీరు సాక్ష్యాలు తెచ్చివ్వమంటే ఎక్కడ నుండి తెచ్చిస్తాము మేము?

శ్రీ పి.కేశవ్ (స్థానిక సంస్థలు, అనంతపూర్)ః రామచంద్రయ్య గారూ.. మిమ్మల్ని తెమ్మనలేదు. మీడియా అని అన్నారు.

SRI.C.RAMACHANDRAIAH: If at all you have got a grievance, there were appellate authorities against the media. నిన్న మీరు అసెంబ్లీలో ఎక్కడో అన్నారు. నేను యాక్షన్ తీసుకుంటానని అన్నారు. How can you take action against the media? మీకు ఫేవర్‌బుల్‌గా ఉంటే మీడియాని మాత్రం పైన పెట్టేస్తారు. మీకు అనుకూలంగా లేని మీడియాని ఇది చేస్తారా? అది పద్ధతి కాదు గదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రామచంద్రయ్య గారూ.. మళ్లా మీరు మిస్‌లీడ్ చేస్తున్నారు. పెద్దల సభలో కూడా మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్యః మిస్ లీడ్ గవర్నమెంట్ చేసింది గానీ, అపోజిషన్ చేయలేదు. గవర్నమెంటే చేస్తోంది. But, we are accustomed with that misleading.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను ఇప్పుడు ఏమన్నాను మిమ్మల్ని? నా దగ్గర ఉండే ఇన్ఫర్మేషన్ చెప్పాను. మేమే యాక్ట్ చేశాము. బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడినప్పుడు మీడియా కథనం చెప్పినప్పుడు, అది కరెక్టు కాదు, వాళ్లని ఇన్ఫర్మేషన్ ఇవ్వమంటే ఇవ్వడం లేదు కాబట్టి, వాళ్లకు కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వమని నోటీసులు పంపిస్తున్నాము. పత్రికల్లో రాసేటప్పుడు బాధ్యతతో వెరిఫికేషన్ చేసి వ్రాయాలి. అట్లాగాకుండా ఇష్టానుసారంగా రాస్తే ఇబ్బందులు వస్తాయని చెప్పాను. ఇప్పుడు మీరేమంటున్నారు? వాళ్లపైన యాక్షన్ తీసుకుంటున్నామని అంటున్నారు.

శ్రీ సి.రామచంద్రయ్యః మీరన్నారు మీడియాపైన యాక్షన్ తీసుకుంటామని.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః మీడియా పైన నోటీసులిస్తానని అన్నాను. డెఫినెట్‌గా నోటీసులు ఇస్తాము. ఎందుకంటే, వాళ్లని ఇన్ఫర్మేషన్ ఇవ్వమని అడుగుతాము. వాళ్లు ఎవరైతే రాశారో, వాళ్ల దగ్గర సాక్ష్యాధారాలుంటే అవి కూడా ఇవ్వమని అంటున్నాను. ఇవ్వలేకపోతే, కొంచెం బాధ్యతగా ఉండమని we will tell them. అట్లా కాకుండా ఏదంటే అది వ్రాస్తే కుదరదు. మీరొక మాట అన్నారు. ప్రజలంతా భయపడిపోయారు, మేం చెప్పామని అన్నారు. ఇప్పుడు మిమ్మల్ని ఏమని అడిగాను. మిమ్మల్ని ఇన్వెస్టిగేషన్ చేయమని అనలేదు. మిమ్మల్ని పోయి సిఐడిగా ఉండి ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేయమని కూడా నేను చెప్పలేదు. మీ దగ్గర ఏదన్నా అదనపు సమాచారం ఉంటే నాకివ్వమన్నాను. ఈ సమాచారం మీరు నాకు చెప్పారు. దాని ప్రకారం నేను యాక్ట్ చేస్తున్నాను. బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లు కోర్టు పెట్టి జ్యుడీషియల్ ఎంక్వైరీ వేశాము. In course of time, మీకు ఏదైనా ఇన్ఫర్మేషన్ వస్తే వారికి కూడా మీరు సమాచారం ఇవ్వొచ్చు. ఇంకొకపక్క నిర్భయ చట్టాన్ని పెట్టి ఆ కేసు మొత్తాన్ని రిఫర్ చేస్తున్నాము. We will take action. చట్టాన్ని తీసుకువస్తున్నాము. ఆ చట్టంలో ప్రైవేట్ లెండింగ్ మొత్తాన్ని రెగ్యులేట్ చేస్తాము. ఇవన్నీ చర్యలు తీసుకున్నాము. ఇంకా బాగా ఉంటుందంటే మీరు అవి కూడా చెప్పండి. నాకేం బాధ లేదు. That's what I am asking. మీరన్నట్లు మిమ్మల్ని ఏదో ఇన్వెస్టిగేషన్ చేయమని నేను చెప్పడం లేదు. సమాచారం ఉంటే ఇవ్వండి. సమాచారం లేదనుకోండి, మేం చేసినదానికి అప్రిషియేట్ చేయండి. What we are doing, you have to appreciate.

MR.CHAIRMAN: We will take up price rise.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః స్టేట్‌మెంట్లో తప్పులున్నాయి సార్. I am seeking a clarification which doesn't reflected in the Statement. I have a clarification. I am not discussing. I fully appreciate what he represented. ఇందులో సిపిఎం పార్టీకి చెందిన పెద్ద మనిషి ఒకరు అనంటే, ఆ పెద్ద మనిషి ఎవరో తెలుసుకోవడానికి ఈ స్టేట్‌మెంట్ మొత్తం వెదికాను. ఎక్కడా లేదండీ. లెక్క సరిపోక ఆ పార్టీ ఖాతాలోకి ఆ ఒక్కర్నీ వేశారా ఏమిటనేది వెరిఫై చేసి చూడండని అడుగుతున్నాను. గుంటూరు జిల్లాలో ఎవ్వరూ లేరు.

శ్రీ సి.రామచంద్రయ్యః ఆ ఒక్కటీ ఏదో మిస్టేక్ పడి ఉంటుందిలెండీ. దాని గురించి ఎందుకు?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః ఉంటే అది క్లారిఫై చేయాలి కదా. ఆ పెద్దమనిషి ఎవరన్నది తెలియాలి. మిగతా వాటి మీద నాకు పెద్ద ధ్యాస లేదు గానీ, ఆ పెద్ద మనిషి ఎవరో తెలుసుకుందామని.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః పేరు కావాలంటే మీకు పంపించమని చెబుతాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః ఇందులో లేదు సార్. ఒకసారి చూడండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఆ పేరు మీకు పంపిస్తాము. ఒకవేళ అది కరెక్టు కాదంటే సరి చేసుకుంటాము.

శ్రీ సి.రామచంద్రయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మైక్రో ఫైనాన్స్ గురించి చెప్పారు. నేను ఆయన క్లారిఫై చేస్తారని చెబుతున్నాను. లేకపోతే ఏం లేదు. ఎవర్నైతే ఆయన దృష్టిలో పెట్టుకుని మాట్లాడాడో, he has been adjudged as best management expert in micro finance by the world.. టైం మ్యాగజైన్లో అతని ఫోటోని ఫ్రంట్ పేజ్‌లో వేశారు. కానీ, అతని కాంపిటీటర్స్‌కు అతను త్రెట్ అయితే, అతన్ని సప్రెస్ చేశారు. This is the fact. అయితే, దానికి మీరు కారణం కాదు. జరిగింది వేరు. He was adjudged. మైక్రో ఫైనాన్స్‌లో నోబెల్ పీస్ ప్రైజ్ తెచ్చుకున్న బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ యూనస్ ఉన్నాడు. Micro finance is very good for our economy. అయితే, పద్ధతి మించిపోతే వారిని మీరు కంట్రోల్ చేయాలి. అందువల్ల మీరు వాళ్లని రెగ్యులేట్ చేయండి. మైక్రో ఫైనాన్స్‌ని డెవలప్ చేయండి.

MR.CHAIRMAN: Now, we will take up price rise issue.

శ్రీ బి.చెంగల్ రాయుడుః ఒక్క నిమిషం మీరు వినండి.

మిస్టర్ ఛైర్మన్ః ఇష్యూ చాలా డెలికేట్. I am not allowing anybody.

మ.12.30 & 12.40

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, మనకు ఫెడరల్ సిస్టంలో స్టేట్‌మెంట్ అంటే ముఖ్యమంత్రి గారు, ఇతర మంత్రులు ముఖ్యమంత్రి గారి తరఫున స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్లు అడగడానికి మీరు అనుమతి ఇవ్వవచ్చు, ఇవ్వకపోవచ్చు. నేను అందుకనే షార్టు డిస్కషన్ క్రింద, అర్ధగంట డిస్కషన్‌కు అవకాశం ఇవ్వమని అడిగాను. మీరు ఆ విధంగా అనుమతిస్తే మేమందరం చర్చలో పార్టిసిపేట్ చేయడానికి అవకాశం ఉండేది కదా. సిస్టం పాడవ్వకుండా చూడండి సార్.

శ్రీ పయ్యావుల కేశవ్ : బిఏసీలో ఎలా నిర్ణయం చేస్తే ఆ విధంగానే బిజినెస్ జరుగుతుంది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : బిఏసీలో మేము పాయింట్ టు పాయింట్ అడిగాము. ఈ విధంగా చేస్తే మాకు మాట్లాడడానికి అవకాశం లేదు. షార్ట్ డిస్కషన్ క్రింద తీసుకుంటే మా అందరికి మాట్లాడే అవకాశం వచ్చేది కదా.

శ్రీ పయ్యావుల కేశవ్ : చెంగల్ రాయుడు గారూ.. మీ లీడర్స్ దాదాపు 20 నిమిషాలపాటు మాట్లాడారు. మరల మీరు అడుగుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, బిఏసీలో కొన్ని ముఖ్యమైన అంశాల మీద డిస్కషన్ చేయడానికి అవకాశం ఇవ్వమని అడిగాము. టైం సరిపోకపోతే రెండు రోజులు పొడిగించమని అడిగితే వీలు కాదన్నారు. ఇప్పుడు మనం ఏమంత శ్రమపడ్డాం? లంచ్ తరువాత సభను ఎందుకు జరపరు? మెంబర్సు exhaustive గా చర్చల్లో పాల్గొనే అవకాశం మీరు ఎందుకు కల్పించడం లేదు? లంచ్ తరువాత కూడా సభను జరిపించవచ్చు కదా. ఇద్దరు, ముగ్గురు మంత్రులు హాజరు కావచ్చు. Unjustifiedను justify చేసుకోవడం మంచిది కాదు.

శ్రీ పయ్యావుల కేశవ్ : అటువంటి ప్రతిపాదనలు బి.ఎ.సీ.లో చేసుకోండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : ముఖ్యమంత్రి గారు ఉన్నప్పుడు అడిగితే వారి నోటి నుంచి వచ్చే మాటలను వింటాం కదా.

శ్రీ పయ్యావుల కేశవ్ : బి.ఎ.సీ. డిబేట్‌ను హౌస్‌లో పెట్టవద్దు.

శ్రీ సి. రామచంద్రయ్య : బి.ఎ.సీ. అంశాల గురించి హౌస్‌లో మాట్లాడకుండా, బయట మాట్లాడమంటారా? బి.ఎ.సీ.లో మేము చెప్పినటువంటివి పూర్తిగా, సంపూర్ణంగా చర్చ చేసుకోవడానికి అవకాశం ఉంది.

MR. CHAIRMAN: Mr. Ramachandraiah Garu, that is the reason why we are taking up discussion on price rise. Now, we will close that issue. If you want to give it then, it should be put it in writing and give it to the Government. The Chief Minister also said that he will enquire into the matter. The issue is a delicate and most sensitive issue. We can’t discuss about the media and also we

can't discuss about the persons who are not present in the House. The Government also came forward to receive your complaints and suggestions and the same would be placed before the Enquiry Officer, by constituting a Special Court.అన్నింటికన్నా ముఖ్యంగా ఇది చాలా సున్నితమైన అంశం కాబట్టి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం, ఈ విధంగా కంట్రోల్ చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంకా ఏమైనా ఉంటే మీరు writingలో ఇవ్వండి, స్వయంగా వచ్చి నాతో మాట్లాడండి అని కూడా చెప్పారు. Enquiry Committee వేయడానికి I am prepared అని చెప్పారు కాబట్టి సభ్యులు అర్థం చేసుకోవాలి. Let's initiate discussion on the price rise.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, మీరు సంతృప్తి చెందితే మేము కూడా సంతృప్తి చెందినట్లే.

MR. CHAIRMAN : I am satisfied.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, మేము చాలా సహకరిస్తున్నాం. ఇప్పుడు కోరేదేమిటంటే.. మమ్ములను మాట్లాడనివ్వకపోతే మేము కూడా అక్కడలాగా(అసెంబ్లీలో) తయారవుతాము. Let's pass a resolution that no sensitive issue can be discussed on the Floor of the House. Is it the valid reason that the Chair is extending?

శ్రీ ఎం.సుధాకర బాబు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వచ్చారు కదా అని మమ్ములను మాట్లాడనివ్వకపోతే ఎలా? మాకు అవకాశం ఇస్తే ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళతాము.

Sri B. CHANGAL RAYUDU: Thorough discussion only will give fruitful results.

శ్రీ పయ్యావుల కేశవ్ : సర్, బి.ఎ.సీలో లిస్టెడ్ అజెండా చాలా ఉంది. అన్నింటిమీద చర్చిద్దామా, లేక ఒకే అంశం మీద చర్చిద్దామా? అనే విషయాన్ని వాళ్లనే డిసైడ్ చేసుకోమనండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, లిస్టెడ్ అజెండా ఉంటే ఇంకా సమావేశాలను రెండు రోజులు పొడిగించండి. ఇంత పెద్ద సమస్యను ఒక గంటలో ముగించాలనుకుంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఛైర్ మా హక్కులను ప్రొటెక్ట్ చేయాలి. You have to protect our rights. అంతేకాని, మమ్ములను గాలికి వదిలి వేస్తే ఎలా? తెలంగాణ అంశం మీదనే ముఖ్యమంత్రి గారు హౌస్‌లో డిస్కస్ చేశారు. దీనిలో ప్రభుత్వానికి వాళ్ల స్టాండ్ explain చేయడానికి మంచి అవకాశం ఉంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈరోజు సాయంత్రం కూడా సభను జరిపితే బి.ఎ.సీ.లో ఉన్న అజెండా ప్రకారం చర్చించవచ్చు. రేపు బిల్లులుంటాయి.

MR. CHAIRMAN : Now, statement on Price Rise.

## 6. లఘు చర్చ – నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల

శ్రీమతి పీతల సుజాత: అధ్యక్షా, నిత్యావసర ధరల పెరుగుదల గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించారు. ధరల పెరుగుదల అనేది కేవలం మన ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదు. ఈ పరిస్థితి దేశం అంతటా ఉంది. తక్కువ వర్షపాతం, ముడిసరుకుల ధరల పెరుగుదలతో పాటు డిమాండ్, సప్లయ్‌లో కూడా తేడాలున్నాయి. మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌లో పెరుగుదల వంటి అనేక అంశాలు ధరల పెరుగుదలకు కారణాలు. అయితే, మన రాష్ట్ర ప్రభుత్వం PDS ద్వారా బిపిఎల్ కుటుంబాల వారికి ధరల పెరుగుదల వల్ల ఇబ్బంది లేకుండా చేస్తోంది. పిడిఎస్ ద్వారా బియ్యం, చక్కెర, గోధుమలు వంటి నిత్యావసర సరుకులను ఇవ్వడమే కాకుండా కందిపప్పు, నీరుల్లి మొదలైన వస్తువుల ధరలు పెరిగినప్పుడు మార్కెట్ జోక్యం ద్వారా ప్రజలందరికీ ఈ ప్రభుత్వం ఊరట కలిగిస్తోంది. ఉదాహరణకు, కందిపప్పు ధరలు పెరిగినందున జూన్ నుండి బిపిఎల్ వారికి కిలో రూ.50లకే సరఫరా చేశాము. నవంబర్ నెల నుండి కిలో రూ.90ల చొప్పున సరఫరా చేస్తున్నాం. ఇప్పటి వరకు దాదాపు 37వేల టన్నుల కందిపప్పు కొనుగోలుకు రూ.450కోట్లకు పైగా ఈ ప్రభుత్వం వెచ్చించింది. రూ.256 కోట్ల సబ్సిడీని భరిస్తూ నిత్యావసరాలు పంపిణీ చేశాము. బిపిఎల్ కార్డుదారులే కాకుండా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా మిల్లర్లతో, అధికారులు వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని ఒప్పించి కిలో రూ.120లకే కందిపప్పును బహిరంగ మార్కెట్‌లో అమ్మే విధంగా చేశాం. నల్ల బజారులో అక్రమ నిల్వదారులు దాచిన సరుకుల మీద దాడులు చేసి దాదాపు 2,225 మె.ట కందిపప్పును దాదాపు 15 కోట్ల విలువ గల సరుకును సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా ఉల్లి ధరలు పెరిగినప్పుడు ఆగస్టు, 2015 నుండి ఆక్టోబర్, 2015 వరకు దాదాపు 20,317 మె.ట. ఉల్లిని దాదాపు రూ.73కోట్లతో ఖరీదు చేసి, దాదాపు రూ.36కోట్ల సబ్సిడీని భరిస్తూ, కిలో రూ.20లకే ప్రజలందరికి రైతు బజార్ల ద్వారా విక్రయించడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం బిపిఎల్ కుటుంబాలతోపాటు, సామాన్య ప్రజలకు కూడా ధరలు పెరిగినప్పుడు ఉల్లిపాయలు, కందిపప్పు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ధరల పెరుగుదల, వ్యవసాయ సంబంధ ఉత్పతులకు సంబంధించి భవిష్యత్‌లో వచ్చే పరిణామాలను ఊహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ విషయమై ఒక కమిటీని కూడా నియమించి, పర్యవేక్షించడం జరిగింది. ఇందులో వ్యవసాయం మరియు పౌర సరఫరాల శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉన్నారు. వీరి సూచనల మేరకు ముందస్తు చర్యలు కూడా చేపట్టడం జరిగింది. అదేవిధంగా, ధరల పెరుగుదలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ సోము వీర్రాజు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన అధికారుల వ్యవస్థ ఏదైతే ఉందో అది సరైన సమాచారం ఇవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందుతోందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ రోజు మనం ధాన్యం మరియు బియ్యం ధరలను పరిశీలన చేసినట్లయితే, మార్కెట్లో కొత్త ముతక

ధాన్యాన్ని క్వింటా రూ.850కి అమ్మే పరిస్థితి ఉంది. ఈ రోజు మార్కెట్లో సన్నధాన్యం ఏదైతే ఉందో, ఫైన్ క్వాలిటీ ఏదైతే ఉందో అది క్వింటా రూ.1200కి దొరుకుతున్నది. క్వింటా ధాన్యం రూ.1200లకు మనకు మార్కెట్‌లో లభిస్తే బియ్యం మిల్లులో ఆడించడానికి కిలో రూ.24లు అయితే, అంటే రూ.24లకే కిలో బియ్యం గిడితే, మార్కెట్లో రూ.42లకు అమ్ముతుంటే, ఏం జరుగుతుందనే విషయాన్ని జిల్లాలలో ఉన్న పౌరసరఫరాల శాఖ అధికారులు గాని, సబ్ కలెక్టర్‌గాని ఎందుకు పట్టించుకోలేక పోతున్నారు అధ్యక్షా? మార్కెట్‌లో ధాన్యం రూ.1200 చొప్పున, కిలో బియ్యం రూ.24 లకే దొరుకుతున్నది. ఈ విషయమై మనం ఏదో సింపుల్ చర్చతో ముగించడం కాదు. తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ధాన్యం ఈ రేటుకి దొరుకుతుంటే, మనం రైతు బజారులో కిలో రూ.30 చొప్పున సన్న బియ్యం అమ్మిస్తున్నాము. బయట మార్కెట్లో రూ.40 ఎందుకు అమ్ముతున్నారు? దీనిపట్ల అధికారులకుగాని, యంత్రాంగానికి గాని శ్రద్ధ ఉందా? వారితో ప్రతి నెలా సమావేశాలు ఏర్పాటు చేయాలి. ధరలు పెరుగుతుంటే సమావేశం ఏర్పాటు చేయాలి. ఆంధ్రరాష్ట్రంలో ధాన్యానికి లోటు లేని పరిస్థితిలో బియ్యం రేటు ఇలా ఎందుకు పెరుగుతున్నది? ఎవరి మూలాన పెరుగుతున్నది? నరేంద్ర మోడి వస్తే రేట్లు పెరుగుతున్నాయి, తెలుగుదేశం వస్తే రేట్లు పెరుగుతున్నాయి అని చెప్పడం కాదు. ఈ విషయంలో అధికార యంత్రాంగం ఘోరంగా వైఫల్యం చెంది, మంత్రిగారు సరైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్ల ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

బియ్యం ధరల గురించి నేను రైస్ మిల్లర్స్‌ని అడిగాను. ఎందుకయ్యా, మీరు మార్కెట్‌లో రైతు దగ్గర క్వింటా ధాన్యాన్ని రూ.1200లకు కొని, ఈరోజు మార్కెట్‌లో బియ్యాన్ని కిలో రూ.42లకు రూ.45లకు ఎందుకు అమ్ముతున్నారని అడిగినప్పుడు వారేమన్నారంటే.. ప్రభుత్వమే రైతు బజార్లో రూ.30లకు అమ్ముతున్నది. ప్రభుత్వం కనుక మాకు అవకాశం కల్పించినట్లయితే అన్ని చోట్లా స్టాల్స్ పెట్టి రూ.30లకు అమ్ముతామని మిల్లర్స్ స్పష్టంగా తెలియచేయడం జరిగింది. ఇది రాష్ట్రంలొ ఉన్న ఐదు కోట్ల మంది ప్రజల సమస్య అధ్యక్షా. మనం పౌర సరఫరాల సంస్థ ద్వారా కోటి మందికి బియ్యాన్ని అందిస్తే, మిగతా నాలుగు కోట్ల మంది నలభై రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని కొంటున్నారు. రైతు దగ్గర క్వింటా ధాన్యం రూ.1500లకు కొనిపించి ప్రభుత్వ యంత్రాంగం సరైన నివేదిక ఇచ్చినట్లయితే ఇరు పక్షాలకు ప్రయోజనం చేకూరుతుంది. క్వింటా ధాన్యం రూ.1500లకు రైతుల దగ్గర కొనేటట్లు, కిలో బియ్యం రూ.30లకు అమ్మేటట్లు చేస్తే MSP కూడా అక్కరలేదు. ఈ రోజు మనం మార్కెట్‌లో కేజీ బియ్యాన్ని రూ.45లకు కొంటున్నాం, రైతులేమో క్వింటా ధాన్యాన్ని రూ.1000లకు, రూ.1200లకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం ఈ విషయమై సీరియస్‌గా ఆలోచించాలి. నేను ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం లేదు. ఇవన్నీ వాస్తవమైన అంశాలు.

కందిపప్పు విషయం గమనించినట్లైతే.. మన రాష్ట్రంలో దాల్ మిల్లులు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ఉన్న నిల్వలను తనిఖీ చెయ్యాలి. కిలో కందిపప్పు యాభై రూపాయలకు అమ్మించడానికి ప్రభుత్వ రూ.256కోట్లు ఖర్చు చేసిందని ఇందాక మంత్రివర్యులు చెప్పారు. కొంతమంది మిల్లర్స్ ప్రభుత్వాన్ని కలిసి మీరు బయట రాష్ట్రాలనుండి

కందిపప్పు కొనకండి, మీరు కొనే రేటు కంటే తక్కువ ధరకు మేము సరఫరా చేస్తామని చెప్పారు. కందిపప్పు ఎక్కడ ఉందని అడిగితే.. మన రాష్ట్రం ప్రక్కన ఉన్నటువంటి ఉన్న మిర్యాలగుడాలో ఉందని వారు చెప్పారు. మీడియా కూడా ఇలాంటి విషయాలలో చాలా సంయమనంతో వ్యవహరించాలి. ధరలు పెంచేయడానికి మీడియాను వాడుకుంటున్నారు. ఈ మెకానిజమ్ ఎక్కడ జరుగుతుందో నాకు అర్థం కావడం లేదు. కందిపప్పు కొరత ఏర్పడబోతున్నది, త్వరలో ధరలు పెరగబోతున్నాయి అని పేపర్లో ఒక వార్త వస్తుంది. తరువాత నిజంగానే రేట్లు పెరుగుతాయి.

ఇలా, కూరగాయల ధరలుగాని, పప్పుల ధరలు గాని పెరగడం పట్ల పెద్దలందరూ ఆలోచన చెయ్యాలి. ప్రతి జిల్లాలో కందులు పండుతాయి. రాయలసీమ ప్రాంతంలో కూడా కందులు బాగా పండుతున్నాయి. అన్ని ప్రాంతాలలో కూడా కందిపంట బాగానే ఉంది. మరి ఈ కందులు ఏమవుతున్నాయి? ఎక్కడికి పోతున్నాయి? సరైనటువంటి విజిలెన్స్ లేకపోవడం వల్ల ధరలు ఈ విధంగా పెరుగుతున్నాయి. ఆంధ్రరాష్ట్రంలో ఏ పదార్థానికి కూడా ఏ విధమైన కొరత లేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇది నేను బాగా గమనించి, అధ్యయనం చేసి చెబుతున్నాను. అవాస్తవాలుకాని, రాజకీయపరమైన ఉద్దేశంతోగాని చెప్పడం లేదు. ఇది ఐదు కోట్ల మంది ప్రజలకు సంబంధించిన అంశం కాబట్టి, గౌరవ మంత్రిగారు సీరియస్‌గా అధ్యయనం చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను. వ్యవసాయ శాఖ అలాగే, హార్టికల్చర్ విభాగం ప్రతి మండలంలో వాళ్లకున్నటువంటి స్ట్రక్చర్‌తో ఏ జిల్లాలో ఏ రకమైన కూరగాయలు కావాలి అనే దాని మీద నివేదిక ఇచ్చి, ఆ కూరగాయలను ఆ ప్రాంతంలో పండించే అవకాశం ఉందా అనే దాని మీద ఆలోచన చేయాలి. ఈరోజు అన్ని జిల్లాలలో పండించే కందుల గురించి వ్యవసాయ శాఖ మానిటరింగ్ చేసి కంది పంట పెంపుదలకు తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఉల్లిపాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కొంతమంది వ్యాపారులు కర్నూలులో కాని, ఇతర ప్రాంతాలలో కాని వేల కోట్ల రూపాయల విలువచేసే ఉల్లిపాయల్ని కొని తాడేపల్లిగూడెంలో ఉన్న గిడ్డంగులలో స్టాక్ చేసి పెడతారు. వారు భారతదేశ వ్యాప్తంగా మానిటరింగ్ చేస్తూ, లాభాలు గడిస్తున్నారు. ఎప్పుడన్నా వారిమీద దాడి జరిగిందా ? యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైపోయింది. ధరలు పెరుగుతుంటే మనం వారి ముందు సలాం చేసే వైఖరి ఉన్నట్లయితే ప్రభుత్వాలు కాని, అధికార వ్యవస్థ కాని ఏమీ చేయకపోతే ప్రజలు విలవిల్లాడే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మధ్య కందిపప్పు ధరలు విపరీతంగా పెరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం అన్ని చోట్ల దాడులు చేయమంటే మన రాష్ట్ర అధికారులు కూడా దాడులు జరిపారు. బడ్జెట్‌లో కొన్ని నిధులు పెడుతుంటాము. అలాగే, వ్యవసాయ శాఖలో కందులుగాని, పల్సెస్‌కిగాని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి, ఆ యొక్క ధాన్యాన్ని, ఆ పప్పుల్ని, వాటికి సంబంధించిన విత్తనాల్ని ఇస్తున్నది.

మ.12.50

ఈ మధ్యన తూర్పుగోదావరి జిల్లాలో కలెక్టర్ గారు 25వేల హెక్టార్లలో కందులు పండించమని ప్రతి రైతుకి అరకేజీ కందులు ఇవ్వడం జరిగింది. పర్యవేక్షణ చేస్తే ఏ పనైనా చేయవచ్చు. మనం ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నామో తెలియడం లేదు. కొంతమందికి రూ.5,000లు కూడా జీతం ఇవ్వలేకపోతున్నాము. అగ్రికల్చర్, హార్టికల్చర్

డిపార్ట్‌మెంట్స్‌లో ఇచ్చే జీతాలను గమనించినట్లయితే, సంవత్సరానికి సుమారు రూ.7,750 కోట్లు జీతాల రూపంలో చెల్లిస్తున్నాము. వీళ్ల వల్ల ఔట్‌పుట్ ఏమిటి? ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకానికి వారిచ్చే రక్షణ ఏమిటి? ధరల పెరుగుదల విషయంలో వారు అందించే సేవలు ఏమిటి? 24 గంటలూ కష్టపడి పనిచేసేవారికేమో రూ.5,000లు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. కానీ, ఏదైతే డ్యూటీ చేయాలో, రైతులకు పంట మీద సరైన అవగాహన కల్పించాలో, వారికి ఏ విధమైన అవగాహన కల్పించకుండా ఈ విధంగా చేస్తున్నారు. బయట నుండి కొనవలసిన అవసరం లేదు అధ్యక్షా. ఈ మధ్యకాలంలో నేను 13 జిల్లాలు ఎన్‌క్వైరీ చేశాను. ఉల్లిపాయలు అన్ని జిల్లాల్లోనూ పండించేవారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారుల మానిటరింగ్ వ్యవస్థ ఏమిటి? తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో ఉల్లిపాయలు పండించేవారు. గుంటూరు జిల్లాలో పండించేవారు. అన్ని జిల్లాల్లో ఏఏ పంటలు పండుతాయో ఇక్కడుండే పెద్దలందరికీ తెలుసు. మరి ఈవేళ ఆ విధంగా పండకపోవడానికి కారణమేమిటి? ఈ వ్యవస్థ ఏం చేస్తోంది? డిపార్ట్‌మెంట్స్‌లోని అధికారులు ఏం చేస్తున్నారు? అన్ని రాష్ట్రాలలోనూ ధరలు పెరుగుతున్నాయి కాబట్టి, మన రాష్ట్రంలోనూ పెరగడం కాదు, అసలు ఏం జరుగుతోంది, ఏం మానిటరింగ్ చేయాలి అనేది చూడాలి. హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ సరైనటువంటి గైడెన్స్ ఎందుకు ఇవ్వడం లేదు? సన్న బియ్యం కిలో రూ.42 లకు అమ్మడం అనేది క్రిమినల్ చర్య అని నేను అనుకుంటున్నాను. రూ.32లకే అమ్మాలి. ఈ విధంగా వ్యవస్థ నిర్వీర్యమైపోతే ఎలా? దేశంలోనే ఇలా జరుగుతోంది. నేను రాష్ట్రం ఒకటే అని అనడం లేదు. ఈ విషయంపై అధ్యయనం చేయడం కోసం ఏదో ఒక చర్చ పెట్టేశాము అనుకుంటే ఎలా? ప్రతిసారీ చర్చిస్తూనే ఉన్నాము. ప్రజాధనం దుర్వినియోగమై, ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడితే, పరిష్కరించడానికి అవకాశమున్నటువంటి పరిస్థితులను కూడా సరిచేయవలసినటువంటి బాధ్యత ఉన్న సందర్భంలో ఈ చర్చ ఏదో చిన్నదని నేను అనుకోవడం లేదు. ఈ చర్చలో కొన్ని గైడ్‌లైన్స్ తయారు చేయాలి. బియ్యం కిలో రూ.32లకే అమ్మాలి. అమ్మడానికి అవకాశం ఉంది. మంత్రిగారిని గతంలో కూడా నేనొక ప్రశ్న వేశాను. అవకాశం ఉన్న విషయాన్ని కూడా అమలు చేయలేకపోతే అసమర్థమైన వ్యవహార శైలి అవుతుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం రైతుకు ధాన్యం బస్తాకి రూ.1500లు ఇవ్వవచ్చు. బస్తాకి రూ.1200 నుండి రూ.1500 ఇస్తే రైతుకి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించినట్లు అవుతుంది. అలాగే కొనేవాళ్లకు కూడా కిలో రూ. 42లు కాకుండా రూ.35 లకే అమ్మితే కనీసం రూ.7 లు తగ్గుతుంది. కన్జ్యూమర్‌కి రూ.5లు లాభం వచ్చే పరిస్థితి ఉంటుంది. ఇంత అనుకూలమైన పరిస్థితులలో కూడా మనం ఏం చేస్తున్నాము? అన్ని విషయాలలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని నేను మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ఈ ధరల పెరుగుదల అనేది ప్రతి సంవత్సరము, ప్రతి చట్ట సభలోనూ చర్చ జరుగుతూనే ఉంటుంది. నేను 11 సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా ఉండి 11 సంవత్సరాలూ చర్చించాను. ఇందులో complex problem ఏమిటంటే, ఇది ఒక డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంశం కాదు. ఇది ఫైనాన్స్, కామర్స్, సివిల్ సప్లైస్, అగ్రికల్చర్‌కు సంబంధించిన అంశం. కానీ, వాళ్లకు co-ordination లేదు. ఎప్పుడూ లేదు. ఇది జరగదు. మిగతా కారణాలు కాక రెండు ముఖ్య కారణాలు ఉంటాయి. Less money is chasing more goods and more goods are chasing

the less money. దీని మీదనే ధరల పెరుగుదల, తగ్గుదల ఆధారపడి ఉంటుంది. దీనికి fiscal గా చర్యలు తీసుకోవడం ఒకటి. అంటే మార్కెట్‌లో సర్క్యులేషన్ తగ్గించడం. వడ్డీ రేట్లు పెంచితే డిపాజిటర్లు తగ్గిస్తారు. దీనిని ఆర్‌బిఐ ఎప్పుడూ కంట్రోల్ చేస్తుంది. మనీ సర్క్యులేషన్ ఉన్నప్పుడు మార్కెట్‌లో మనీని విత్‌డ్రా చేస్తారు. అంటే కన్జ్యూమర్ చేతిలో ఎక్కువ డబ్బు పెట్టకుండా తీసెయ్యడమన్న మాట. రెండవది, డిమాండ్ అండ్ సప్లై. మనకు డిమాండ్ పెరిగినప్పుడు సప్లై తక్కువైతే ధరలు పెరుగుతాయి. కాబట్టి మనం ఆ షార్టేజ్‌ని అంచనా వేయగలగాలి. నాకు బాగా గుర్తు. మా నాన్న చిన్న రైతు. పెద్దగా చదువుకోలేదు. ప్రైమరీ ఎడ్యుకేషన్ మాత్రమే ఆయన చదువుకున్నారు. ఏదో కుగ్రామం నుండి వచ్చారు. సంవత్సరానికి కుటుంబానికి బియ్యం ఎంత కావాలి, జొన్నలు, నూనె, కందిపప్పు, మిరపకాయలు, చింతపండు ఎంతకావాలో కరక్ట్‌గా ఎస్టిమేట్ చేసి అవైలబులిటీ ఏ విధంగా ఉంటుంది , ఎంత స్టాక్ పెట్టుకోవాలి అనేది చాలా క్లీన్‌గా చేసేవారు. స్టేట్ బడ్జెట్ గానీ, నేషనల్ బడ్జెట్ గానీ it is nothing but the extension of the family Budget. ఇవేమీ పెద్దగా తలలు బద్దలుకొట్టుకునే విషయాలు కావు. ఈ విషయంలో I claim that my father is the better economist than the rulers of this country. ఎందుకింత తలలు బద్దలుకొట్టుకోవడం? 45, 50 సంవత్సరాల నుండి పల్సెస్ షార్టేజీ ఉంది. మనకు ఇంత భూమి ఉంది, ఇంత వ్యవస్థ ఉంది, ఇన్ని ఇరిగేషన్ ఫెసిలిటీస్‌ను డెవలప్ చేస్తున్నాము. పల్సెస్‌ను ఇంప్రూవ్ చేయడానికి ఇంతవరకూ మనం ప్రయత్నించలేదు. పక్కనే మైన్మార్ నుండి దిగుమతి చేసుకుంటున్నాము. అదేమీ పెద్ద herculean task కాదు. కాకపోతే ఆ will, commitment ఉండాలి. పొలిటికల్‌గా నేను ఒక ప్రభుత్వం గురించి మాట్లాడడం లేదు. అన్ని శాఖలు పీరియాడికల్‌గా కోఆర్డినేషన్ ఉండాలి. నేను honest గా చెబుతున్నాను, రాష్ట్రప్రభుత్వ పాత్ర చాలా తక్కువగా ఉంటుంది. కొన్ని మెజర్స్ చెప్పారు. అవి రాష్ట్ర స్థాయిలో జరుగుతాయి. ఇప్పుడు మనకు కందిపప్పు తక్కువగా వస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుండి తెప్పించుకునేందుకు మనం ఎంతవరకు ప్రయత్నాలు చేశాము? వాళ్లకు ఇన్‌ఫార్మ్ చేశామా? కేంద్రం మనకు ఎందుకు సప్లై చేయలేకపోతున్నది? మనమేదో రాస్తాము, వాళ్లు పట్టించుకోరు, మళ్లీ ఫాలోఅప్ ఉండదు. కేంద్రప్రభుత్వంలో కూడా ఇదే పరిస్థితి ఉన్నది సార్. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇదే వ్యవస్థ కొనసాగుతున్నది. ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులు శ్రీ మూర్తిగారు కంపెనీలను నడుపుతున్నారు. రా మెటీరియల్ అవైలబులిటీని ఏ విధంగా ఎన్స్యూర్ చేయాలనేది ముందుగానే ప్లాన్ చేస్తారు. ఈ నెలలో ఇంత కావాలి, ఈ నెలలో ఇంత కావాలి, దానికి సప్లై ఏ విధంగా ఉంది, ఎలా ప్రొక్యూర్ చేయాలి అనేది ఉంటుంది. ఆ విధంగా ప్రైవేటు వ్యవస్థలోనే చేస్తున్నప్పుడు, గవర్నమెంట్ సెక్టార్‌లో ఎందుకు మనం ఫెయిల్ అవుతున్నాము? షార్టేజి ఉన్న మెటీరియల్‌ను పీరియాడికల్‌గా దిగుమతి చేసుకోవడమో, పక్క రాష్ట్రం నుండి తెచ్చుకోవడమో చేయకుండా ఎందుకు మనం ఈ విధంగా చేస్తున్నాము. సమస్య వచ్చిన తరువాత కొన్ని raids చేయడం, సబ్సిడీలో కొంత తెచ్చి ఇవ్వడమనేది its not a solution. What is the main root cause for this problem? ఎందుకు ఇది జరుగుతున్నది? దీనిని ఏ విధంగా మనం కంట్రోల్ చేయగలుగుతాము అనేటువంటి ప్రయత్నాలు ప్రభుత్వాల దగ్గర నుండి జరగడం లేదు. రెండవది, hoarding విచ్చలవిడిగా ఉన్నారు. మంత్రిగారు కొన్ని స్వయంగా వెళ్లి చూసిన సందర్భాలున్నాయి, కొన్ని రెయిడ్ చేసి కొంతమందిని అరెస్ట్ చేసిన సందర్భాలున్నాయి. It’s a tip of ice berg. ఎక్కువ కాదు. ఏ రోజునైతే మేము ఏది చేసినా

నడుస్తుందని, we can go scot-free అనే ఫీలింగ్ హోర్డర్స్‌కు, వ్యాపారస్తులకు వస్తుందో అప్పుడు కంట్రోల్ చేయడం కష్టం. మామూలుగా మనం కొన్ని రెయిడ్స్ చేసి కేసులు పెట్టవచ్చు. ఇంతకుముందు ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు చిన్నవాటిల్లో కూడా నేషనల్ యాక్ట్స్ అన్నీ అప్లై చేసేటట్లు చూశారు. పర్సనల్ ఎక్స్‌పీరియన్స్‌తో చెబుతున్నాను. ఎంత పెద్దవాళ్లు వెళ్లి చెప్పినా వినే ప్రశ్నే లేదు. వాళ్లను బుక్ చేసి లోపల వేసేయండి అనేవారు. అంత stringent గా అమలు చేసేటటువంటి వాతావరణం వస్తే తప్ప వీలులేదు. లేకుంటే, మా లాంటి పొలిటీషియన్స్ ఉంటారు, ఏదో ఒకటి మేనేజ్ చేసేయవచ్చులే, రామచంద్రయ్యగారితో మంత్రికి చెప్పించి ఏదో ఒకటి కేసు లేకుండా చేసుకోవచ్చులే అనుకుంటారు. వాళ్లకు ఫీలింగ్ ఉంటుంది. లేదూ, మంత్రిగారు రామచంద్రయ్య వచ్చి చెప్పినా వినరు, చంద్రబాబు చెప్పినా వినరు అనేటటువంటి వాతావరణం ఉంటే భయపడతారు. తప్పు చేయరు.

మ.1.00

Sir, this is an artificial creation of shortage in Andhra Pradesh. దాని గురించి వ్యక్తిగతంగా మాకు తెలియదు. ప్రభుత్వ ఏజెన్సీలు వారి చేతిలో ఉన్నాయి. విజిలెన్స్, మానిటరింగ్ ద్వారా ఆ వాతావరణం క్రియేట్ చేయాలి. గత 5 సంవత్సరాల్లో తలసరి ఆదాయం 38 శాతం పెరిగితే, ధరలు మాత్రం 72 శాతం వరకూ పెరిగాయి. ఎంత mismatch ఉన్నదో చూడండి. ఈ గ్యాప్‌ను ఏవిధంగా పూరిస్తారు? రవాణా ఖర్చులు పెరిగిపోయాయి, పాఠశాల ఫీజులు పెరిగిపోయాయి. సామాన్య మానవుని కంఫర్టబుల్ లివింగ్‌కు ఉపయోగపడే ప్రతి ఒక్కటీ నేడు కాస్ట్లీ అయిపోయింది. The Government itself is responsible for certain inflation. పెట్రోలియం ఉత్పత్తులు పెరిగిపోతాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, చౌక ధరల దుకాణంలో ఉదయం 11 గంటలకు ఒక రేటు, అదేరోజు సాయంత్రం 5 గంటలకు మరొక రేటు ఉంటుంది. చౌకధరల దుకాణంలో ఉదయం రూ. 50 లకు ఒక వస్తువును అమ్మినారు, అదే వస్తువును అదేరోజు సాయంత్రం 5 గంటలకు రూ. 90 లకు అమ్మినారు. నేను వాస్తవాలు చెబుతున్నాను. నేడు పప్పులు, బియ్యం, మాంసం, గుడ్లు మొదలైన వాటి ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ, సామాన్యులు ఆ ధరలను నిశ్శబ్దంగా భరిస్తున్నారు. ఎందుకంటే, మనది కర్మసిద్ధాంతం. మన ఖర్మ అనుకుని వారు అధిక ధరలను భరిస్తూ వస్తున్నారు.

My request is, price control is not the sole responsibility of the Civil Supplies Department, Ministry of Agriculture also has a role in it. Rabi is going to be a failure this time. I do not wish, but it is a fact. డెల్టా అంతా దెబ్బతిని పోయింది. రాయలసీమ ప్రాంతంలో కె.సి.కెనాల్ కింద ఉన్న పంటలన్నీ దెబ్బతిన్నాయి. పంటలు సరిగా పండకపోతే ధరలు పెరుగుతాయి కదా? రబీ పంట విఫలం కాబోతుందని, ఆ పరిస్థితులను జాగ్రత్తగా ఎదుర్కోవాలని నేను ముందునుంచి సలహా ఇస్తూనే ఉన్నాను. కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల ఆయకట్టులో 9 లక్షల ఎకరాలు పంటను వేయడం జరిగింది. ఆ 9 లక్షల ఎకరాలలో 2.50 లక్షల ఎకరాలు మురుగు కాలవల నుంచి, మరొక చోట నుంచి పంప్ చేసుకుని వారు సాగు చేసుకున్నారు. దాదాపు 6 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. నేను స్వయంగా కొన్ని ప్రాంతాలకు కూడా వెళ్లి

చూడడం జరిగింది. కొన్నిసార్లు మనం ఏమి చేయలేము? ప్రకృతి సృష్టి ఆ విధంగా ఉంది. ప్రకృతే మనల్ని కాటేసింది. కాబట్టి నిత్యావసర వస్తువుల కొరతను ఏవిధంగా ఎదుర్కోవాలో మొదలైన వాటికోసం ప్రభుత్వం అత్యవసర ప్రణాళికలను తయారుచేయవలసిన అవసరముంది. ముఖ్యంగా, పప్పుధాన్యాలు, బియ్యం కొరత భవిష్యత్తులో చాలా ఎక్కువగా వస్తుంది. It is not the question of blaming some individual or department. It is a national issue.

అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, ఒకసారి ఉమ్మడి సభలను ఉద్దేశించి డా. అబ్దుల్ కలాంగారు మాట్లాడుతూ, ఇథనాల్ అనేది నేషనల్ ప్రాజెక్టు. రాబోయే కాలమంతా ఎథనాల్‌ను తయారుచేస్తాము. We will not depend on the imports of the petroleum products అని ఆయన అన్నారు. ఒక్క స్టెప్ కూడా ఇంతవరకూ ఆ దిశగా తీసుకోలేదు. చెరకును మనం ఎంత పండించవచ్చు? షుగర్ కేన్ నుండి ఎంత ఎథనాల్ తీయవచ్చు? దాదాపు రూ. 2.30 లక్షల కోట్ల పెట్రోలియం ఉత్పత్తులను మనం ఈనాడు దిగుమతి చేసుకుంటున్నాము. వీటన్నింటికీ ఒక పర్టిక్యులర్ స్టేట్ కారణం కాదు. ధరల పెరుగుదల ఎక్కువగా కేంద్రప్రభుత్వం మీదనే ఆధారపడి ఉంటుంది. వారు విఫలమైనపుడు మనం కూడా ఇక్కడ విఫలమవుతాము. కానీ, చెడ్డపేరు మాత్రం రాష్ట్రాలకు వస్తుంది. అందువల్ల effective monitoring చేయమనండి. తప్పు చేసినవారు ఎంత పెద్దవారైనా వారిని వదలపెట్టకూడదు.

అధ్యక్షా, ధరల స్థిరీకరణ నిధి విషయానికి వస్తే, జాయింట్ కలెక్టర్లకు రూ. 15 లక్షలు విడుదల చేసినట్లుగా చెప్పారు. జిల్లాకు రూ. 15 లక్షలు ఎలా సరిపోతాయి? ఇది వారు ఖర్చుచేసేది కాదు. ఈ మొత్తం ప్రభుత్వానికి వాపసు వస్తుంది. ధరలు పెరిగినపుడు ప్రభుత్వం కొనుగోలు చేసి సబ్సిడీ ధరలకు ఇచ్చినట్లయితే తర్వాత కొన్ని ప్రయోజనాలు కూడా ప్రభుత్వానికి ఉంటాయి. కాబట్టి ఆ రూ.15 లక్షలు ఒక గ్రామంలో ధరలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడవచ్చేమో కానీ జిల్లాకు ఏమాత్రం ఆ నిధులు ఉపయోగపడవు.

అధ్యక్షా, ఆదాయం ఒక organized sectors లో మాత్రమే పెరుగుతోంది. Thanks to the Leaders. అన్-ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో, వ్యవసాయ రంగంలో ఉన్న వారి పరిస్థితులు మరీ ఘోరంగా ఉన్నాయి. Inflation is universal, income generation is only to particular sectors. ఇక్కడ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎన్.ఆర్.ఈ.జి.పి. పథకం, రూపాయికే కిలో బియ్యం పథకం లేకుంటే, Andhra Pradesh should have been witnessed many suicides. Thanks to those two programmes.

మానిటరింగ్ ఎఫెక్టివ్‌గా చేసుకుంటే ధరలను అదుపు చేసుకునే అవకాశముంటుంది. నా అంచనా ప్రకారం, కొరత అనేది వాస్తవంగా లేదు. చాలినంత సరకులు ఉన్నాయి. కానీ, అవి మొత్తం గోడౌన్లలో ఉన్నాయి. వాటిని ఎక్కడ పెట్టారనేది ప్రభుత్వం కనిపెట్టి వాటిని స్వాధీనం చేసుకుంటే తప్పకుండా ధరలను తగ్గించవచ్చు. I think CM should have been present in this discussion. ఎందుకంటే, ఇది చిన్న

విషయం కాదు. ఎందుకంటే, దీని విషయంలో కేంద్రప్రభుత్వంతో interaction ఉండాలి. Interaction among all the departments which are connected to food supply. అవన్నీ కలిసి పనిచేస్తేనే నిత్యావసర ధరలను అరికట్టవచ్చు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, నిత్యావసర సరకుల ధరల పెరుగుదల అనే అంశంపై సభలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ముందుగా నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఉర్దూలో ఒక సామెత ఉంది. "చల్తీ కా నామ్ గాడీ, బడ్తీ కా నామ్ దాడి" కానీ, "బడ్తీ కా నామ్ దామ్" అని దాడికి బదులుగా "దామ్" అని అనాలి. అంటే ఈ ధరల పెరుగుదల అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నటువంటి క్రమంలో వాటికి గల కారణాలను అన్వేషించి, వాటిని ముందుగా ఊహించి తగిన చర్యలు తీసుకోవడంలో మన వైఫల్యం చెందిన కారణంగానే ఈ ధరల పెరుగుదల జరుగుతూ ఉంది. మంత్రిగారు ఇచ్చినటువంటి ఈ రిపోర్టులో ధరల పెరుగుదలకు సంబంధించి 7 కారణాలను పేర్కొన్నారు. ఈ 7 కారణాలకు సంబంధించి "ఆగ్రో ఎకనమిక్స్" అని అర్థశాస్త్రంలో ఒక ఛాప్టర్ ఉంటుంది. ఆగ్రో ఎకనమిక్స్‌లో 30 సంవత్సరాల క్రిందట చదువుకున్నటువంటి ఈ 7 కారణాలను ఇక్కడ రిప్లేస్ చేశారు. అవి ఏమిటంటే, వర్షపాతం తగ్గుదల, మార్కెట్ ధరలలో మన ఉత్పత్తుల రేటు పెరగడం, సప్లై మరియు డిమాండుకు సంబంధించి, తయారీ వస్తువుల ధరల పెరుగుదల మొదలైనవన్నీ దశాబ్దాల తరబడి ఆగ్రో ఎకనమిక్స్‌లో ధరలపై ప్రభావం చూపిస్తున్నటువంటి ప్రాథమికమైనటువంటి అంశాలు. ఇటీవల ధరల పెరుగుదలకు సంబంధించిన విషయాల మీద కన్సల్టెన్సీలను ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో కారణాలను అన్వేషించి, ఆ కారణాలను అడ్రెస్ చేసి పెరుగుదల అనేటటువంటి దానిని నియంత్రించడానికి స్పెసిఫిక్‌గా తీసుకునేటటువంటి చర్యలకు సంబంధించి ఏడు చర్యలను ఏదయితే ప్రతిపాదించారో ఈ చర్చలన్నీ కూడా ధరలను నియంత్రిస్తాయి, ఈ ప్రభుత్వం యొక్క ఆధ్వర్యంలో కనీసం వచ్చే సంవత్సరంలోనైనా రబీ తర్వాత అయినా ధరలు నియంత్రించబడతాయని విశ్వాసాన్ని కలిగించలేకపోవడం దురదృష్టకరం. దీనిని ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రిపోర్టును ఇంతకుముందే చూడడం జరిగింది. దీనిలో తేది. 17.12.2015 న సూపర్‌ఫైన్ బియ్యం ఒక కిలోగ్రాముకు రూ. 43 లు ఉందని దీనిలో ఇవ్వడం జరిగింది. అదృష్టమో, దురదృష్టమో నాకు తెలియదు కానీ, అదే 17వ తేదీనాడు నేను, నా భార్య కలిసి మా ఇంట్లో బియ్యం నిండుకున్నటువంటి నేపథ్యంలో కొనుక్కోవడానికి స్వయంగా హైదరాబాదులో మార్కెట్‌కు వెళ్లడం జరిగింది. సూపర్ ఫైన్ బియ్యం అంటే ఎక్కడా నూకలు లేనటువంటి బియ్యం. ఆ బియ్యం మార్కెట్‌లో ఒక కిలోగ్రాము రూ. 58 లు చెప్పారు. ఆ వ్యాపారి విజయవాడ నుంచి హైదరాబాదులో ఉండి బియ్యం వ్యాపారం చేస్తున్నారు. రూ. 43 లు కిలో బియ్యం ధర ఉందని వారు ఏ విధంగా వారి సర్వే ద్వారా ఇచ్చారు. రూ. 58 లు ఎక్కడ, రూ. 43 లు ఎక్కడ?

మ 1.10

ఈ సేకరించిన ధరల్లో కూడా వాస్తవంలేదు. సాధారణంగా మేమెప్పుడూ కర్నూలు సూపర్‌ఫైన్ బియ్యాన్నే తీసుకుంటూ ఉంటాము. ఈ బియ్యాన్ని కొనాలని నిన్ననే దుకాణానికి వెళ్ళినప్పుడు నూకలతో కలిసిన కొత్త బియ్యం మూడు నెలల తరువాత వాడుకునేవిధంగా ఉంటుందని, అది కిలో రూ.38 చెప్పారు. కిలో కందిపప్పు రూ.215, కోడిమాంసం రూ.180, మటన్ రూ.600 ఉంది. మిగిలినవన్నీ తినకపోయినా కందిపప్పు, పెసరపప్పు, మినప్పప్పు, బియ్యం తినకుండా ఇంకేమి తినాలి. గడ్డి కూడా దొరకడంలేదు. ఇంత దారుణమైన పరిస్థితి ఉంది. నిన్ననే నైరోబీలో అంతర్జాతీయ స్థాయిలో ఒక సమావేశం జరిగింది. దాని ప్రకారం చూస్తే పండించే పంట విషయంలోనూ, దిగుమతి, ఎగుమతుల కాంట్రాక్టులు, సబ్సిడీలు తగ్గించుకోవడం అనే అంశాలమీద మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలను అభివృద్ధి చెందిన దేశాలు డిక్టేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ పరిస్థితుల్లో మన ప్రజా పంపిణీ వ్యవస్థ, మన వ్యవసాయోత్పత్తులతోపాటు సబ్సిడీలు ఇవ్వడానికి వీలులేని విధంగా అంతర్జాతీయ ఒప్పందాల్లో మనం భాగస్వాములమవుతున్నాం. అయితే అంతర్జాతీయంగా జరిగిన ఆ సభల్లో మనషులు, వారి ఆలోచనలు మంచివే కావచ్చు. కానీ మన చేతులకు మనం బంధాలు వేసుకుని, పేదలను ఆదుకునే ఆవశ్యకతను మనం గుర్తించినా చేయలేని పరిస్థితికి వచ్చింది. ఒకవైపు రైతులు దుర్భరమైనస్థితితో వారు ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో, వ్యవసాయమనేది ఒక పనికిమాలిన కార్యక్రమమనే అభిప్రాయానికి ప్రజలు రావడం జరుగుతోంది. ఎవరేం చెప్పినా, ఏం చేసినా వ్యవసాయం, వినియోగదారులు, ప్రజలు ఉండాల్సిందే.

సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధిచెందినా కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్, ఈ–గవర్నెన్స్‌ను మనం తినలేం. ఆహార ఉత్పత్తుల విషయంలో ప్రభుత్వం నియంత్రణ కోల్పోతోంది. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధిచెందిన దేశాల పులిపంజా కింద మనమున్నాము. అదొక అంశమైత, రెండో అంశమేమంటే ఉత్పత్తిదారుడైన రైతుకి గిట్టుబాటులేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వినియోగదారులైన సాధారణ పౌరులు కొనుక్కోలేక వాళ్ళయొక్క పిల్లలకు పోషకాహారం ఇవ్వలేక, బలహీనమైన పిల్లలు, గర్భిణీల మరణాలు పెరుగుతోంది. దీనివల్ల ఐక్యరాజ్య సమితిలో మనం తలవంచుకునే పరిస్థితిలో ఉన్నాము. ఇంత దయనీయమైన పరిస్థితికి కారణమైన ధరలు, ధరల స్థిరీకరణ, నియంత్రణ అనే అంశం చాలా కీలకమైనది. కానీ నివేదికనుబట్టి చూస్తే ఈ విషయంలో ప్రభుత్వం ఏ విధమైన సీరియస్‌నెస్, అప్రోచ్‌కానీ ఇవ్వడంలేదనేది అర్థమవుతున్నది.

ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గోదాములను భ్రష్టుపట్టించే కార్యక్రమం జరుగుతోంది. అదొక అంశం. ఆ గోదాములలో ఉన్న బియ్యాన్ని చౌకధరల దుకాణాల ద్వారా అత్యంత చౌకైన పద్ధతులలో ప్రజలకు ఇవ్వడానికి మనం ఎటువంటి ప్రణాళికలు చేస్తున్నాము. మేడమ్ గారు ఇచ్చినటువంటి నివేదికలో కందిపప్పు మనకు రెండు లక్షల టన్నులు అవసరమైతే యాభైలక్షల టన్నులు మాత్రమే ఉందని చెప్తున్నారు. అంటే ఇంకా దాదాపుగా ఒకటిన్నర లక్షల టన్నుల లోటుతో ఉన్నాము. కందులు మెట్టపంట. మా

చిన్నతనంలో కందుల్ని ఉడికించుకుని తిన్నవాళ్ళం. బియ్యం, జొన్నలువంటి ఆహారధాన్యాల తరువాత అత్యంత పోషకమైనటువంటిది, అవసరమైనటువంటిది కందులు. అటువంటి కందిపంట ఇంత తక్కువగా ఉంటోందని తెలిసినప్పుడు సంవత్సరం ముందుగానే ఎన్ని హెక్టార్ల ఎకరాల్లో ఏయే ప్రాంతాల్లో కంది పంట పండించాలని తెలుపుతూ, కందిపంట పండించే రైతులకు ఏ విధమైన ప్రోత్సాహకాలు, మద్దతుధరలు ఇస్తున్నదీ తెలిపి కంది సేద్యాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నాలు చేయాలి. కానీ, కందులు, మినుములు, పెసలు, శనగలు ఇలా ఏదైనా కానీ ఉత్పత్తి, సరఫరా మధ్య ఉన్న ఖాళీని పూరించి రైతుకు, వ్యవసాయానికి ప్రోత్సాహకరంగాను, వినియోగదారులకు అనుకూలంగాను ఉండే విషయంలో ప్రభుత్వ జోక్యం ఏమిటనేది ఈ నివేదికలో లేదు. జిల్లా కలెక్టర్‌గారికి రూ15లక్షలు ఇవ్వడం, లేకపోతే రూ.50 ఉన్న దానిని రూ.90కి అమ్మించడం, ఈ లోపు వాళ్ళు అన్నీ అమ్మేసుకోవడం జరుగుతోంది. వినియోగ వస్తువులమీద, వ్యవసాయ వస్తువులమీద పెరిగిన ప్రతీ రూపాయిలో డెబ్బై అయిదు పైసలు రైతుకు చెందేవిధంగా ఉండాలి. అప్పుడే రైతు వ్యవసాయాన్ని చేయడానికి ప్రయోగం చేయగలుగుతాడు. కొద్దిగా నష్టం వచ్చినా తట్టుకోగలుగుతాడు. కానీ రైతుకు ఎం.ఎస్.పిని తక్కువగా ఇవ్వడం, దళార్లు కొని స్టాకు పెట్టుకుని రిలీజ్ చేయకుండా షార్టేజి సృష్టించి వాళ్ళు పూర్తిగా లాభాలు సంపాదించుకున్న తరువాత చివర్లో రెండు రోజులు గోదాముల మీద దాడిచేసి, ఎవర్నో ఒకర్ని బయటపెట్టి ఆ తరువాత మేము బ్రహ్మాండమైన పని చేశామని నివేదికలు ఇవ్వడమనేది ప్రజల్ని నేరుగా దగా చేసిన దానికిందకే వస్తుంది.

మన రాష్ట్రానికి అవసరమైన నిత్యజీవితావసర వస్తువుల్ని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నటువంటి వారికి కనీసం చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయడనికి ముందస్తు ప్రణాళిక, దానికిగల బడ్జెట్, ఉత్పత్తి, సరఫరా వంటి అంశాలు ఈ నివేదికలో ఉండాలి. That is the primary responsibility of any sensible Government anywhere in the world. ఈ బాధ్యత నుంచి వైదొలగడమనేది చాలా దురదృష్టకరమైన అంశం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రజల పక్షాన, వారియొక్క ఆహారపు అవసరాలకు సంబంధించి బడ్జెటరీ ప్రొవిజన్స్‌ను పెట్టి వస్తువులకు సంబంధించిన గ్యారెంటీస్ ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను.

ఈరోజు గుంటూరు, కృష్ణా జిల్లాలలో గోదాములన్నీ మూసివేశారు. సుమారు 80 గోదాములు మూతబడగా, మిగిలినవి రేపో, ఎల్లుండో మూతబడడానికి సిద్ధంగా ఉన్నాయి. సుమారు 4000 మంది హమాలీలు పనిలేకపోవడంతో రోజుకి ఒక గంటో, రెండు గంటలో పనిచేసినా కనీసం వంద, నూట యాభై రూపాయలు కూడా రాకపోవడంతో, ఇరవైనాలుగు గంటలూ ఆ గోదాముల దగ్గరే అలో లక్ష్మణా అని బాధపడే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో ధరలు పెరిగి పోతూ ఉన్నాయి. ఇంతకుముందు మన మిత్రులు చెప్పినట్లుగా అసంఘటిత రంగములో ఉన్నటువంటి హమాలీలు, రిక్షా పుల్లర్లు, వ్యవసాయ కూలీలు కానీ ఏ విధంగా బ్రతుకుతారు?

మ. 1.20

అధ్యక్షా, వారి కొనుగోలు శక్తి, ఆదాయం ఏ విధంగా పెరుగుతుంది? ఒకవైపున వారికి ఆదాయాలు, కొనుగోలు శక్తి లేదు. మరొక ప్రక్క నిత్య జీవితావసర వస్తువుల ధరలు

ఆకాశాన్నంటుతుంటే, ఇక వారి ఆరోగ్య పరిరక్షణ ఏవిధంగా ఉంటుంది? వారికి పోషక పదార్థాలు ఏ రకంగా అందుతాయి? వారి భవిష్యత్తుని ఏ విధంగా తీర్చిదిద్దుతాం? ఈ అంశాలన్నింటిపైన ప్రభుత్వం ఒక సభా సంఘాన్ని వేసి, మంచి కన్సల్టెన్సీలను, నిపుణులను పరిశీలించి, పార్టీలకు అతీతంగా ప్రభుత్వం తరఫునుంచి అయినా ఇందులో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ఒక సభాసంఘాన్ని ఏర్పాటు చేసి, అందులో ఆయా అంశాలను పరిశీలించి, పరిశోధించి ధరలను స్థిరీకరించే ప్రయత్నం చేసేందుకు ఒక వ్యవస్థీకృత విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలని, ఆ విధంగా రూపొందించేందుకు తగినటువంటి విశ్వాసాన్ని ఈ సభలో ఇవ్వాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు : అధ్యక్షా, ధరలు పెరగడమనేది సామాన్య ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం చూసినట్లయితే, సుమారు 61 శాతం పైగా పసిపిల్లలు పౌష్టికాహార లోపంతో బరువు, ఎత్తు పెరగడం లేదు. అలాగే, 58 శాతం పైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారనే నివేదికలు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ ఆహారమే ఖచ్చితంగా మందు. సరసమైన ధరలకు మంచి ఆహారం దొరకవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అయితే, ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసేది ఏమిటంటే, మంత్రిగారు ఇచ్చిన నివేదికలు చదివిన తరువాత, వర్షాభావ పరిస్థితులు లేదా ప్రకృతి వైపరీత్యాలు అనేవి ఎప్పుడూ సంభవించేవే. దానిని బట్టి మన పంటల దిగుబడి ఎంత వస్తుంది, ఏమిటి అనే అంచనా పౌరసరఫరాల శాఖ దగ్గరా, ప్రభుత్వం దగ్గరా ఉందా? అసలు మనకున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయల ఉత్పత్తి మొదలైనవన్నీ ఎంత ఉండాలనే ఆలోచనలు కూడా ప్రభుత్వం వద్ద ఉన్నాయా? ఉంటే, వాటికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

మరొక అంశం ఏమిటంటే అసలు పండిన పప్పు ధాన్యం, ఇతర పంటలకు సంబంధించి పండిన పంటలను నిల్వ చేసుకోవడానికి కావలసినటువంటి గోదాముల సదుపాయాలను మన రాష్ట్రంలో ఎంత మేరకు అందుబాటులో ఉంచారు, వాటి వివరాలు ఏమిటి? అలాగే, ప్రస్తుతం ఉన్న గోదాములన్నీ ఆహారధాన్యాలను సురక్షితంగా ఉంచగలిగే స్థితిలో ఉన్నాయా లేదా? లేకపోతే, వాటిని మరింతగా మెరుగుపరచడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, పంట చేతికి వచ్చే ముందే ధరలను అంచనాలు వేసే మెకానిజం పౌరసరఫరాల శాఖలో ఉందా, ఉంటే, వాటి వివరాలను సభకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, పౌరసరఫరాల శాఖ ఈ అక్రమ నిల్వలపై దాడులు చేస్తోంది. అలా దాడులు చేస్తున్న సందర్భాల్లో నిల్వ ఉన్న సరుకులను ఎంత మేరకు గమనించింది? అలా గమనించిన నిల్వలను ఎంత మేరకు సేకరించి, వాటిపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో ప్రస్తుత నివేదికలో పొందుపరిస్తే బావుంటుందన్న అభిప్రాయాన్ని తమ ద్వారా వ్యక్తం చేస్తున్నాను.

ప్రస్తుతం పెరుగుతున్న ధరలు మధ్యతరగతి, సామాన్య ప్రజానీకం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. అందులో భాగంగానే సుమారు 43 లక్షలమంది పైగా విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఇటువంటి చోట ధరల పెరుగుదలకు అనుగుణంగా మనం ఒక్క రూపాయి పెంచి ఇవ్వడం లేదు. ఉదాహరణకు కందిపప్పు ధర రూ.200లకు పెరిగినా, వారికి మనం అదే రేటుకు ఇస్తున్నాము. టమాటాల ధర రూ.60, రూ.80లు అయినా అదే ధరకు ఇస్తున్నాము. ఉల్లిపాయలు, ఇతర వస్తువుల ధరలు పెరిగినా, మనం ఒక్కరూపాయి కూడా పెంచడం లేదు. దాంతో, ఆ బిడ్డలకు అందించే ఆహార విషయంలో ఎటువంటి నాణ్యతా ప్రమాణాలు ఉంటాయి? వాటిపైన పౌరసరఫరాల శాఖకు, ఇతర శాఖలకు ఏమైనా సమన్వయం ఉండి ఆ పిల్లలను ఏ విధంగా ఆదుకుంటున్నారో, అటువంటి పేద పాఠశాలల్లో పిల్లలకు, ఇతర హాస్టళ్ళల్లో చదువుకునే విద్యార్థులకు కానీ ఏమైనా తక్కువ ధరకు అందించేటటువంటి ఆలోచన ప్రభుత్వం వద్ద ఉంటే, వాటిని తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విధంగా అందించకపోతే, మన బిడ్డలకు ఏ విధమైనటువంటి మంచి ఆహారం లభిస్తుందో ఆలోచించాలని కోరుతున్నాను.

రైతుబజార్లలో ఉల్లిపాయలు, కందిపప్పు, గోధుమలు మొదలైన వాటిని తెల్లరేషన్ కార్డు వారికి తక్కువ ధరకు అందిస్తున్నామని తెలియజేస్తున్నారు. అదేవిధంగా, ఇతర ప్రజలకు కూడా తక్కువ ధరకే సరఫరా చేసేందుకు పౌరసరఫరాల శాఖ తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని భావిస్తున్నాము. మరొక అంశం ఏమిటంటే – ఈ ధరల పెరుగుదల ఎవరిని బాగు చేస్తుందో కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. అసలు ఈ ధరల పెరుగుదల అనేది రైతులకు లాభదాయకంగా ఉందా? లేక మధ్యలో ఉండే దళారులకు ఉపయోగంగా ఉందా ఆలోచించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ లాభాలన్నీ దళారుల చేతుల్లోకే ఎక్కువగా వెడుతున్నాయి. ఆ లాభాలన్నీ వాళ్ళు ఎవరి దగ్గర నుంచి వసూలు చేస్తున్నారు? ఆ ధరలను పేద ప్రజలు అనుభవించే దగ్గర నుంచి వస్తున్నాయి. కానీ, పంట పండించే రైతులకు గిట్టుబాటు లేకుండా ఉంటున్నాయి. ఇదే పరిస్థితులు కొనసాగితే మన రైతులు బ్రతకలేరు. మన రైతాంగం పెద్దఎత్తున దెబ్బతినడమే కాకుండా, మన రాష్ట్రంలో వ్యవసాయ దిగుమతులు పెద్ద ఎత్తున తగ్గిపోతుంటాయి. కాబట్టి, ఈ ప్రభావం పెద్ద ఎత్తున అన్ని రంగాలపై పడుతుంది. ఇప్పటికే ధాన్యం నిల్వలు ఉంటే, వాటిని తగిన ధరలకు సరఫరా చేస్తే బావుంటుంది. గతంలో కొన్ని కోట్ల టన్నుల గోధుమ నిల్వలు ఉంటే, వాటిని సముద్రంలోకి పారపోయడానికి కూడా సిద్ధమయ్యారు కానీ, పేద ప్రజలకు పంచడానికి మాత్రం సిద్ధపడిన దాఖలాలు ఎక్కడా లేవు. అటువంటి నిల్వలు ఉంటే దళారులు తమ లాభాలు తగ్గిపోతాయేమోననే అనుమానంతో వాటిని సముద్రంలో పారపోయడానికి అయినా సిద్ధపడుతున్నారు. అటువంటి విషయాలపై తప్పకుండా ప్రభుత్వ నియంత్రణ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలసి ధరల పెరుగుదలపై అజమాయిషీ, అదుపు ఉండడమే కాకుండా, స్పష్టమైన సూచనలు, చర్యలు ఉండాలని తమ ద్వారా తెలియజేస్తూ, నాకు ఈ

అంశంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు (స్థానిక సంస్థలు, విజయనగరం): అధ్యక్షా, ధరల పెరుగుదలకు సంబంధించిన కారణాలు ఏమైనప్పటికీ ఇందులో చాలా ఫ్యాక్టర్స్ ఉంటాయి. ఇది generations together నుంచి cascading effectలో మనం చేసుకునేవి కొన్ని అయితే, ప్రకృతి వలన మరికొంతయినా ఏ కారణాలు ఏది ఏమైనప్పటికీ shortage of supply కొంత కారణమైతే, black marketing and hoarding వీటి వలన కూడా కొన్ని కారణాలు అవుతూ ఉంటాయి. ఈ చర్యలన్నీ లాజికల్‌గా లేకపోవడం వలన, ఖచ్చితంగా కృత్రిమ కొరత సృష్టించడం వలన ధరలు ఎక్కువగా పెరుగుతూ ఉంటాయి. ముఖ్యంగా పంటలు పండించే రైతులకు ఒక సంవత్సరం విపరీతంగా ధరలు రావడం, మరొక సంవత్సరం పాతాళంలోకి ధరలు పడిపోతూ ఉంటాయి. వాటికి గ్యారంటీ ప్రైస్ లేదు. ప్రభుత్వమయితే, minimum guarantee price, support price మద్దతు ధర కానీ, ప్యాడీకి, చెఱకు, ప్రత్తి పంటలకు ఇస్తున్నారు. కానీ, ఇతర పంటలు, కూరగాయలు పండించే రైతులను పట్టించుకునే వారు. మార్కెట్లో ఆరోజు సరుకులు అమ్ముడుకాకపోతే, మరునాడు వాటిని ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉంటోంది. అదేవిధంగా, Food processing Industries, cold storages కానీ, రైతులు ఆ రోజే అమ్ముకుని, మరుసటి రోజుకు ఇంకా ఏమి చేసుకోవాలన్నప్పుడు ఖచ్చితంగా కొన్ని fluctuations, shortages ఉంటాయి. కావున ప్రభుత్వం అటువంటి వారిపైన కూడా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈరోజున కేంద్ర ప్రభుత్వం కూడా ISOPAM అని కేంద్ర ప్రభుత్వం కూడా 'Mission on Oil Seeds, Pulses and Maize' వీటిపైన కూడా continues effort పెడుతోంది. ఇవన్నీ క్రిందిస్థాయిలో ఉన్న రైతుల వరకు వెళుతోందా, లేదా అన్నది పరిశీలించాలి. రైతులకు ఆ విధంగా ధైర్యం ఇచ్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితుల వలన ధరలు కూడా ఎక్కువ పెరుగుతున్నాయి. అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత market intervention scheme అని పెట్టడం, వాటి వలన డిమాండుకు, సప్లయ్‌కు మధ్యలో ఖాళీలను పూరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది.

రైతులకు కూడా సాంకేతిక పరంగా వ్యవసాయం చేయడానికి పొలం పిలుస్తోంది, మొదలైన రైతు సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి, రైతులలో చైతన్యం తీసుకువచ్చి, మరికొంత ఉత్పత్తి పెరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటోంది. రైతులలో కూడా పెట్టుబడి కన్నా, చాలా తక్కువ స్థాయిలో ఉత్పత్తులను చేయడం జరుగుతోంది. అందుచేత, cost of cultivationను తగ్గించుకునేటప్పుడు, ఉత్పత్తులు పెరిగేటప్పుడు ఖచ్చితంగా ధరలు ఎంత ఉన్నా కూడా, he can withstand. ఇప్పుడు రైతులు withstand అవలేకపోతున్నారు. అదేవిధంగా వినియోగదారులు కూడా తట్టుకోలేకపోతున్నారు. మధ్యలో ఈ ఖాళీ ఉంటోంది. కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమిటంటే, ప్రస్తుతం ఉన్న ఈ విధానాన్ని అంతా స్ట్రీమ్ లైన్ చేసి, వాటిని బలోపేతం చేయాలి. ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా Afforestation లాంటివి

చాలా ఉన్నాయి. ఇవి కనుక చేయకపోతే, ఇప్పటికీ, ఎప్పటికీ ecological balance పోయి, ఎప్పుడు వర్షాలు వస్తాయో తెలియదు. ఒక ప్రక్కన కరవు మరొక ప్రక్కన వర్షాలు ఉన్నాయి. These are all indicators.

మ. 01.30

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు: మన స్టేట్‌లోనే మా అనంతపురంలో డ్రౌట్ ఉంది. నెల్లూరు, చిత్తూరుల్లో వర్షాలున్నాయి. వీటన్నింటినీ ఈ గ్యాప్‌ని క్లోజ్ చేయకపోతే, only essential commodities మాత్రమే కాదు. Future is uncertain. ఆ పరిస్థితులున్నాయి కాబట్టి, అన్ని శాఖలు కలిపి, మనమంతా కలిపి ఎఫెక్టివ్‌గా స్టెప్స్ తీసుకునేటప్పుడు అందులో నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయడానికి ఇవన్నీ పనికొస్తాయని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు: ఒక్క పాయింట్ సార్. ఈ నిత్యావసర ధరలు పెరిగేందుకు బలమైన కారణం ట్రాన్స్‌పోర్టేషన్. ట్రాన్స్‌పోర్టేషన్‌కు మేజర్‌గా ఉపకరించేది ఫ్యూయల్. క్రూడాయిల్ ప్రైస్ 112 డాలర్లున్నప్పుడు, మనం 52 రూపాయలు డీజిల్ అమ్మగలిగాము. ఇవాళ ఆటోల వాళ్లు గానీ, లారీల వాళ్లు గానీ, టిప్పర్లు, రైల్లో గానీ ఈ రోజు 36 రూపాయలు క్రూడాయిల్ ప్రైస్ ఉంది. 53 రూపాయలు డీజిల్ ప్రైస్ ఉంది. దీని మీద కేంద్ర ప్రభుత్వం మూడుసార్లు, రాష్ట్ర ప్రభుత్వం మూడు సార్లు అక్కడ ఎక్సైజ్ సుంకమని, ఇక్కడ వ్యాట్ అని పెంచడం జరిగింది. రైతు పండిస్తున్నాడు, రైతుకురేటు గిట్టుబాటు కావడం లేదని మనం అనుకుంటున్నాము. ఈ కార్పోరేట్ షాప్స్‌లో రైతులతో గుత్త బేరం చేసుకుంటారు. ఈ సంవత్సరం అంతా టమోటా 5 రూపాయలకు ఇవ్వాలి. 25, 50, 80 రూపాయలు అమ్మినా 5 రూపాయలకే వాళ్లు ఇస్తున్నారు. ఆకు కూరలు, కూరగాయలు ఈ రేటుకి ఇవ్వాలంటే వాళ్లు ఇస్తున్నారు. నేను ప్రభుత్వాన్ని వ్యాపారం చేయమని చెప్పడం లేదు. రామచంద్రయ్య గారు ఒక మాట చెబుతూ, ఇద్దరు కూర్చుని మాట్లాడుకుంటే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అగ్రికల్చర్ మినిస్టర్ గారు, సివిల్ సప్లైస్ మినిస్టర్ గారని అన్నారు. ఇక్కడ వాళ్లతోబాటు, ఎంత పెట్టుబడి ఎన్ని ఎకరాల్లో ఎంత పంట సాగుచేస్తే, ఈ రేటుకు కుదురుతుంది. వీర్రాజు గారు మాట్లాడుతూ రైతు దగ్గర పంట ఉన్నప్పుడు రేటు తగ్గించి తీసుకుని, 24 రూపాయలు ఉన్న బియ్యాన్ని 42 రూపాయలకు అమ్ముతున్నారని అన్నారు. దీనివల్ల రైతు నష్టపోతున్నాడు, కన్జ్యూమర్ నష్టపోతున్నాడు, మధ్యలో ఉన్న మిడిల్‌మ్యాన్ బాగుపడుతున్నాడు. ప్రభుత్వం పెంచిన రేట్లను, డీజిల్‌పైన పెట్టిన సుంకాలను తగ్గించగలిగినట్లయితే కేంద్రం గానీ, రాష్ట్రం గానీ బాగుంటుంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో రూ.22 కు డీజీల్ వస్తుంది, 53 రూపాయలకు కాదు. కాబట్టి, ఆ పరంగా కూడా కొంచెం చర్యలు తీసుకోగలిగితే బాగుంటుంది. తద్వారా 2 లక్షల 50 వేల కోట్ల రూపాయలు మనం పర్చేజ్ చేసేదాంట్లో మిగులుతుంది. దాంట్లో మనకు 140 నుండి 40 రూపాయలకు క్రూడాయిల్ రేటు పడిపోయిందంటే 100 డాలర్లు రేటు పడిపోయింది. ఆ ప్రపోర్షనేట్‌లో మనకు ధర తగ్గాలి కదా. దాన్ని కూడా మేధావులు మన మంత్రివర్యులు, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి ఈ డీజిల్ ధరలు కూడా తగ్గించే ప్రయత్నం చేయగలిగితే ఇలాంటి కష్టకాలంలో బాగుంటుంది.

టిటిడి వాళ్లు కందిపప్పు కొన్నారు. వాళ్లు రైతుల దగ్గర పండినప్పుడు ఆక్షన్‌లో పెట్టి కొన్నారు. మొన్న ఇ.ఓ సాంబశివరావు గారు అన్నారు. పప్పు రేట్లు పెరిగినందువల్ల మూడున్నర కోట్ల రూపాయలు సేవ్ అయ్యిందని అన్నారు. కాబట్టి, ఇన్‌టైంలో మీరు రైతుల దగ్గర కొనే ప్రయత్నం చేయగలిగితే బాగుంటుంది. మా దగ్గర నుండి తమిళనాడు వాళ్లు నూగులు కొనుక్కుని వెళతారు. ఇప్పుడు వాళ్లే ఎక్కువగా పండిస్తున్నారు. ఇక్కడ నూగు పంట లేకుండా పోయింది. నూగులు 210 రూపాయలు అయ్యింది. రైతుకేమో క్వింటాలు నాలుగు వేలైనా గిట్టుబాటు కావడం లేదు. నూగులు 220 రూపాయలకు వస్తున్నాయి. ఎక్కడో మతలబు ఉంది. దాని మీద కొంత ఎక్సర్‌సైజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను. మంత్రి గారు అంతో, ఇంతో తిరుగుతున్నారు. కొందరు ఉన్న సిస్టాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. కొత్త సిస్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు సరిపోవడం లేదు. ఆమె చేతికి అందనటువంటి ప్రయత్నాలు, ఆమె చేయలేని పరిస్థితుల్లో అగ్రికల్చర్ మినిస్టర్ కానీ, సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు కానీ తీసుకురావాలి.

ఇప్పుడే మన రామచంద్రయ్య గారు చెప్పారు. డిసెంబరులో ఉదయం 50 రూపాయలకిచ్చిన కందిపప్పు, మధ్యాహ్నం నాటికే 90 రూపాయలకు పెంచారు. కనీసం ఆ నెలంతా 50 రూపాయలకు మీరిచ్చినా సరిపోయేది. లేదంటే, ముందుగానే పెంచుంటే బాగుండేది. దీనివల్ల డీలర్లు లాభపడిపోయారు. ప్రభుత్వం చేస్తున్న చిన్న, చిన్న తప్పులవల్ల ఎవరో లబ్దిపొందుతున్నారు. మొన్న నెల రోజుల పాటు వర్షాలు పడి ఉన్న పంటలంతా దెబ్బతినిపోయాయి. ఏమీ దొరకలేనటువంటి పరిస్థితి వచ్చింది. మనం ఆల్టర్నేట్ చూపించలేని పరిస్థితికి వచ్చాము. ఇప్పుడే మన మిత్రులు జగదీశ్వరరావు గారు చెబుతూ దీనికంతా మెకనైజ్డ్ సిస్టం అవసరమన్నారు. ఏ రైతు దగ్గర మనం మెకనైజ్డ్ సిస్టంని మనం ఎవాల్వ్ చేయగలిగాము. ఈ గవర్నమెంట్‌లో మాత్రమే కాదు, గత పదేళ్లలో గవర్నమెంట్‌లో కాదు. అంతకుముందున్న పదేళ్ల గవర్నమెంట్‌లో కాదు, అంతకుముందున్న ముప్పై ఏళ్ల గవర్నమెంట్‌లో కాదు. రైతుల పక్షాన ప్రభుత్వాలు సక్రమంగా లేకపోవడం వల్ల ఈ పరిస్థితులు వస్తున్నాయి. మీరైనా సరే, రైతుల పక్షాన ఉన్నటువంటి వాళ్లుగా నిలబెట్టుకునేదానికి ధరలు తగ్గేందుకు చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, పెద్దలు గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం ఇస్తున్నాను. ఎంఎస్‌పి ధరలు 2014-2015 లో ఏ-గ్రేడ్‌కు క్వింటాలుకు రూ.1400 ఇచ్చాము, సాధారణ రకంకు రూ.1360, 2015-2016 లో ఏ-గ్రేడ్‌కి క్వింటాలుకు రూ.1450, సాధారణ రకంకు రూ.1410 కి ఈ రోజు కొంటున్నాము. సన్నబియ్యంపైన నియంత్రణ ఉంది. 2 శాతం రాష్ట్రం లోపల అమ్మాలని, 1 శాతం రాష్ట్రం వెలుపల అమ్మాలని నియంత్రణ ఉంది. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రతి షాపులోనూ రూ.30 కే సన్నబియ్యం అమ్మాలని కూడా ఆదేశాలున్నాయి. అమ్మకాలు జరుగుతున్నాయి. ఎక్కడన్నా లేదంటే మా దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా అక్కడ కూడా పెట్టిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కలెక్టర్ల అధ్యక్షతన, సిఎస్ ఆధ్వర్యంలో ప్రతి నెలా ధరల పర్యవేక్షణ కమిటీలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల టన్నుల కందిపప్పుకు డిమాండ్ ఉంది. 2 లక్షల 50 వేల టన్నులు కావాల్సి ఉంటే, ఉత్పత్తి 60 వేల టన్నులు మాత్రమే ఉంది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో కందిపప్పు పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఉత్పత్తి అంచనా లక్ష

టన్నులు అయినా, లోటు ఉంది. 1,50,000 టన్నులు సకాలంలో ఇచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టాము. ధరలు అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ప్రభుత్వ ఉద్దేశం ఏమంటే ఇటు రైతులకు గిట్టుబాటు ధర ఉండటంతోబాటు, వినియోగదారులకు అందుబాటు ధరలు ఉంచడమే. రెండింటినీ సమతౌల్యం చేయాలని ప్రయత్నిస్తున్నాము. రైతులు బయట అమ్ముకునేందుకు వెసులుబాటు లేకపోతే గిట్టుబాటు ధరలు లభించవు. గౌరవ సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులకు సంబంధించి భవిష్యత్తులో పరిణామాలను ఊహించి తగు చర్యల్లో భాగంగా అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ కార్యదర్శులు ఉంటారు. వీరి సూచనల మేరకు తగు ముందస్తు చర్యలు కూడా తీసుకుంటాము. కేంద్రం దాదాపు 500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసింది. 50 కోట్లు ఏపీకి కేటాయించింది. 25 కోట్లు విడుదల కూడా చేసింది. ఈ సంవత్సరం ఎఫ్‌సిఐ స్థానంలో రాష్ట్రంలో బియ్యం నిల్వ, సరఫరా చేస్తోంది. వ్యవసాయ శాఖామంత్రి గారికి గౌరవ సభ్యుల సూచనలు తెలియజేసి తగు చర్యలు కూడా తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు అడిగిన విషయానికి వస్తే, పిల్లల ఆహారం గురించి పాఠశాల విద్యాశాఖ, సంక్షేమ శాఖల దృష్టికి కూడా తీసుకుపోతామని తెలియజేస్తున్నాను. ధరల పెరుగుదలకు సంబంధించి గౌరవ సభ్యుల సూచనలు పరిశీలించాలని సంబంధిత శాఖల వారికి తెలియజేస్తానని కూడా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎక్కడైనా ధరలు పెరుగుతున్నాయంటే మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మమ్మల్ని గానీ, వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైస్ శాఖ మినిస్టర్లు ఇద్దర్నీ కూర్చోబెట్టి ధరలు కూడా ఎక్కడా పెరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మేము కూడా కమిటీలు వేశాము. లాస్ట్ ఇయర్ కందిపప్పు ధర పెరిగి ఉంటే, పేద ప్రజలకు ఎవరికైతే కోటీ ఇరవై తొమ్మిది లక్షల రేషన్ కార్డులుంటే, ఎక్కువ ధరకు కందిపప్పు కొని అందరికీ కూడా మేము కేజీ కందిపప్పును 50 రూపాయలకే అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే, అది తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.

మ. 1.40

ఆ విషయాన్ని మేమే కాదు అధ్యక్షా, బయట ప్రజలు కూడా చెబుతున్నారు. బయట మార్కెట్‌లో ఉల్లిపాయల ధర ఎక్కువగా ఉంటే, కేజీ ఉల్లిపాయలు రూ.20లు చొప్పున మార్కెట్‌లో అందుబాటులో ఉంచాము. రైతు బజార్లలో, ఆయా నియోజకవర్గాలలోని మండలాలకు కూడా పంపించడం జరిగింది. మేము కూడా వెంటనే చర్యలు తీసుకుని తప్పకుండా ధరలు పెరగకుండా, కంట్రోల్‌లో ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాము. జాయింట్ కలెక్టర్ ఆధీనంలో కూడా కొంత మొత్తాన్ని ఉంచడం జరిగింది. ధరలు పెరిగినప్పుడు వాటిని అదుపులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పేద ప్రజలెవరూ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఉంది కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినవి మేము గమనించి ధరలు పెరగకుండా చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : కేంద్రం రూ.25 కోట్లు ధరల స్థిరీకరణ నిమిత్తం ఇస్తే, జిల్లాకు కనీసం కోటి రూపాయలైనా ఇవ్వకుండా జాయింట్ కలెక్టర్ దగ్గర రూ.15 లక్షలు ఉంచితే ఏం ప్రయోజనం? మిగతా డబ్బులు ఎక్కడ పెట్టినట్లు? ఇంక ధరల స్థిరీకరణ విషయంలో చిత్తశుద్ధి ఏమిటో నాకర్థం కావడం లేదు.

శ్రీ ఎం. సుధాకర బాబు : అధ్యక్షా, కిలో రూ. 50లు ఉండే కందిప్పును ఈనాడు రూ.200లకు అమ్ముతున్నారు. స్టోర్‌లో ఇచ్చేది కూడా రూ.50లు అని చెప్పి దానిని కూడా రూ.90లకు పెంచారు. మనం ఎక్కడికి పోతున్నామో అర్థం కావడం లేదు. రూ. 50లు ఉండే కందిప్పు రూ.200లు పెరగడం మేము పుట్టినప్పటి నుండి చూడలేదు. పేద, ధనిక అని కాకుండా ప్రతివాళ్లు తినేది పప్పే. అటువంటి వాళ్ల కడుపులు కొడుతున్నాము. దయచేసి ఈ కందిపప్పు విషయంలో క్లారిటీ కావాలి. ఉల్లిపాయలు, టమాటాల విషయం కూడా అంతే. టమాటాలు ఉంటే రూ.5లు ఉంటాయి లేకపోతే రూ.50లు, రూ.100లు ఉంటాయి. ఈ రెండింటి విషయంలో మార్కెట్‌లో రైతులకు కష్టం వచ్చినప్పుడు ప్రభుత్వమే ఒక మెట్టు దిగి ఎక్కువ రేటు ఇచ్చి కొనాలి. మనం రేటు ఎక్కువ ఉన్నప్పుడు ఒక విధంగా, తక్కువ ఉన్నప్పుడు ఒక విధంగా చూస్తున్నాము. దీనివల్ల రైతు చాలా నష్టపోతున్నాడు. మొన్నీమధ్య రూ.60లు ధర పలికినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని రైతుల దగ్గర నుండి కొని ఆదుకుంది. తగ్గినప్పుడు కూడా ఆ విధంగానే చేయాలి. ఒక్కోసారి 15 కేజీలు ఉండే గంప టమాటాలు రూ.5లు, 10లు ఇవ్వాల్సి వస్తుంది. గంప కూలీ కూడా రాదు. కాబట్టి, ఈ విషయంలో రైతులను ఆదుకోవాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, మా ప్రభుత్వం పేదలను ఆదుకునే ప్రభుత్వం. పేదవాళ్లు మూడుపూటలా అన్నం తినాలని కోరుకునే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. పెద్దలు రూ.25 కోట్లు ఎక్కడ పెట్టారని అడిగారు. ఆ మొత్తాన్ని కందిపప్పు, ఉల్లిపాయలకు సబ్సిడీ కొరకు వినియోగించడం జరిగింది. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తాము. కర్నూలు జిల్లాలో రైతులు బాగా ఇబ్బంది పడేవాళ్లు. బయట రాష్ట్రాలనుండి కొనమంటే కూడా మేము కొనకుండా, ఈ రాష్ట్రంలో పండిన పంటే తీసుకుంటే బాగుంటుంది, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఆలోచనతో కర్నూలు మార్కెట్‌కు స్వయంగా నేను వెళ్లి రైతులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా మనం పండించిన పంటను మనమే తీసుకోవడం జరిగింది. వేరే పార్టీ వాళ్లు కూడా చిన్న గడ్డ ఉందని కామెంట్ చేశారు. కర్నూలు జిల్లాలో పండే పంట చిన్న గడ్డ అయినప్పటికీ, ఏమీ పాడైపోలేదు, బాగుందని ఆ రైతులను అడిగి తీసుకుని కౌంటర్లు పెట్టి ఉల్లిపాయలు ఇవ్వడం జరిగింది. రైతులు కూడా చాలా సంతోషించారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే రైతులకు అనుకూలంగా చేస్తారని అందరికీ తెలుసు. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు రైస్ మిల్లర్స్ గానీ, కందిపప్పు విషయంలో దాల్ మిల్లర్స్‌ను ఎక్కడైనా సీజ్ చేస్తే, మినిస్టర్ గారి దగ్గరకు వెళ్లి దానిని తీసివేయిస్తారని అన్నారు. అది వాస్తవం కాదు. ఎక్కడైనా, ఎవరైనా తప్పు చేస్తే మినిస్టర్‌కు ఫోన్ చేసేది ఏమీ ఉండదు. తప్పు చేస్తే ఎవరైనా సరే వాటిని మేము సీజ్ చేస్తామని తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow the 22nd December, 2015 at 10.00 a.m.

(Then, the House adjourned at 1-45 p.m.)

* * *